ఆంధ్రపత్రిక సచిత్ర వార పత్రిక



4 అణాలు 9-3-'55

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY



శివగణ

(మద్రాసు మ్యూజియమునుండి) చిత్రకారుడు: [illegible] రామశర్మ



త్వరలో
వస్తున్నది
రంగారావు · జగ్గయ్య · రామశర్మ
కృష్ణకుమారి · జమున · హేమలత
నటించిన.....
వాహినీ వారి
బంగారు పాప
పగతో రగిలే పశుహృదయానికి
పరమాత్మను జూపిన పసిపాప....
నిర్మాత · దర్శకుడు ·
బి.యన్.రెడ్డి

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతిక 4 అ.


ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

సంపుటము 48
సంచిక 27
9-3-55

Founder · K. NAGESWARA RAO

జయ ఫాల్గున బహుళ ప్రథమ బుధవారం



నాగస్వరం

ఫొటో: ఎస్. సి. జోగారావు—కాకినాడ.

బారిష్టరు గారి బాతాఖానీ

మొక్కపాటి నరసింహశాస్త్రి

సాయంకాలం నేను అప్పుడే కాఫీ ముగించి, సిగరెట్టు ముట్టించబోతున్నాను. 'అమ్మ మేష్టారూ' అని ఒక్క నమస్కారంచేసి నవ్వుతూ కుర్చీలో చతికిలబడ్డాడు టప్పయ్య. 'అబ్బ. గురీజీ! బలే వారండీ' అన్నాడు రామం. 'బలేవారని నిమ్మళంగా అంటావేమిటన్నాడు' భద్రం. 'అసాధ్యులండీ మీరు' అన్నాడు శర్మ. 'బారిష్టరుగారు కేవలం అసాధ్యులే కాదు దేవాంతకులని ఈ సభవారు ఏకగ్రీవంగా తీర్మానించడమైనది' అన్నాడు శాస్త్రి, ఏదో ముఖ్యమైన తీర్మానం ప్రవేశపెట్టిన ధోరణిలో. 'ఇవాళ వారఫలాలు చూస్తే నాకు అజీర్తి లక్షణాలు కనపడే సూచనలున్నాయని, ఏరండతైలాదుల వలన తన్నివారణ కావచ్చుననీ వ్రాసి ఉన్నది. మరోపత్రికలో చూస్తే, మానసష్టం, శత్రుభయం, బంధుమిత్రులలో అల్లరిపడడం జరుగుతుందని ఖచితంగా వ్రాసి ఉంది. మీ కందరికీ, ఒక్కసారి, ఏకకాలమందు, నామీద నింత సదభిప్రాయం కలగడం చూస్తే, ఈరెండుపత్రికల్లో వ్రాసినదాన్ని పట్టి మీరంతా నన్ను దివాలా తీస్తున్నారా అనిపిస్తోంది. పోనీ దానిదుంపతెగిరి. మనకు మొదటిపత్రికే విశ్వసనీయం అనుకుంటే, మీ స్తోత్రపాఠాలవల్ల అజీర్తి చేస్తుందేమో. అలాగయితే ఆముదం మింగడమెలాగా అని బెంగపట్టుకుంది. ఈ రెండు కాక, మరో పత్రికేదేనా చూస్తే దీని భావం బయటపడుతుందేమో' అన్నాను.

'అదికాదు మేష్టారూ...' 'నోరుముయ్యివోయి టప్పయ్యా. నీకంటె వయస్సులో విజ్ఞానంలోనూ కూడా పెద్దవాళ్లు చాలామంది ఉన్నారిక్కడ' అన్నాడు శర్మ.

'అయితే ఇంకా ఏమన్నా చట్టాలు సంపాదించారా ఏమిటి బారిష్టరుగారూ, సంచికట్టు విప్పండి చూద్దాం. ముఖ్యంగా మన భద్రానికీ, శర్మకీ, ఏమైనా ధనాకర్షణ, వశీకరణ యోగాలేమైనా ఉంటే సెలవియ్యండి, బ్రతుకుతాం' అన్నాడు శాస్త్రి.

'అదా సంగతి. ఓ. చట్టాల కేంలోటూ. కావలసినన్ని చెబుతాను. ఆంగ్లేయులు మొదలైనవాళ్లు, రకరకాల పక్షుల గుడ్లో, సీతాకోక చిలుకలో, పురుగులో, చేపలో, పోగుచేసినట్లు, నా కిలాటి చట్టాలు ఎక్కడున్నా కనిపెట్టి జాగ్రత్తచెయ్యడం అలవాటు. అదో *Hobby* అయితే మన భద్రానికి ధనాకర్షణయోగాలు కొన్ని కావాలన్నమాట. అలాగేం - దానికే ఒక విశిష్టమైన కార్యవిధానం (*Technique*) తత్ప్రయోగ విధానం ఉన్నది లేకపోలేదు అది ఒక్కొక్కళ్ళ అభిరుచినిపట్టి ఉంటుంది. కొందరికి తెలుగు రుచిస్తుంది; కొందరికి సంస్కృతం హితవుగా ఉంటుందని ఆ కవి ఎవరో చెప్పినట్లు, ఒక్కొక్కళ్లకు ఒక్కొక్క విధానం నచ్చుతుంది తత్త్వాన్నిపట్టి ఔషధం నడుస్తుందని ఆయుర్వేదం సిద్ధాంతీకరించినట్లు, మన అభిరుచినిపట్టి విధానాలు నిర్ణయించుకోవాలి కాని ఆంగ్లేయ ఔషధపద్ధతిని సార్వజనీనమైన యోగాలు (*Univrersal remeaies*) లేవు. ప్రాచీన పద్ధతి ఉన్నదనుకోండి అదొక రకం - ఇందులోనూ వివిధ విధానాలు లేకపోలేదు. అన్నిటికంటే సూక్ష్మమైన పద్ధతి ఒకటి ఉంది. ప్రాచీనపద్ధతి అన్నంతమాత్రాన ఈ కాలానికి వర్తించదనుకోకు అయినా ఇది విని నువ్వే చెప్పు, ఈ కాలానికిమట్టు కిది ఎందుకు పనికిరాదో.

ఇప్పుడు నేను చెప్పేదానివల్ల లక్షలొచ్చిపడి, గారడీవాడు చూస్తుండగా మామిడిటెంకనుంచి మొక్క మొలిపించి, కాయ కాపించి, పండు పండించినట్లు, 24 గంటలలో కోటీశ్వరుడ వవుతావనుకో. శ్రమ లేకుండా నాలుగు డబ్బులు రాల్తోండడం, దానితో సుఖజీవనం చెయ్యడమూను. అంతవరకూ ప్రస్తుతానికి సంతోషపడు. భారీగా ధనాకర్షణచేసే పద్ధతులు తరువాత చెపుతాను.

మీ వూళ్ళో పెద్ద వ్యాపారం చేసే ఆసామీ కాని, పెద్ద వందలాది ఎకరము లున్న భూస్వామి కాని, అలాటివాళ్ళు ఎవరున్నా, ఒకడిని పట్టుకో. నిత్యం, త్రికాలములయందూ, కొన్నాళ్లు ఆయన దర్శనం చేసుకో. 'ఏమయ్యా, ఏం పని మీద వచ్చావు' అంటారు. 'ఏమీ లేదు

విషయానుక్రమణిక

ముఖచిత్రం : వి. ఎస్. పి. పిక్చర్స్‌వారి "ఆడబిడ్డ"లో కాంచన.

బాబూ. ఊరికే దర్శనం చేసుకుపోదామని వచ్చాననూ' వాళ్ళింట్లో పచ్చి మంచి నీళ్లైనా తాగకు. ఆయన ఏది చెప్పినా, అతి శ్రద్ధగా వింటున్నట్టు నటించు. అలాటి వారు ఎప్పుడు మాట్లాడినా రెండే విషయా లుంటాయి. ఆత్మస్తుతి, పరనిందానూ. ఇవే తిరగేసీ బోర్లేసీ, చర్విత చర్వణంగా చెప్తుతుంటారు. ఎప్పటికప్పుడు అవి కొత్తగా ఉన్నట్లుగానూ, ఇదివర కెన్నడు విననట్లుగానూ నటించు. 'చాల్లేవయ్యా సొద. లక్ష సార్లు చెప్పావిది' అని పొరపాటునన్నావో నువ్వింక అజన్మ విరోధివై ఊరుకుంటావు. అందుకని బహు జాగ్రత్తగా, ఏ సూత్ర భాష్యమో విన్నంత శ్రద్ధగా, ఆయన ప్రతాపాలూ, ప్రలాపాలూ విని ఆనందించు. ఎంత అర్థం లేని మాట అన్నా, ఆయ నేదో పెద్ద చమత్కారంగా మాట్లాడినట్లు, పకపక నవ్వుతూవుండు. అగేవన్స్ మోర్ అని మళ్ళీ నవ్వు. దానితో నీవు చాలా సరసుడవు; బుద్ధిమంతుడవు రసగ్రహణపారీణుడవనే అభిప్రాయం ఆ పెద్ద మనిషికి ఏర్పడుతుంది నలుగురితోనూ నిన్ను గురించీ, నీ మంచితనాన్ని గురించీ ప్రశంస చేస్తుంటాడు. కొన్నాళ్లకు ఆయనకు నువ్వు నల్లమందులా తయారవుతావు. నువ్వు లేనిదే ఒక్క పూట - పూటన్నమాటేమిటి-ఒక గంటకూడా ఆయన బ్రతకలేని స్థితికి వస్తాడు. ఆయన కష్టసుఖాలూ, ఆయన దినచర్య, ఆయన వ్యవహారాలూ, ఆఖరుకు ఆయన ప్రణయకలహాలదగ్గరనుంచీ నీ చెవిని పడితేనే గానే ఆయనకు తృప్తి ఉండదు. అక్కడినుంచి, నీకు తెలియకుండా మీ యింటికి, పాలు, పెరుగు, నెయ్యి, ఒకటేమిటి సమస్తమైన వస్తువులూ వచ్చి పడతాయి నీకు ఈ విషయం తెలియనట్లూ, తెలిసినా ఏమీ పట్టించుకోనట్టూ, నటించాలి.

అక్కడినుంచి రోజూ అయన్ను అయినప్పుడూ, కానప్పుడూ ఇంటా బయటా పొగాకు రామన్న లాగ ఊరికే స్తోత్రంచేస్తూ ఉండు, విసుపూ, విరామం లేకుండా.

'ఈ పొగాకు రామన్న ఎవరు మహానుభావా,' అన్నాడు శాస్త్రి.

'ఏమిటీ, పొగాకురామన్నకథ ఎప్పుడూ వినలేదూ ఇంత బ్రతుకూ బ్రతికి. పూర్వం, పొగాకు ఇంత దేశవ్యాప్తం కానప్పుడు, నశ్యం, పండితులలోనూ, ప్రభువులలోనూ వ్యాపించి, సభాపూజ్యత నందుకుని, నశ్యం వశ్యకరం, అనే ఖ్యాతి సంపాదించిన రోజుల్లో, ఒక వూళ్ళో రామన్న అనే ఆసామీ ఎలాగో, ఎక్కడినుంచో, ఈ పొగాకు పండించే విధానం నేర్చి, పండించడం మొదలుపెట్టాడు. ఇప్పటి వర్జీనియా పొగాక్కు వచ్చినట్టుగానే అతనికి బాగా డబ్బురాలడం మొదలుపెట్టింది. అంతటితో ఊరుకోక అతను నశ్యం కూడా తయారుచేసి అమ్మడం మొదలుపెట్టేసరికి మద్రాసులో కంపెనీలన్నిటికీ కలిసి వచ్చినంత లాభం అతని ఒక్కడికే వచ్చింది.

ఈ సంగతి కనిపెట్టి, ఒక ఆసామీ అతన్ని ఆశ్రయించి అతని ఛాయలా తయారై సేనిందాకా చెప్పిన ఘట్టాలన్నీ గడిచి, ఆఖరు అధ్యాయంలోకి వచ్చాడు...అనగా 24 గంటలూ *Non-stop* గా, అనగా విరామం లేకుండా స్తోత్రం సాగించే స్థితికి వచ్చాడు. ఒక రోజున అమాంతం 'వెంకయ్యగారూ, మనం

ఒక్కసారి ఇల్లుకదిలి నాలుగు పుణ్యక్షేత్రాలూ చూచిరావాలి. మనం పెద్దవాళ్లమవుతున్నాం...' అని పొగాకు రామన్నగారు ప్రారంభించిన వాక్యం పూర్తికాకుండానే వెంకన్నగారందుకుని 'చిత్తం మహాప్రభూ! మనం విధిగా బయలుదేరవలసిందేను. ఇప్పటికే కాలయాపన అయింది. ఎందాకంటే, ఎంతెంతో దూరంనుంచి, ఎన్ని వేలమందో యాత్రికులు, వస్తున్నారు. పోతున్నారు కాని, మన పొగాకురామన్న, మన ఆశ్రితకోటిలోవాడు, ముఖ్యుడు, అందరికన్నా ముందు రాతగ్గవాడు. ఇంకా ఒక్కమాటూ ఎందుచేతను మన దర్శనానికి రాలేదు. అతనూ అతని కుటుంబం ఐరోగ్యంగా ఉంటున్నారు కదా' అన్నారట స్వామివారు నిండు కొలువులో. అందరూ ఆశ్చర్యంగా చెప్పుకుంటున్నారు' అన్నాడు వెంకయ్య. 'ఏమిటి! అలా అయితే మనం రేపే బయలుదేరుదాం. రేపు మంచిదేనా వెంకయ్యబాబూ' అన్నాడు రామన్న. 'మంచి అంటే ఇంతా అంతా మంచికాదు. ఇంతకూ తమరు బయలుదేరుతున్నారంటే సమస్త గ్రహాలూ శుభస్థానాల్లో, వాటంతటవి సర్దుకుంటాయి' అన్నాడు వెంకయ్య.

ఇద్దరూ బయలుదేరారు. ఒకవూళ్లో ఒక రామాలయంలోకి వెళ్లారు. అక్కడ శ్రీరామచంద్రమూర్తి కెదురుగా, హడిలిపోతూ, సగంవంగి, నోటికి అడ్డగా చెయ్యిపెట్టుకుని నిలబడ్డ, హనుమంతమూర్తి కనపడ్డది 'ఎవరీ అసామి - అలా ఎందుకు నిలబడ్డాడు' అన్నాడు రామన్న

'వారున్నారే బాబూ - వారు ఆంజనేయులవారు - శ్రీరాములవారికి నమ్మినబంటు. అనగా ఆయన డఫేదారు. 24 గంటలూ, నేను విమ్మల్ని కనిపెట్టుకుని ఉన్నట్టుగానే అతనూ శ్రీరామచంద్రమూర్తిని కని

పెట్టుకుని ఉంటాడు. తమరు దయచెయ్యడం దూరాన్నించి చూచి, లోపలికి ఒక్క పరుగునవచ్చి, పొగాకు రామన్నగారు దయచేస్తున్నారు అని స్వామిలో మనిచేస్తున్నారు' అన్నాడు వెంకయ్య.

మరోవూళ్లో మరో దేవాలయానికి వెళ్ళారు. అక్కడ పెరుమాళ్లు ఎదుట చేతులు జోడించుకుని నిలబడ్డ అళ్వారు విగ్రహాన్ని చూచి, 'ఈయ నెవడు' అన్నాడు రామన్న

'బాబూ వారు పేయాళ్వారని చాలా మహానుభావులు. మహాభక్తులు. ఎప్పుడూ పెరుమాళ్లు సన్నిధినే ఉంటారు. ఈ పొగాకు రామన్న పెంచే పొగాకు ఎలా ఉంటుందని పెరుమాళ్లు ఒకసారి అడిగారట. ఆయన, ఇటువంటి పొగాకు, అనగా రామన్నగారి పొగాకులాంటిది - ముల్లోకాల్లోనూ ఎక్కడా ఎప్పుడూ ఇదివరకు పుట్టలేదు. ఇకముందు పుట్టబోదు. దాని ఆకారం, దాని రంగు, దాని సువాసన, దాని కమ్మదనం వర్ణించడానికి నావల్ల కావడంలేదు మహాప్రభో! మన్నించాలి' అని మనవి చేసుకుంటున్నారు' అన్నాడు వెంకయ్య.

అక్కడినుంచి మరోవూరు వెళ్లారు. అక్కడ ఏదో ఉత్సవం కాబోలు. గరుడ వాహనంమీద అలంకారంతో ఉత్సవ విగ్రహాలు అమర్చబడి ఉన్నాయి గరుత్మంతుడిని చూపించి, 'ఆయ నిడేమిటి, అర చేతు లలా పెట్టుకుని మోకరిల్లి ఉన్నాడేమిటి' అన్నాడు రామన్న.

'బాబూ! వారు గరుత్మంతులవారు ప్రతినిత్యం స్వామిని తన బుజాలమీద ఎక్కించుకునో, ఎక్కించుకోకనో, ముల్లోకాలూ తిరిగి అక్కడి విశేషాలు, స్వామికి విన్నవించడం ఆయన పని ఇప్పుడు వారు మనవిచేస్తున్న దేమిటంటే, స్వామీ ఇంతకాలంనుంచీ ముల్లోకాలూ, ప్రతినిత్యం ప్రదక్షిణ చేస్తున్నాను. ఆయా దేశాల్లో పండే పుగాకు చూస్తున్నాను. ఎక్కడా మన రామన్న గారి పుగాకులాటిది, కనపడలేదు. రామన్నగారు పెంచిన ఆకు ఇంత వెడల్పేమిటి దేవా ఆశ్చర్యంగా ఉన్నది' అని చేతులు చూపిస్తున్నారు' అన్నాడట వెంకయ్య.

అక్కడినుంచి మరో క్షేత్రానికి వెళ్లారు అక్కడ ఉపదేశముద్రతో ఉన్న పెరియాళ్వారు విగ్రహం కనుపించింది. 'ఈ మహానుభావు డెవరు వెంకయ్యా' అన్నాడు రామన్న

'వారు పెరియాళ్వారు రామన్నగారూ. మహానుభావులు. సమస్త వేదశాస్త్ర విద్యాపారంగతులు. తమ సంగతే స్వామితో మనవిచేస్తున్నారు' అన్నాడు వెంకయ్య తడుముకోకుండా.

'ఏమిటి - అలాగా' అన్నాడు రామన్న అయితే అయిఉండవచ్చును: *Naturally* అనే ధోరణిలో.

'చిత్తం. ఎన్ని హరివాసరములున్నా, ఎంత తపస్సుచేసినా, ఎన్ని శాస్త్రములు అధ్యయనము చేసినా, ఎన్ని సప్తాహములు జరిపినా, లభించనటువంటి భక్తి, జ్ఞానములు శ్రీ పుగాకు రామన్నగారు తయారుచేసినటువంటి జ్ఞానచూర్ణం (పొగాకు), ఒక్కపట్టు పండితపామరులు ఎవరైనా సేవించినటువంటివారైతే, వారి సమస్త పాపములూ పటాపంచలై, అజ్ఞానాంధకారంనుంచి బయటపడి, బొందితో కైలాసమును పొందడం ముమ్మాటికీ తథ్యము సుమా అని శ్రీ ఆళ్వారువారు సమస్తమైనవారికీ, దైగసాక్షిగా ఉపదేశం చేస్తున్నారు సుమండీ' అన్నాడు వెంకయ్య, నగుగూ బెరుకూ లేకుండా.

'శేష్' అన్నాడు రామన్న. పిడుగూ లిను, పిలకపట్టుకుని ఫీఠంమీదనుంచి దింపి, తనుకే ఆస్థానం ఆక్రమించడానికి అర్హులు అని వెంకయ్య నోటంటవస్తే తక్షణం ఆపని చేసే స్థితిలోకి వచ్చాడు రామన్న.

'చూశావా వెంకయ్యా. ప్రపంచమంతా మన విషయం చెప్పుకుని ఉబ్బి, తబ్బిబ్బులవుతుంటే, మనవూళ్లో ఒక్క గాడిదకొడుకైనా, మాటవరసకైనా మన ఊసు ఎత్తడెందుచేతను' అన్నాడు రామన్న.

'అసహనం, బాబూ, అసహనం. అంతకంటే ఏముంది కుళ్లి చచ్చిపోతున్నారు ఈ దెబ్బతో మరి కొన్నాళ్లు లేకుండా మాడి, నాశి అయిపోతారు' అన్నాడు వెంకయ్య

యాత్ర దిగ్విజయంగా సాగించిన సంతోషంతో ఇంటికి వచ్చాక ఇంకను వెంకయ్య కెటువంటి సన్మానం రామన్న చెయ్యదలచుకో

ఇదెక్కడిదో పురాణగాథ దీనిని నిజమని నమ్మడం మెలాగా అంటావా పోనీ ఈ కాలంలో ఏ మంత్రినో పట్టుకుని ఇలాగే స్తోత్రంచేసి జిడ్డుపట్టించి, తోమి, మర్దనాచేసి, కట్టించిన మిల్లులూ, సంపాదించిన బస్సరూట్లూ ఎప్పుడూ కనలేదా వినలేదా! దాన్నిపట్టేనా నాచటాక్కుయొక్క మహత్తు తెలుసుకోలేవూ! ఇంతకంటే, పూజనీయమైనది, సర్వజనాదరణీయమయినదీ మరో పద్ధతి ఉంది ఏమిటంటావా - మరేంలేదు. ఉదయాన్నే లేచి, స్నానంచేసి, నీ అలవాటుబట్టి, కొత్త బట్ట ఆరగించడమో, కాఫీ సేవించడమో చేసి, ముఖాన్ని దట్టంగా విభూతి ధరించి, వీలైతే, చొక్కా తొడుక్కోకుండా, ఎరిగున్న పెద్దలదగ్గరకు

ఒకరిద్దరి దగ్గరకు వెళ్ళడం. ఏదో ఖాతా ఖానీ వేస్తూ ఉండడం. ఎటొచ్చీ ఈ ఖాతాఖాని పద్ధతిలో కొంత తేడా ఉంది. అందరికీ మల్లే నేనే రాజకీయ రంగంలో వీరవిహారం చెయ్యవచ్చు. సంఘసంస్కారాన్ని గురించిన సమస్యలు దర్శించవచ్చు. సాహిత్య వీధులలో సంచారం చెయ్యవచ్చు. నా అభ్యంతరం ఎంతమాత్రమూ లేదు ఎటొచ్చీ ఏమిటంటే, నీవు ఉపయోగించే భాష, వాదన పద్ధతీ తేడాగా ఉండాలి. మాటవరుసకు చెప్తున్నాను రాజకీయాలను గురించి చర్చ జరుగుతోందనుకో నెమ్మదిగా సంభాషణ యుద్ధం వైపో, సత్యాగ్రహం వైపో మరలించు. హఠాత్తుగా ఏమీ వార్నింగ్ లేకుండా సందర్భశుద్ధి ఉందా లేదా అని ఆలోచన అక్కర లేకుండా - 'మాచారూ. ఏదైనా ఒక నిశ్చయానికొచ్చి, కార్య రంగంలోకి దిగాలి దిగిన తరువాత ఇంక వెనుతియ్యకూడదు శ్రీకృష్ణ భగవానులు చెప్పినట్టు, 'హతోవా ప్రాప్స్యసే స్వర్గం, జిత్వావా భోక్ష్యసే మహీమ్ - ధన్తే దస్తాం. బాధ లేదు. బతికాం. డంకామీద దెబ్బ కొట్టి విజయలక్ష్మిని చేపట్టామన్న మాటే. ఇంతకూ చస్తేగనుక వచ్చిన లోటేమిటి. అదేమంత విచారించతగ్గ విషయం కాదు ఏమంటే పుట్టినవాడు గిట్టకమానడు. ఈ తనువులేమీ శాశ్వతం కావు. 'దేహీ నిత్యం అవధ్యోయం' అన్నట్టు, శాశ్వతమైనది దేహీ కాని దేహం కాదు. ఈ శరీరం క్షణభంగురం అన్న సంగతి అందరకూ విదితమే కదా.

వాసాంసి జీర్ణాని యథావిహాయ
నవానిగృహ్ణాతి నరోపరాణి
తథాశరీరాణి విహాయ జీర్ణా
న్యన్యానిసంయాతి నవాని దేహీ॥

అని గీతకారుడు చెప్పినట్టు, ఈ దేహ మనం పాతబట్టను విసర్జించి నూత్న వస్త్రధారణ చేసినట్లు, సమయం వచ్చినప్పుడు ఈ దేహాన్ని విసర్జించి, నూత్న దేహాన్ని సంపాదిస్తాడు అంటూ వేదాంత ధోరణి లోకి లాగేస్తేనా, నీచిత్తం వచ్చినంతసేపు వీరవిహారం చెయ్యవచ్చు శ్రోతల్ని అఘాతంలో దింపే వాళ్ళ ఉక్కిరిబిక్కిరి అవుతుంటే నీవు ఆనందించవచ్చును ఏమంటున్నావు ఏమి చెప్తున్నావనే నాకు ఉండదు. పది వాక్యాలకోసారి ఒక భగవద్గీత శ్లోకం, ఒక ఉపనిషద్వాక్యం ఉండాలన్న సంగతి మరచిపోకు

ఏదో మాటల మధ్యను - పూర్వాపర సందర్భం ఎంతమాత్రం అవసరం లేదు— అందుకనే మనవాళ్ళ 'నానోదక సమం దానం' అన్నారు. ఎందుచేతనంటే అన్నేన ప్రాణం ప్రాణైర్బలం-బలేన తపః తపసా శ్రద్ధ......మాచారా. అన్నంవల్ల బలం, దానివల్ల తపోశక్తి, దానివల్ల బుద్ధివికాసం, మనోవికాసం, దానివల్ల సదసద్వస్తు వివేకం, దానివల్ల తత్త్వవిచారణ, తత్త్వవిచారణవల్ల నేనే బ్రహ్మననే జ్ఞానం కలుగుతుంది. అందుచేత అన్నదానం చెయ్యమన్నారు. ఈ అన్నం తిన్న వాళ్లలో కోటి కొక్కడు బ్రహ్మజ్ఞాని అయినా చాలునని తైత్తిరీయోపనిషత్తులో చెప్పబడిఉంది నాయనా. మన విజ్ఞానం ఉన్నదే అపారపారావారము. అందులో మునిగి ఏరినకొద్దీ రత్నాలు దొరుకుతాయి బాబూ అని దంచు. శ్రోతలు ముక్తులై ప్రాణాలు అరచేతిలో పెట్టుకు కూర్చుంటారు

లేదూ - ఈ ఎన్నికల గొడవేదేనా వచ్చిందనుకో - కాంగ్రెసు విధిగా గెలుస్తుందంటాడు ఒకడు. నాడే గెల్చిందిలే వయ్యా - ఆర్భుడు వచ్చినా గెలవదు. కమ్యూనిష్టులు వచ్చి తీరుతారంటాడు మరొకడు వాదోపవాదాలు జరుగుతూండగా అమాంతం రంగంలోకి దూకు - 'ఎందుకు బాబూ అలా గింజుకుంటారు. నేను ఆంధ్ర రాష్ట్రానికి జాతకం వేశాను. గ్రహసంపత్తి బహు అనుకూలంగా ఉన్నది. సమస్త శుభ యోగాలూ పట్టాయి భాగ్య రాజ్యాధిపతుల పరివర్తన. గజకేసరి యోగం - నీచ భంగ రాజయోగం. ఒకటేమిటి బాబూ. ఇది ఉందీ అది లేదూ అనకు. తొమ్మిది

బారిష్టరుగారిబాతాఖానీ

గ్రహాలూ ఉన్నాయి. నాలుగు గ్రహాలకు ఉచ్చ, మూడింటికి స్వక్షేత్రం. లగ్నాధిపతి వాహనమందు, వాహనాధిపతి సప్తమమంతా, సప్తమాధిపతి రాజ్యమందు, రాజ్యాధిపతి లాభమంతా, అష్టమాధిపతి వ్యయమందు పదమూడో ఇంటికి వెళ్లకుండా ఈ పన్నెండిళ్లలోనే సర్దుకున్నప్పుడు, ఆంధ్రదేశాని కష్టఐశ్వర్యాలు పట్టకేం చేస్తాయి చచ్చినట్టు పడతాయి. పూర్ణమైన ఆయుర్దాయం, ఆర్థికంగా అఖండమైన ధనసంపత్తి, ప్రాజెక్టులు, రోడ్లు ఆనకట్టలు, పరిశ్రమలు, తేనెపట్టులో లాగు కులకులలాడుతూ ఎంతో చైతన్యంతో అభ్యుదయ పంథాలో నడుస్తుంది. సందేహం లేదు. ఏమండీ ఏమంటారు. ఇందులో కాదనగల గాడిద ఎవడేనా ఉన్నాడా అని సవాలు చెయ్యి. ఒక్కడు నోరెత్తి కలుగుతే ఒట్టు. ఈ పరివర్తనలేమిటి. ఈ ఉచ్చలేమిటి. ఈ వీచలేమిటి అన కలిగిన నిర్భాగ్యుడొక్కడూ ఉండడు. ఖర్మం చాలక ఎవడేనా ఎందుకో లేచి గోచీ సర్దుకుంటుంటే, వాడానికనుకొని, సభికులంతా ఏకగ్రీవంగా 'చాల్లేవయ్యా లేచావు మహా. నిన్న కాక మొన్న కళ్లు తెరిచావో లేదో - మహానుభావుడు - ఆయ నేదో అనర్గళంగా, అరటిపం డొలచి చేతులో పెట్టినట్టు, ప్రతి విషయం ఎన్నో ఆధారాలు చూపించి చెపుతుంటే, పానకంలో పుడకలా ఎందుకు లేస్తావు' అనేసరికి ఆయన హాశిలిపోయి, ఎందుకు లేచిందీ మరచిపోయి, రపీమని చతికిలపడతాడు. అక్కడినుంచి నీ పలుకుబడి చూసుకో...

మరో సందర్భం ఏదేనా వచ్చిందనుకో - దాన్ని వెంటనే పట్టాలు తప్పించు. మంత్రసానుల వేతనాలనుగురించో వేదనలను గురించో మాట్లాడుతుంటే, సంభాషణను - మంత్రశాస్త్రంలోకీలాగు - ఆ సర్వసారతంత్రంలో ఉన్నదే అండి - బీజానికి - అనేసరికి అందరూ సర్వసేనా మూర్ఛవచ్చినట్లు చల్లారి ఊరుకుంటారు అక్కడనుంచి నీ ఇష్టం - మంత్రంలోనుంచి తంత్రంలోకి తంత్రంలోనుంచి మంత్రంలోకి శాఖాచంక్రమణం చెయ్యి. ఏమిటో అంతా పట్టక శ్రోతలు శ్లేష్మంలో ఈగల్లా కొట్టుకుంటున్న సమయంలో, *Knock-out blow* అనగా చిత్తు చెయ్యడానికి ఒక్క *Hand grenade* పారెయ్యి

'అదేమిటి' అన్నాడు శాస్త్రి.

విను. అసలు ఈ మంత్రశాస్త్రం అంతా ఉన్నదే రసవాదం. దాని అంతరార్థం తెలియక మనవాళ్లు కొట్టుకు చస్తారు. పంచమకారాల అర్థం ఏమిటో ఎవడేనా విచారించాడా సావకాశంగా... దొరికినంతవరకు పట్టించడమే కాని, ఈ స్వర్ణయోగమన్నదే మనవాళ్ళు ప్రతిదానిలోనూ ఇమిడ్చారు. శ్రీసూక్తం చూడరాదూ! 'హిరణ్యవర్ణాం హరిణీం, సువర్ణరజతస్రజాం... హిరణ్య ప్రాకారా మార్ద్రాంజ్వలంతాం.. ఈమంత్రార్థం ఏమిటంటారు. పురుషసూక్తం, నమకం, చమకం, ఆఖరుకు సంధ్యావందనం...ఒకటేమిటి - సమస్తానికీ అంతరార్థం ఇదే. తెలుసుకోవడం మట్టుకు దుర్లభం. అందుకనే గుప్తవిద్య. అన్నారు దాన్ని.. దానితో నీవు సమస్త మంత్ర, తంత్ర, జ్యోతిషాది విద్యలలోనూ పారంగతుడవనే సదభిప్రాయం యావన్మందికీ కలుగుతుంది. ఇంక నీకు ధనధాన్య కనకవస్తు వాహనాదులకు లోటేమిటి చెప్పు! ★

★ మతం - ఆచారాలూ ★

క్రీస్తుశకపు తొలిశతాబ్దాల్లో ఇండో చైనాల్లో హిందూ సామ్రాజ్యాలు అనేకం వెలిసేయనీ, అందులో ఒకటి కాంభుజం [ఇప్పటి కాంబోడియా] అని యిక్కడి చరిత్రకారులు అంటారు. కానయితే యీ హైందవరాజ్యాలు స్థాపించకముందునుంచీ వొస్తున్న నమ్మకాలూ, ఆచారాలూ, ఆనవాయితులూ అవీ, తరవాత వొచ్చిన హిందూ సంస్కృతితో జములుగా కలిసిపోయి, ఇంకొకటి వినూత్నం అయిన సంస్కృతిని పాదుకొల్పేయి "అంకోరు"లో ఉన్న శిల్పనైపుణ్యం, హైందవ శిల్పం ఆధారంగా వెలిసినమాట నిజమే కాని, ఆమోస్తరు శిల్పం ఇండియాలోనూ ఇండోనీషియాలోనూ కూడా లేదంటారు, తెలిసినవాళ్లు. కాగా, వొక్క హిందూ మతమే కాంబోడియాలోకి జొచ్చుపోకుయిందనడానికీ వీల్లేదు. బ్రాహ్మణమతం— ముఖ్యంగా శైవమతం బాగా నాటుకుంది యిక్కడ - అదలా ఉండగా మహాయాన బౌద్ధమతం వొచ్చి చేరింది, అనేక చిలవలూపలవలతోనూ ఆరు ఏడు శతాబ్దాలు గడిచేటప్పటికి హీనయానా బౌద్ధ మతం సుస్థిరంగా యేర్పడింది. దీనికి కేంద్రం సింహళం. ఈకలగాపులగంలో మత చిహ్నాలు కొన్ని జీర్ణించిపోయి, రూపు మారి, యిప్పటికీ పండుగలూ పబ్బాలలోనూ, చావు - పుట్టుకలకి సంబంధించిన ఆచారాల్లోనూ కనిపిస్తూనే ఉంటాయి. మాటవరసకి, ప్రతి పున్నానికీ ఆచారం గలవాళ్లు ఉపవాసం ఉండి, చంద్రుణ్ణి చూసిన తరవాత కొబ్బరినీళ్లలో నానపెట్టిన అటుకులూ, అరిటపళ్లూ ఫలహారం చేస్తారు.

బుద్ధ భిక్షువులు అలా ఉండగా బ్రాహ్మలు ప్రత్యేకించీ ఉన్నారు ముహూర్తాలు పెట్టడానికీ, శుభాశుభ కార్యాలు జరిపించడానికిన్నీ. వీటి అన్నిటికీ ప్రత్యేకించితంతు! అంచేత కాంబోడియాలో బౌద్ధమతం లోతుగా నాటుకుపోయినప్పటకీ, హైందవ ఆచారాలూ సంప్రదాయాలూ నశించిపోలేదని అనుకోవడం. రాజుగారికోటలో "బకు" (*Baku*) అని ఉంటారు; వీరు వంశపార్యంపర్యంగా వొస్తూన్న పురోహితులు. శుభాశుభ కార్యాలన్నీ వీళ్లు చెప్పినట్టూ నడవవలసిందే. బౌద్ధ భిక్షువులు వొచ్చి బుద్ధభగవానుడి ప్రవచనాలు వల్లించీ వ్యాఖ్యానించీ చెబుతారు; కాని అంతమాత్రమే. ఇక్కడ యింకో చిక్కు వొచ్చిపడింది. బౌద్ధ సన్యాసులు వాళ్లమట్టుకు వాళ్లు ధ్యానం చేసుకుంటూ కూర్చుంటే, తతిమ్మా వాళ్ళకి మతబోధ చెయ్యడమూ, వాళ్ళని సక్రమ పంథాలో పెట్టడమూ యెలాగ? అందుకని మతానికీ ప్రజలకి "లింకు"గా "ఆచార్యులు" వెలిసేరు. పైన చెప్పిన "బకు"లు యిటువంటివాళ్లే ప్రతిఊళ్లో అధమపక్షం ఒక్క ఆచార్యుడైనా ఉంటాడు. వీళ్లు కొద్దో గొప్పో కొమ్ములు తిరిగినవాళ్లే మతవిషయాల్లోనూ-ఇదుగో వీళ్లా, ఎప్పుడు ఏ పండుగా, ఏ కార్యమూ ఎలా చెయ్యాలో, ఏయే మంత్రాలు చెప్పాలో అవన్నీ చెప్పి చేయిస్తారు. అన్ని కార్యాల్లోనూ వీళ్ళదే పైచెయ్యి. వీళ్లు ఎలాగ చెబితే అలాగ చెయ్యవలసిందే. బుద్ధ భిక్షువులనీ ఫలానా

క్రొవ్విడి లక్ష్మన్న

కార్యానికి రావలసిందిగా పిలుస్తారు. అలా వచ్చి వాళ్లు ఓమూల కూర్చుంటారు బౌద్ధ ధర్మాలు యేకరువు పెడుతూనో, లేదా సమర్పించిన మహానైవేద్యం ఆరగిస్తూనోను; అంతేకాని కర్మకాండలో యెంతమాత్రం కలగజేసుకోరు అదంతా ఆచార్యుల చేతిమీదుగా నడవవలసిందే.

ఈ ఆచార్యులు ప్రజలకీ దేవతలకి [దెయ్యాలకీ] మధ్యవర్తులు. వీళ్లే జాతకాలు రాయాలి; ఏపనికయినా వీళ్లే ముహూర్తం నిర్ణయించాలి; ఏయే కార్యాలకి యేయే నైవేద్యం చేసి అర్పించాలో అదికూడా వీళ్లే చెప్పాలి. ఈతతంగం అంతా వీళ్ళకి వంశపారంపర్యంగా వచ్చిన విద్య.

ఆనవాయితులు

కొవ్వువత్తులూ.

ఊదొత్తులూ అన్ని కార్యాలలో కూడ ఉపయోగిస్తారు. ఊదొత్తులు అయిదేసి చొప్పున వెలిగించాలి, యించుమించుగా ప్రతికార్యానికిన్నీ. ఈసంఖ్యకి భిన్నంగా ఒకటీ రెండు ఊదొత్తులు యెప్పుడూ వెలిగించకూడదు, మహాపాపం ఇంకా భారీయెత్తున జరిగే కార్యాలలో తొమ్మిదేసి చొప్పున వెలిగిస్తారు ఈవిధంగానే ఉగాదినాడు అయిదో తొమ్మిదో చిన్నచిన్న యిసక కొండలు* నిర్మిస్తారు.— యీతొమ్మిది పెగోడాలో ఉండే తొమ్మిది "సెయిమా" (*Seima*) అని ఉద్దేశం, తమలపాకులో పసుపుముద్ద విఘ్నేశ్వరు డనుకున్నట్టు!


అయిదు ఊదొత్తులూ అయిదుగురు బుద్ధులనీ సంతృప్తి పరుస్తాయి అంటారు కొంతమంది సనాతనులు. ఒక్కొక్కప్పుడు మాత్రం మూడేసే వెలిగిస్తారు.— అమా

---

*యిందులో మధ్యని యెత్తుగావున్నది మేరుపర్వతం అనీ, మిగతాది దాని చుట్టూవున్న పర్వత శ్రేణులనీ భావం. ఈసంబంధం అయిన తదితరవివరాలు వొచ్చేవ్యాసంలో చూడండి. ప్లేటులోనో కప్పులోనో [అడుగున కొవ్వొత్తి కరిగించి అతికించి] నిలబెట్టిగానీ దీపారాధన చేస్తారు. డింటిలోనూ ఒకటి బుద్ధుడూ, రెండోది బౌద్ధధర్మం మూడోది బుద్ధభిక్షువులూను.

★ మతం - ఆచారాలూ ★

ఇంకా కొబ్బరి ముక్కలు. వొండిన నైవేద్యాలమీద పెట్టగానే,



అరటి దొప్పలు :

అరటి స్తంభాలకి పచ్చని పైపొర ఊడ పెరికిపారేసి, లోపలి తెల్లనిదొప్పలు పొడుగాటిదొన్నెల్లాకట్టి పండుగ సమయాల్లోనూ, శుభకార్యాల్లోనూ అలంకరిస్తారు. [శవవాహానానికిగూడా యిలాంటి అలంకరణే చేస్తారు.] అంతేకాకుండా శుభసమయాల్లో ఒక్కొక్క అరటిదొప్పలో ఏయేవస్తువులు యెన్నెన్ని పెట్టి అలంకరించాలో అన్నీ ఆచార్యుడు చెబుతాడు. ఈతడు చెప్పినప్రకారం, తు. చ తప్పకుండా చెయ్యవలసిందే. ఇంకాకొన్ని సమయాల్లో దవ్వచిన్న చిన్న ముక్కలుగాకోసి, అందులో పోకచెక్కలూ తమలపాకులూ అలంకరించి "ప్లాథార్లు" కడతారు. ఈప్లాథార్లలో అనేక రకాలు. కొంతమంది దూటకి బదులు కొబ్బరి బొండాలు ఉపయోగిస్తారు. మరికొందు "బెయిసే" లని కడతారు. వీటిలో అరటి ఆకులు త్రికోణఆకారంగా కత్తిరించి [ఎన్నిక త్తిరింపులో ఏంవిటో అన్నీ ఆచార్యుడు చెప్పినప్రకారం జరగాలి మళ్ళీని] పెడతారు. మరికొన్నింటికి వెదురాకులు గుచ్చుతారు. ఈ అరటి దొప్పలు చిన్న చిన్న తెప్పలుగా కూడా కడతారు మరికొన్ని సందర్భాల్లో. అలాకట్టినవాట్లో కొవొత్తులుంచి యింటి స్తంభాలమీద ఆర్చిల్లో పెట్టి (మనం దీపావళినాడు చేసినట్టు) గృహాలంకరణ చేస్తారు. ఇంకొన్ని సమయాల్లో యీదీపాలుపెట్టిన అరటిదొన్నెలు నదీ గర్భంలో వొదిలేస్తారు.

బియ్యం:

తెల్లఅక్షింతలూ, పసుపురాసిన అక్షింతలూ, వొండిన అన్నంవూ, అన్నంతో చేసిన తినుబండారాలూ, యిలాగ్గా రకరకాలు దైవసంతృప్తికీ, ఆశీర్వచనానికీ, నైవేద్యానికిన్నీ.


బలి:

పంది, యెద్దు,—ముఖ్యంగాపందిబుర్ర. కోడికాలూ మొదలయిన కొన్ని భాగాలు దేవుడికి బలియిచ్చి నివేదన చేస్తారు, అయితే యీ బలి క్షుద్రదేవతలకీ, దెయ్యాలకీ మాత్రమే యిస్తారు. ముఖ్యంగా చెప్పుకోతగ్గది ఏంవిటీఅంటే ఎవరికయినా దెయ్యం పట్టుకున్నప్పుడు చేసే ప్రక్రియలలో ఆవుని బలియిస్తారు. కాగా కోడిని ఒకటి తీసుకువచ్చి, చంపేసి దానిరెక్కలు నిడివిగా విప్పిచూపి, ఓవెదురుకర్రమీద—అచ్చంగా పక్షిరెక్కలు విప్పుకువాలినట్టు నిలిపెడతారు. దానితరవాత పూజా పునస్కారంన్నూ. ఇలాంటివే కొంత ప్రక్రియసామగ్రి = కొయ్యబొమ్మలూ తాటాకు బొమ్మలూ, కొబ్బరిరేకుల్తో అల్లిన బొమ్మలూ, కుండబొమ్మలూనూ. వీటిని ముఖ్యంగా మరిడెమ్మ, గొట్టాలమ్మలాంటి అమ్మవార్లకి ఉపారాలుపెట్టి పూజచేసినప్పుడు వాడతారు.

గొడుగులూ - అరటిచెట్లు:

గాఢమయిన రంగులువేసిన, పట్టుగుడ్డతోనో, నారబట్టతోనో అలంకరిస్తారు శవవాహానం. చుట్టూ డబ్బులు దారాలకి కట్టి వేలాడదీస్తారు. ఆతరవాత శవంమీద అరంగుబట్టకప్పి, దానిమీద చిల్లరవొస్తువులు—వల్లకాట్లో ప్రక్రియకి పనికివచ్చేవి పెట్టి వాటిమీద గిడుగులు బోర్లిస్తారు. శవవాహానానికి నాలుగుమూలలా, స్తంభాల్ని నిలబెట్టినట్టు అరటిచెట్లు ఉంచుతారు.

(ఇంకా వుంది)



14

కరుణమూర్తి కొట్లో మధ్యాన్నం మూడుగంటలప్పుడు, మృత్యుంజయ శాస్త్రిగారు, పనిలేని మైనర్ రమేశం, కూర్చుని మాట్లాడుతున్నారు. కరుణమూర్తి ఎండతాపం సహించలేక, ద్రాక్షరసం తెప్పించి, పెద్దమనుషులకిచ్చి, తనూ పుచ్చుకుని త్రేన్చాడు. లోపల ఉక్కలో ఉదయంనించీ మ్రగ్గుతున్న గుమాస్తా మట్టికూజాలో చన్నీళ్ళు ఓ గ్లాసుతాగి, తనపనిలో నిమగ్నుడైనాడు. వీళ్లకి సదా శుశ్రూష చేస్తూ అడిగినవన్నీ వాయువేగ మనోవేగాలతో అందిస్తూన్న కుర్రాడు ఉసూరుమని చెమటకి తడిసిన చొక్కాలో వీపోక్కి చేరగిలపడి నుల్చుని పెద్దవాళ్ళు ముగ్గురూ సేవిస్తున్న ద్రాక్షారసం గ్లాసులవంక ఆశగా, కసిగా, చూస్తున్నాడు.

కరుణమూర్తి సిగరెట్టు వెలిగించి, రమేశానికి ఒకటిచ్చి, "శాస్త్రిగార్కి ఇలాంటి దురభ్యాసాలేవీ లేవు. అదృష్టవంతులు" అన్నాడు.

రమేశం అర్థస్ఫూర్తిగా నవ్వాడు, శాస్త్రిగారూ నవ్వారు. తరవాత ఆయన గొంతుసవరించుకుని, "అదికాదోయ్ మూర్తీ! నువ్వేమో పేరుకి మన శిష్యుడివేగాని, మా గొడవే పట్టించుకోవు. అన్నీ పైపైమాటలేనా?" అన్నాడు, స్నేహపూర్వకమైన నిష్ఠుర స్వరంతో.

"అయ్యయ్యో! ఎంతమాట! ఎంతమాటా? గురువుగారు! ఏమిటిలా అంటున్నారు! మీ కడుపులో దాచుకుంటే నాకు తెలుస్తుందీ? పైకి చెప్పండి! తప్పేమేనా వుంటే సర్దుకుంటాను" అన్నాడు వినయం, విధేయత ఉట్టిపడేట్టుగా పబ్లిషరు.

"రంగయ్యచేత, ఒకటి, రెండు, మూడు ఫారాలకి తెలుగు పాఠ్యపుస్తకాలు రాయించావట! మొన్న తెలిసిందినాకు! నా చెవిని ఒక్కమాట వెయ్యకూడదా?" అని ప్రశ్నించాడు శాస్త్రిగారు.

"దీన్లో రహస్యం ఏముందండి గురువుగారూ! ఇంకా వాటిని టెక్స్టుబుక్ కమిటీకి పంపించలేదు. ప్రింటు అవుతున్నాయి. రేపో మాపో పంపిద్దామని అనుకుంటున్నాను. ఇప్పుడు ఆ ప్రసక్తి ఎందుకొచ్చిందండీ?" ఏదో అనుమానం తట్టింది పబ్లిషరుకి.

"ప్రసక్తి లేకపోవటమేమిటోయ్! మా బావమరిదిగాడొకడున్నాడు ఎరగవూ? అప్పుడప్పుడు నాతో నాటకాలకి వస్తూ వుంటాడు!..."

"అవునండోయ్, మన చాయగావుంటాడు, కొంచెం పిచ్చి తరహాగా"...పబ్లిషర్ గుర్తుతెచ్చుకున్నాడు.

"వాడే. పిచ్చి తరహాగాదది. ఎప్పుడూ వాడికి ఏవో ఆలోచన్లు. అందుకని అట్లావుంటాడులే. ఈ మధ్యవాడు ఏదో నవలలు రాసి వినమని వెంటబడి చంపుతూవుంటే వాటిని నీ దగ్గిరికి పంపిద్దామా అని ఆలోచించాను. కాని, ఆ నవలలున్నాయే...మానవ మాత్రుడికి అర్థంగాని గ్రాంథికభాషలో వున్నాయి. పోనీ ఆ గ్రాంథికమేనా సరిగ్గావుందాఅంటే, అదీలేదు. అసలు నా బావమరిదికి అన్ని సబ్జక్టుల్లోనూ, సగం సగం పరిజ్ఞానం. ఏదీ సరిగ్గావొచ్చిచావదు. వాడికి నేనోసలహా చెప్పాను" మృత్యుంజయ శాస్త్రిగారు కొంచెం ఊపిరితీసుకోడానికి ఆగాడు.

"కొంపతీసి,...నా దగ్గిరికి తరిమారా ఏం?" అని నవ్వాడు కరుణమూర్తి.

"లేదులే. పుస్తకాలు అచ్చేసేబాధ్యత నాది; నువ్వు, బాగుపడాలంటే, ఈ నవలలురాసి జనాన్ని చంపటంమానేసి, శుభ్రంగా లోయర్ ఫారాల పిల్లలకి టెక్స్టుబుక్కులు తెలుగులో రాయి. అవి అప్రూవ్ అయ్యేట్టు నేను చూస్తాను అన్నాను. వాడు కాసేపు గొణిగాడు. కాసకి వప్పుకుని రాశాడు" అని ముగించాడు శాస్త్రిగారు.

రమేశం "ఇంకేం, మీ బాధ మీ రొదిలించుకుని తోయాయలేని, పిల్లలకి పెట్టారు ఎసరు" అన్నాడు నవ్వుతూనే.

శాస్త్రిగారు "అదేమిటోయ్? మా వాడేం టెక్స్టుబుక్కులు రాయలేనంత శుంఠ అనుకున్నావా?" అని, కరుణమూర్తివేపు తిరిగి "ఏమోయ్, నువ్వు చెప్పు!" అన్నాడు.

"నేనెందుకంటానండి అంతమాటా? ఎవరుబడితే వాడే ఈజీగా రాసెయ్యగలడు లెండి." అన్నాడు పబ్లిషరు.

రమేశం, "చదివేది మనంగాదు; మేస్టరూగాదు; పసిపిల్లలు! అటువంటప్పుడు ఎవడేనా రాయొచ్చు. ఏమంటారు? శాస్త్రిగారు!" అన్నాడు నవ్వకుండా.

"నువ్వూరుకోవోయ్. పెద్ద విద్యావేత్తవి బయల్దేరావుగాని! మీరు చెప్పండిశాస్త్రిగారు!" అన్నాడు పబ్లిషరు.

శాస్త్రిగారు కొంచెం నవ్వి, "నువ్వు ఏమన్నా అనవోయ్. వాడిచేత లోయర్ ఫారాలకి, సిలబస్ ప్రకారం—కొంచెం అటయితేం, ఇటయితేం రాయించేశాను. ఆ పుస్తకాల్లో అక్కడక్కడ కొద్దిగా, భాషాస్ఖాలిత్యాలూ, వ్యాకరణ దోషాలూ వున్నాయనిపించి, రంగయ్యేదో పెద్దపండితుడని, తప్పులేమేనా వుంటే దిద్దిపెట్టండి అని ఇచ్చాను." అన్నాడు.

"రంగయ్యగారేమన్నారేమిటి?" పబ్లిషరు ఆసక్తితో అడిగాడు.

"ఏమంటాడూ! తెలీదూ? యాచకో యాచక శ్శత్రుః అన్నారే అట్లాగే, ఈ పుస్తకాలు చదివి, 'ఎవరండీ ఈ పుస్తకాలు రాసిన మహానుభావుడు!' అని అడిగి, 'వీట్ని తిరగరాస్తేతప్ప కుదర దండి' అన్నాడు! వొద్దులెండి మీ కెందుకంతశ్రమ" అని తీసుకుని, ఏంచేశానూ, వెంటనే అచ్చేయించి టి. బి. సి. కి పంపించాను. పదిహేనురోజులకల్లా అప్రూవై వొచ్చాయి, ముచ్చటగా అన్నాడు శాస్త్రిగారు.

రమేశం, "రంగయ్యగారికేం తెలుసు బూడిద! భాష బాగు పడాలంటేను దాన్ని ఉద్ధరించాలంటేనూ, ఓనమాలురాని పబ్లిషర్లు, మీ బావమరిదివంటి భాషాహంతకులూ పోవాలిగాని!" అన్నాడు.

మృత్యుంజయ శాస్త్రిగారికి ఈ మాటలవల్ల వొచ్చిన బాధేం లేదు. రమేశం ఎప్పుడూ ఇలా అంటూనేవుంటాడు. కరుణమూర్తి, "టి. బి. సి., అప్రూవ్ చేసిందంటే ఫరవాలేదన్నమాటే! ఎలా సాధించారు?" అని అడిగాడు.

"ఆ భాగోతం చాలావుందిలే. ఎట్లాగో తిప్పలుపడ్డాను. మా బావమరిది పేరవుంటే ఎలా అప్రూవ్ అవుతుంది? మా హైస్కూలు హెడ్మాష్టరుగారి పేరున అచ్చయినాయి పుస్తకాలు" అన్నాడు శాస్త్రిగారు.

"ఇప్పుడు నన్నేంచెయ్యమన్నారు?" అని అడిగాడు కరుణమూర్తి.

"పబ్లిషర్ గా నీ పేరువేశాను. నీకూ భాగంఇస్తాలే. మా హైస్కూళ్లో వొచ్చేవేళకు పెట్టిస్తాను. ఐదారువేల పుస్తకాలు అక్కడే అమ్మకోవచ్చు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లోనూ, హైద్రాబాద్ స్టేట్లోనూ తంటాలుపడితివా, ఓ పాతికముప్పై వేల పుస్తకాలు చిటికెలో ఎగిరిపోతాయి." అన్నాడు శాస్త్రిగారు.

"అలాగా! మా కంపెనీ పేరు పెట్టారా? ఇంకేం ఎలాగో తంటాలుపడదాం. అయితే ఈ యేటికి రంగయ్యగారు రాసిన పుస్తకాలు బోర్డులో పెట్టమన్నారా?" అన్నాడు పబ్లిషరు.

"లేకపోతే ఏమిటి? మళ్ళీ పెట్టుబడి పెడ్తావా? పెట్టుబడి లేకుండా భాగం పొస్తావుంటే?" అన్నాడు రమేశం.

"అదే నేను చెప్పేదీనూ" అన్నాడు శాస్త్రిగారు.

"రంగయ్యగారిక్కూడా ఇంకో రెండొందలివ్వాలి. అది ఈయేటికి ఆపేస్తానుసరా. పుస్తకాలు అమ్మనీకాడికి..." అన్నాడు పబ్లిషరు.

రమేశం, "అదీ వ్యాపారలక్షణమంటే!" అన్నాడు కొంటెగా.

పబ్లిషరు "నీకేం! ఎన్నికబుర్లైనా అంటావు! తండ్రి సంపాయించిన ఆస్తి తినుకుంటూ" అన్నాడు.

రమేశం, "మరే! నువ్వుమాత్రం మహాస్వార్జితం తింటున్నట్టు! మీ బాబు సంపాయించిందికాదూ ఇదంతా" అంటూ కోట్లో ఓరోవ్వల్ని, ఇరవైవేలూ చూపించాడు.

శాస్త్రిగారు, "ఏకోలెంపెయ్యావ్! ఎవడికున్నది వాడికున్నది! ఆ లెఖ్ఖనచూస్తే మా నాయన నాకు పదెకరాలిచ్చివెళ్ళాడు. అదికాక ఓ పదెకరాలు సంపాయించాను. సంపాయించదల్తేనూ, అనుభవించదల్తేనూ ఎందులో సంపాయించలేవూ? వాడెవడో పూలమ్మి మేడకట్టాడట..." అన్నాడు తెలివిగా.

"నిజమే" అన్నాడు పబ్లిషరు. "శాస్త్రిగారు, రేపు రాబోయే మీటింగ్లో మన పుస్తకాలు పెట్టిస్తారా?" అని ప్రశ్నించాడు.

"పెట్టిస్తారా ఏమిటి? పెట్టించినట్టేనను" అని దిద్దాడు రమేశం.

"అంతేలే" అన్నాడు పబ్లిషరు.

శాస్త్రిగారు రిస్టువాచివంక చూసి, "అబ్బో! మాటలసందట్లో నాలుగుగంటలు దాటిందోయ్! రాత్రికి కంకిపాడ్లో నాటకం. టాక్సీ మాట్లాడుకుని, వెళ్ళాలోయ్. పోతాను" అంటూ లేచాడు.

కరుణమూర్తికూడా కొట్టుదిగుతూ, "రండి, టిఫిన్ చేసి వెళ్దాం" అన్నాడు.

ముగ్గురూ, ఎదురుగావున్న హోటల్లోకి వెళ్ళారు.

గుమాస్తా, జేబులోంచి ఓ వక్క తీసి నోట్లో వేసుకున్నాడు.

కుర్రాడు తనకలల్లో తాను లీనమై పుస్తకాలబీర్వా కానుకుని కునుకుతున్నాడు.

15

వసంతం, మృత్యుంజయశాస్త్రితో, కంకిపాడు నాటకానికి వెళ్ళొచ్చిన తెల్లారి ఎనిమిదంటిదాకా లేవలేదు. ఆమె లేచేప్పటికి రత్తమ్మ ఇంటిపన్లుముగించి శుభ్రంగా అలంకరించుకుని దొడ్లో, కాకరపాదుదగ్గిర నిలబడివుంది. ఉదయసూర్యుని కాంతి, తెల్లగా, రత్తమ్మమీద పడి చెదిరిపోతోంది. తెల్లని మల్లెపువ్వు లాంటి మల్లుచీరకట్టి, పాపిడిజడ బిగుతుగా అల్లుకుని నుంచునివుంది, సందువేపు చూస్తూ.

వసంతం బద్ధకంగా, దొడ్లోకొచ్చింది మొహం కడుక్కుందామని. నాటకంలో రాత్రల్లా నిద్రలేకపోవడంవల్లనూ, కేక్ కొట్టుకుని కడుక్కోడవల్లనూ, మొహం ప్రేతకళగావుంది. బుగ్గలూ కళ్ళూలోతుకు పీక్కుపోయాయి. శరీరం సడలి, పదేళ్ళ వయసు పెరిగినట్టు అనిపిస్తోంది. జుట్టు విడిపడి, మొహానపడుతున్నది...

రత్తమ్మ తిరిగిచూసి, "లేచా, అక్కా" అంటూ దగ్గిర కొచ్చింది.

"రాత్రి మేం సినిమాకెళ్లాం అక్కా" అంది.

"ఎవరెవరూ?" అని పరధ్యానంగా అడిగింది వసంతం, "చెంబులో నీళ్ళు, కచ్చికా తోటాకూ ఇలా పడెయ్యి. సబ్బు కూడా తీసుకురా" అంది.

రత్తమ్మ అవన్నీ ఇచ్చి, "నేనూ, జోగమ్మా, ఆ...అబ్బాయీ, వాళ్ళమ్మ" అంది.

"ఏ అబ్బాయే?"

రత్తమ్మ మొహం ఎర్రబడ్డది; "అదేలే...అబ్బాయిగారింట్లో పని చెయ్యడూ?" అంది.

"ఓహో! అప్పుడే మురికెం కలిపేశావూ?" అంది, అక్క నవ్వుతూ.

"పో అక్కా, నీకన్నీ ఎగతాళే" అంది సిగ్గుతో నవ్వుతూ చెల్లెలు.

"ఎగతాళిగాదే పిచ్చిపిల్లా ఆ అబ్బాయికిచ్చి నిన్ను ముడేద్దామని అమ్మా నేను అనుకున్నాంలే" అంటూ అక్క, మొహం కడగడం పూర్తిచేసి లేచింది.

చెల్లెలు దొడ్డోనుంచి వాకిట్లోకి చూస్తూ, "జోగమ్మ వొస్తోందే" అంది.

"రానీ; నువ్వే కాస్త టీపెయ్యొంటించి కాఫీకాయి. తల పగిలిపోతోంది."

చెల్లెలు, మొహంమారింది. "కాఫీపొడి లేదుగా! ఎట్లా?" అంది.

"ఏడ్చినట్టుంది." అంటూ వసంతం, లోపలికిపోయింది, చెల్లెలుకూడా వెళ్లింది. మధ్యగదిలో జోగమ్మ నుంచునివుంది.

(56-వ పేజీ చూడండి)

"ఏంట్రా!... నాను నూతేమునిలోన్ని... నీపెళ్ళాం రోగంతో పడివుంది. యిదేరా నీయాపకం?..." అని అరిచాడు. వెంకడు చేతిలోకర్రను మూలబెట్టి పైడికోసం యిల్లంతా కలయచూశాడు. పైడి అక్కడ లేకపోవటంతో ఆరాటంగా బయటకు వచ్చాడు. రావిచెట్టు కిందచాపమీద పైడిని చూచేసరికి ఏదో బాధ ఆతురత వెన్నంటాయి. చల్లనిచెయ్యి ఒంటిమీద పడేసరికి పైడి వులిక్కిపడి లేచింది. వెంకడు పక్కగాకూర్చుని పైడితలను తనభుజంమీద ఆనించుకుని "ఈయాల భోంచేశావా నేవా?..." అన్నాడు: పైడి వెనక్కి జరిగి కారేకన్నీటిని చెంగుతో ఒత్తుకుంది.

దారిద్ర్యంతోపాటు రోగాలు కూడా పూరిగుడిసెల్లో నాట్యాలాడుతుంటాయి. మామ నాల్గురోజులుగా ఏకటాకీన మూల్గుతున్నాడు. పైడి రెండుసార్లు నాగాపెట్టేసరికి అమ్మగారు మాన్పించేశారు. అత్త పొయ్యిముందుంచిన కుండలో బియ్యం పోయటానికి తీసుకుంది. పైడి రెండు మూడిళ్ళలో అడిగివచ్చింది. తనకికిట్టని జీతం యిస్తామన్నారే గాని సబబుగా మాట్లాడలేదు. అత్తకోపల్ని మందలించి "యీగోలనోలింట్లోనైనా ఒప్పుకోయే.... మనకి రోజెలా గడుసుద్ది?" అని చెప్పింది.

పైడి తలుపులమ్మని బతిమాలి ఒక రూపాయి చెంగునకట్టుకొచ్చింది. సాయంత్రం బజార్లోకెళ్ళి సామానంతా తెచ్చి అత్తకందిచ్చింది. మామ చిక్కిశల్యమయ్యాడు. జబ్బు నయమయినా, ఒంట్లో శక్తిమాత్రం చేకూరలేదు. వెంకడు ఏమనుకున్నాడో ఏమోకాని పనిలోకెళ్ళి రోజుకి పావలా తెచ్చి పెళ్ళాం చేతిలో పెడ్తున్నాడు. పైడి మొగుడిబుద్ధి కొంచెం మళ్ళిందని లోపలసంబరపడింది. ఆరాత్రి మల్లెమొగ్గ లలంకరించుకుని చాకింటి చీరకట్టి పచ్చటిరవికతొడిగి రంభలా తయారయింది. అత్త కోడలిఅందాన్ని చూసి తానుకూడా వుప్పొంగింది. కానిఆమెని ఒకనిరాశమాత్రం పీడిస్తోంది. కోడలు పిల్లల్ని కనడంలేదనే.. పెళ్లయినా ఏళ్లయినా కోడలికడుపున ఒక కాయకాయక పోవడంతో తనకి ఏదో బాధగావుండేది. మగ్నాడు మొగుడిపక్కగా కూర్చుని చుట్టనంటిస్తూ "మన వెంకడికి ఎప్పుడు పుడతాడో పిల్లోడు?"అని మొగుడు వంకచూసింది బాధగా. పైడి అత్తమామల్ని చూసి నిట్టూర్చింది "అసహాయనని."

తలుపులమ్మ చెడిపప్పుడు కాకుండా పుత్రుడ్నికనిఆనందంగావుండటంతో పైడికి మరింత చిర్రెత్తుకొచ్చింది. ఆవేళ వెంకడు అనుకోకుండా పైడిమీదగుమాలు చెప్పలజత తెచ్చుకునేసరికి పైడికి మరింతకడుపు ఉడికిపోయింది. అత్తతో సమానంగా తినుకూడా నోచేసుకుపడింది. వెంకడుకి అక్కడ వుండ బుద్ధిపుట్టలేదు. మారుమాట్లాడకుండా అన్నంతిని, మంచంమీద పడుకున్నాడు. తెల్లవారుసరికి వెంకడు పైడి నుద్దేశించి "నాను ఈఇంట్లో వుండలేకుండున్నను... యింకేడకైనాపోయి సుకంగా వుంటాను బాబూ..." అన్నాడు. పైడి కోపంగా మొహంపెట్టి "గాయయ్య పనిపాటలు నేవు ...ఇక నాను నువ్వుకూడా చంపాయించక పోతే యిల్లెలాగడుద్ది అనుకున్నా?..." అని అడిగింది. వెంకడు కోపంతో పక్కలో గట్టిగాగుద్ది "నీపాటే నేటీ మామ తినేది?...నాను పాటడటం లేదంటే?..." అని వెళ్ళిపోయాడు.

పైడి పనిపాటలుచేస్తూ మామూలుధోరణిలోపడ్డా వెంకడు యిక మళ్లీ గుమ్మం తొక్కడని నిశ్చయించుకుంది. మామ ఆరోజుకారోజు క్షీణించి పోతున్నాడు. మధ్యాహ్నం అత్త మామవాళ్లి సరదాకోసం బావురదివూరు కొవ్వూరు వెళ్లారు. పైడి ఒకర్తే ఆలోచిస్తూ గుమ్మంలో కూర్చుంది. సత్తెయ్య ఎదురు చెట్టుకుకట్టి బండిని పక్కగావుంచి పైడి గుమ్మంలో అడుగు పెట్టాడు. పైడి నిర్ఘాంతపోయింది. "ఏటే పైడీ!...యెంకడుజాడ లేదేయే ... నువ్వు నూస్తే సగమయిపోతుండవు ..." అన్నాడు. పైడి గొంతుక సవరించుకుంటూ "ఏటో...నాపున్నెం అలాగుంది...అంతా ఆ బగమంతుడి దయ బాబూ..." అని జవాబిచ్చింది. కాని పైడి సత్తెయ్యలాటి ధాటి మనుష్యులు తనతో మాట్లాడటం ప్రమాదమనిమాత్రం భయపడింది.

రోజులిలా గడుస్తూండగానే సత్తెయ్య పైడిమీద కన్నేశాడు. పైడి పనిలో కెళ్తూంటే పక్కకిపిల్చి పిచ్చిగా ఏదో చెప్పాడు. పైడి బెదిరిపోయి "నామానాన్న నన్నుండనీబాబూ..." అని మాత్రం అంది. రాత్రి అత్తగారు కోడలిమీద దండెత్తేసరికి పైడి మనసు సత్తెయ్యమాటల్లోని సత్యాన్ని గ్రహించింది. "చూడుపైడి!...మనిద్దరం సుకంగావుందాము...నామాట ఇనుకుంటే నిన్ను నా నెత్తినెట్టుకోనివూరేగుతానే..." అన్నాడు. పైడి సత్తెయ్యమాట్లకి నేలచూపులతో జవాబిచ్చింది అంతే...ఆరాత్రి పైడికి పయిటలేదు. యిద్దరూ ఆ రావిచెట్టు మొదట్లోనే అమావాస్యచీకట్లో ప్రేమికులుగా నిలబడ్డారు. వారి ప్రమాణికాలు ఆరావికొమ్మలు, వాటిమీదుండే తల్లకిందుల పిట్టలు నిదర్శనంగా తీసుకున్నాయి.

వెంకడు రాత్రిపన్నెండుగంటలకి గుడిసె చేరాడు. పైడి అప్పుడే తన ప్రేమ కౌగిలి వీడి మంచంమీద పడుక్కుంది. పైకి ఏదో అవ్యక్తానందం కన్పించింది సత్తెయ్య కౌగి

★ శీతకట్టు ★

లిలో. యిక వెంకడుమొహం చూడనని ఒట్టేసుకుంది. పైడి కప్పుకున్న దుప్పటి తప్పించి తట్టాడు పైడిభుజంమీద వెంకడు. "ఒలే!...లెగవే...ఎటా మొద్దు నిద్ర..." అన్నాడు పైడి కోపంగా లేచి "ఎట్రా...నువ్వనీదీ ... నీ యిష్టమొచ్చిన సోటికి పో ... నేన్నీ పెల్లాన్ని కాదు..." అంది. వెంకడుకి దిక్కుతోచలేదు. యిన్నాళ్లుగా పైడినోటంట అలాటిమాటవిని ఎరుగడు. దానికి శాస్తి దెబ్బలుగా పగ తీర్చుకున్నాడు వెంకడు. పైడి ఆ దెబ్బలకి తట్టుకోలేక నాలుగోజులు మంచానపడింది. చుట్టుపక్కలవాళ్లంతా వెంకడుమీదకి తిరగబడ్డారు.

పైడి పిల్లాడ్ని కనబోతోందని తెలిసేసరికి అత్త, మామ చాలా సంతోషించారు. వెంకడు కొంతబుద్ధి తెచ్చుకుని పెళ్ళాంతో సరదాగా మాట్లాడుతున్నాడు. కాని పైడి మొగుడిమంచితనంమాసి లోపల తన్ను తాను తిట్టుకుంది తనకి పుట్టబోయే శిశువు ఎవరిశిశువో ... తానుచేసినద్రోహం కనుక భర్తకిగాని అత్తమామలకిగాని తెలిస్తే దాని ప్రతిఫలం ఎంతదాకాపోతుందోకూడా బాగా తెలుసు. పైడి ఓపలేనిమనిషి కావటంతో మామ కొంతశక్తిని చేకూర్చుకుని పెళ్ళాంచేసిన గొడ్డల్ని అమ్మకం పెట్టాడు. ఏదోవిధంగా యిల్లు బాగానే నడిచిపోతోంది. వెంకడు పెళ్లానికి ఐదు రూపాయలచీర తెచ్చిపెట్టాడు. తల్లి ఏదో అందామని నోరు తెరిచిందికాని తనకోసంలు తనకిచ్చే మనవణ్ణి తల్చుకునేసరికి కోపమంతా పటాపంచలయింది.

వేసంగిలవటంతో అంతా బయట రావి చెట్టుకింద చాపలుపరుచుకునిపడుకున్నారు. వెంకడుబుద్ధికి కొంచెం తిరుగుడు వచ్చినట్టుంది. చడీ చప్పుడుగాకుండా వెళ్లిపోయాడు. మళ్ళీ దరిద్రం, రోగం ప్రారంభం ... "పైడీతల్లీ! ఈపూటనుంచి నాను పనిలోకెల్తా ... నువ్వు వంట చెయ్యి..." అంది కోడల్ని. కోడలు తల ఆడించి వంటింట్లో కెళ్లింది. మామ సాయంత్రం కోడలుచేసిన గంజిలో ఉల్లిపాయ నంచుకుని అపూటకి ఆకలి చల్లార్చుకున్నాడు. మామకి కుక్కిమంచం మీద చిరుగుచాపపరిచి తాను అన్నానికి కూర్చుంది. రాత్రయేసరికి కడుపులో పోట్లు వచ్చాయి. అలాగే నెమ్మదిగా కడుపు రాసుకుంది. ఆ నిశిరాత్రిలో, తనబాధ ఎవరితో చెప్పుకుంటుంది? ... ఒచ్చే దుఃఖాన్ని ఆపుకుంటూ నెమ్మదిగా మూల్గింది అత్తకి ఒక గంటకి మెలుకువ వచ్చిలేచింది. "ఏమే...కడుపునొస్తందా? ...నాతో సెప్పినావుగాదేమే ... మాపటికి ఏడాకటేరుకో సూపించేదాన్నిగా! ..." అంది.

పైడిని డాకరుదగ్గిరికితీసికెళ్లింది. అక్కడి రోగులవరుస చూచేసేసరికి పైడిని ఏ రెండు గంటలకోకాని చూడడని నిశ్చయించుకుంది డాక్టరువచ్చి పైడిని చూసేలోపున ఎంతో బాధపడింది. అత్తగారు కంటనీరు పెట్టుకుంటూ డాకర్ని ఎంతో ప్రాధేయతతో అడిగింది. "డాకటేరుగారూ!... బాబూ....కొంత ఈ కుర్రదాన్ని సూడండి బాబూ .... రాతిరికాడనించి అదేయిదంగా బాధపడతందిబాబూ...." అని చెప్పింది. డాకరుగారు నవ్వుతూనే రోగిని పరీక్షించి ఏదో మందురాసి యిచ్చాడు. ఆమందుకి ఏఎనిమిదో కావాలి .... పైగా డాకరుబిల్లు ఐదు రూపాయలు .... యింకేముంది? .... యింటికెళ్లి గుండె బాదుకుని ఏడ్చింది. కోడలిబాధ చూడలేకుండావుంది. కొడుకు చిల్లిగవ్వ యివ్వడు సరికదా, యిల్లేపట్టడు. పక్కవాళ్లంతావచ్చి తనని తిట్టారు. "ఏమే .... కొడుకుని బాగుపరుసుకోలేని దానివి ఏటి సెయ్యగలవే....యింకా ఎన్నాళ్లేటి నీమొగుడు నువ్వు పాటడేది?...." అన్నారు. అత్త ఏడుస్తూ "నానేటి సేయనమ్మా....ఆడు నా మాట యినుకోడు.... పైడి గూస్తే కనబోతంది ...." అంది బాధగా.

యింట్లో మిగిలివున్న రాగిజేగిసా, చిన్న యిత్తడిబింది తాకట్టు పెట్టింది పైడిఅత్త. యింక తన కాళ్లకున్న అందెలు కడియాలు, చెవులవి ముక్కులవికూడా తీసింది అమ్మటానికి. మొగుడు నాల్గుమాటలుఅని మాన్పించాడు. మొగుడు బయటికివెళ్లగామాసి "అప్పలసామిని" పక్కింట్లోంచి పిల్చి "సూడుబాబూ....కొంత ఈ సెవులకమ్మలు, ఈముక్కుపుల్ల అమ్మి కొంత డబ్బొట్రా బాబూ ...." అని పురమాయించింది. ఆ వచ్చిన కొత్త డబ్బుతోటి కోడలికి వైద్యం చేయించింది. పైడిఅత్తపడేబాధ చూచేసరికి తనకి ఏదో ఆవేదన, దుఃఖం ముంచెత్తాయి.

పైడి చిన్నప్పుడే తల్లితండ్రిపోవటంతో పైడి అత్తగారు తల్లితండ్రిలేనిపిల్ల తన పిల్లాడికి చేసుకుంటానని వాగ్దానం చేసింది. అప్పటినుంచి పెళ్ళయేవరకు పైడి తన మేనమామలదగ్గిర, మేనత్తలదగ్గిర పెరిగింది. అలాటిపిల్ల తనింటికొచ్చిన మర్నాటినుంచి కూలినాలిచేసి ఆడబ్బు అత్తగారికిచ్చి తనకి చేతనయినంతవరకు అత్తమామల అభిమానాన్ని చూరగొనాలని ప్రయత్నించింది. వెంకడు పెళ్లయిన రెండేళ్లదాకా ఏమంత చెడ్డతిరుగుళ్లు తిరిగేవాడుకాడు. కాని స్నేహితులప్రభావం వెంకడ్ని యిల్లు పట్టకుండా చేసింది.

అత్తగారు పొయ్యి అంటించిందేకాని కుండలో బియ్యం నిండుకున్నాయి. మామగారు అమ్మో రోజులు మట్టిగా వున్నాయన్న వంకతో కోసేవాళ్లంతా ఆరోజు పుచ్చుకోలేదు. ముగ్గురూ మాడుమొహాలతల చేతుల్లో పట్టుకుని దిక్కుతోచకుండా కూర్చున్నారు. అత్త యింక తెగించి తానే పనిలోకెళ్లి పాటుపడతానని బయల్దేరింది. అలవాటులేనిచేసుల్లో తోమేసరికి రాత్రికి చేతులన్నీ పొక్కులెక్కినాయి. పైడి యింక కనేరోజులు దగ్గరకొచ్చాయి. పైడి రొప్పుతూ రోజుకుంటూనా అలాగే మామకి అత్తకీ కొత్త గంజికాచి పోస్తోంది. మామగారు మనిషు బలంగా ఏ జబ్బులు లేకుండావుంటే తిరుపతికొండకి తెస్తానని దణ్ణం పెట్టుకున్నాడు.

అత్తగారు పనిలోకెళ్ళిపోయింది. మామ రోజుమ్మకొని కెళ్ళేడు. పైడి పొద్దుటి నుంచి కడుపునొప్పితో బాధపడుతోంది. కాని అదేదో మామూలునొప్పిగా భావించి అత్తకి చెప్పింది కాదు అంతే....అత్త ఒచ్చే లోపున మంచంమీదపడి కేకలతో బాధపడుతోంది. ఇంతలోను చుట్టుపక్కల వున్న ముసలమ్మలు బయటకొచ్చారు. అత్త బుట్టను ఆమడదూరాన విసిరి "నా కర్మం కాల....యింత బలగంవుండగా నే పైడి తల్లి బాదపడతందా!....నాను ఈయాల పనిలోకి మానేదునే, నాకు తెలీదు గాని ...."తల బాదుకుంటూ పైడిదగ్గిరి కెళ్ళింది. అంతలోనే పైడి బంగారంలాంటి కొడుకుని కనింది. అందరూ పుట్టిన పిల్లాడి అందాన్ని చూసి ఆశ్చర్యపోయారు.

శీతాకాలం .... చలి ఎక్కువగా వుంది. పైడి నెలకూడా నిండని బాలెంతరాలు. అత్త చీకటితోనే పనిలోకెళ్ళి పోతోంది మామ రెండురోజుల్నుంచి జ్వరంతో బాధపడుతున్నాడు. పైడి చంటి పిల్లాడికి ఉగ్గులవిపోసి పిల్లాడ్ని పడుకో

చేసేంది. మామ మూల్గుతూనే "హైకి!.... కొంత వేడిగంజి తొరగా కాచియ్యి, యేటో. ఈ శీతకట్టుకి కొంపదగ్గు బారంగా వుందినాకు...." అన్నాడు. మర్నాడు ఇంటిపిల్లాడు హైకికూడా కొంపదగ్గుతో తడిపుస్నారు. అత్త జెంగతోనే తనిమాని యింట్లో వుండిపోయింది. మామ పిల్లాన్ని పిలిచి "నాను రోక్కైలట్టుకుని పోతన్నాను ....నువ్వు బెంగపడకు....అదేపోద్ది....ఈ శీతకట్టుకి అందరూ లొంగిపోతన్నారే...." అని తమురాయించాడు. అత్త హైకి నుదుటిమీద చెయ్యేసి "ఈశీతకట్టుకి ఇంతేనే....పిల్లాడ్ని దగ్గరగా పడుకోనియ్యి.... యెచ్చగా వుంటది....ఈ శీతకట్టు పోంగానే మన రోగాలు కుదిరిపోతయి.... ★

నందోరాజా భవిష్యతి

జె. పరబ్రహ్మం

నిజానికి కామేశంగారి జీవితంలో ఏమీ ఒడిదుడుకులు లేవు. నిదానస్తుడు. ఇంటికి నిండుగా పిల్లలున్నారు. ఇంపీరియల్ బ్యాంకులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. పిత్రార్జితం నాలుగెకరాల మాగాణీ కూడా వుంది. ఇరుగుపొరుగుల్లో మంచివాడనే పేరు సంపాదించుకున్నాడు.

అయితే అతని కొక తమ్ముడున్నాడు. తల్లితండ్రులు అతనిని పెంచి పెద్దచేసే బాధ్యతను కామేశంగారిమీద పెట్టి వెళ్ళిపోయేరు. కామేశంగారా బాధ్యతను సక్రమంగా నిర్వహించడానికి శాయశక్తులా ప్రయత్నించేడు. కాని లాభం లేకపోయింది.

కామేశంగారెంత నెమ్మదస్తుడో తమ్ముడు చలం అంత పోకిరీగా తయారయ్యేడు. తనలాగే చలాన్ని చదివిద్దామనుకున్నాడు. కాని చదువంటే అతనికి పడలేదు. స్కూలుకి వెళ్ళింది లగాయతు తోటి పిల్లవాళ్లను కొట్టటం, గోడలనిండా మేష్టర్ల మారుపేర్లు వ్రాయటం, వెనక బెంచీలలో కూర్చుని కాళ్ళతో శబ్దంచేయటం వగైరా పనులు నేర్చుకున్నాడే కాని అక్షరం ముక్కలు మాత్రం నేర్చుకోలేదు. అతని ప్రవర్తన విషయమై కామేశంగారివద్దకు ఫిర్యాదులు వస్తూవుండేవి. కోపం వచ్చి తమ్ముణ్ణి కొడుతూ వుండేవాడు. కాని వెంటనే జాలిపడి డబ్బిచ్చి వూరడించేవాడు. కొన్నాళ్లకు చలాన్ని ఆ హైస్కూలు భరించలేకపోయింది. ఆ స్కూల్లోంచి అతనికి ఉద్వాసన చెప్పేరు. కామేశంగారు వెంటనే హెడ్‌మాష్టరుదగ్గరకు వెళ్ళి బ్రతిమాలేరు. చలంయొక్క ప్రవర్తనకు తాను పూచీ వహించగలనన్నాడు. ఏమి చెప్పినా హెడ్‌మాష్టరు మాత్రం వినిపించుకోలేదు. చలానికి ఆ స్కూల్లో తిరిగి ప్రవేశమిస్తే ఉపాధ్యాయులందరూ మూకుమ్మడిగా రాజీనామా లిచ్చే ప్రమాదముందన్నాడు. కామేశంగారిక మాట్లాడలేకపోయేరు. చలంమట్టుకు 'ఒకవేళ హెడ్‌మాష్టరు దయదల్చి స్కూల్లోకి ప్రవేశమిచ్చినప్పటికీ, తానుమాత్రం చేరేదిలేదని ఖచ్చితంగా చెప్పేడు.

తర్వాత కామేశంగారు చలానికి పెళ్ళి ప్రయత్నాలుకూడా చేసేరు. పెళ్ళి చేస్తే అతని ప్రవర్తన కొంత కుదుట పడవచ్చునను కున్నాడు. తర్వాత చలంచేత ఒక చిన్న షాపు పెట్టిస్తే అతనిపాట్ల అతను పోషించుకోగలడు.

చలం తనకు పెళ్ళి అక్కర్లేదన్నాడు.

"కారణం?"

"అది నా స్వంతవిషయం" అన్నాడు చలం.

చలాన్ని అదుపులో వుంచుకునే శక్తి తనకిక లేదని తెలుసుకున్నారు కామేశంగారు.

చదువులేకపోయినా, చలం వేషానికి మట్టుకు తక్కువ వేసేవాడు కాదు. సిల్కు లాల్చి, సిల్కు పంచి, కళ్ళకి చలవద్దాలు కాళ్ళకి కాబూలీజోళ్ళు మొదలైనవాటితో నిండుగా తయారయ్యేవాడు. స్వతహా అతను అందమైనవాడు. అతనిలో ఇంకొక సద్గుణం చిరునవ్వు. ఎటువంటి పరిస్థితులలో కూడా చిరునవ్వు అతని పెదవులమీద మెదులుతూ వుంటుంది. ఆ చిఱునవ్వు అతని మొహానికొకవిధమైన ఆకర్షణను తెచ్చిపెట్టింది. మొత్తంమీద అతనెప్పుడూ సంతృప్తికరంగా కనపడతాడు.

అంతకంతకూ చలం ప్రవర్తన దుర్భరమై పోయింది. ఆ వూళ్ళోవున్న రౌడీలందరూ అతని ప్రాణస్నేహితులయ్యేరు. సిగరెట్లు గొలుసుకట్టుగా త్రాగటం, పేకాడటం, వీలైనన్నిసార్లు కాఫీహోటల్ళు దర్శించటం, వచ్చిన సినిమాలన్నీ తప్పకుండా చూడటం మొదలైనవి అతని దినచర్యలో కొన్ని ముఖ్యమైన విషయాలు. ఇంతకంటె దుర లవాట్లు వుండివుండవచ్చును. వాటిని కామేశంగారు తెలుసుకోదల్చుకోలేదు.

ఈ ఖర్చులన్నిటికీ డబ్బు యెక్కడి నుంచి తెస్తున్నాడు అన్నదే ఒక సమస్య. అతని స్నేహితులిస్తూవుండవచ్చును అయితే యెంత కాలం యిస్తారు? కామేశంగారికి అర్థం కాలేదు.

ఒక రోజు సాయంకాలం కామేశంగారు బ్యాంకు పని పూర్తిచేసుకుని ఇంటి ముందున్న వరండాలో పడకకుర్చీ వేసుకుని కూర్చున్నారు. ఇంతలోకే ఒక ఆసామి వచ్చి "అయ్యా, డబ్బిప్పిస్తారా?" అన్నాడు.

"ఏం డబ్బోయి!"

"తమకు తెలియదా బాబూ, చలంగారు మీ పేర కాతా రాయించి రెండునెల్లనుంచి సిగరెట్లు పట్టికెడుతున్నారు."

"నాకు సిగరెట్లుతాగే అలవాటు లేదే?"

"ఏమో బాబూ, కావలిస్తే మీ తమ్ముడు గార్ని అడగండి. తమ పేరు చెప్పబట్టి యిచ్చేం. లేకపోతే కాని అరువిద్దుమా?" అన్నాడు.

కామేశంగారు యేమీ అనలేక రెండు పదులు తీసి వాడి మొహాన్ని పారేసేరు. ఇంతలోకే కాఫీహొటలువాడు, వాడి వెనకాల ఫాన్సీషాప్‌వాడు ఈవిధంగా వచ్చి యెవరికి రావలసింది వారు పట్టుకుపోయేరు.

నిజానికి తమ్ముడు చేసిన అప్పులకు తను బాధ్యుడు కాడు. ఈవిధంగా తీర్చటం మొదలుపెడితే చలం యెన్ని అప్పులైనా సులభంగా చేయగలడు. అయితే, ఇకముందు అప్పియ్యవద్దని, ఒకవేళ యిస్తే దానికి తానెంతమాత్రం బాధ్యత వహించనని ఖండించి చెప్పేరు.

ఇంతకూ కామేశంగారు గౌరవంగా బ్రతకదల్చుకున్నారు. అందుచేత కష్టమో, నిష్ఠురమో తమ్ముడు చేసిన చేబదుళ్లన్నీ తీర్చేసేరు.

కామేశంగారు తమ్ముడి రాకకోసం ఆ రోజున కనిపెట్టుకుని కూర్చున్నారు.

ఓ రాత్రివేళ చలం యింటికి చేరేడు. తమ్ముణ్ణి చూడగానే ఆయన కోపం కొంత తగ్గిపోయింది. కారణం చలం పెదవులమీద వుండే చిరునవ్వు. ఎప్పుడూ కులాసాగా కనపడతాడు. కామేశంగారికంటె కొన్ని రెట్లు సుఖంగా వుంటాడు.

"ఏం, ఇంత ఆలస్యంగా వచ్చేవు?" అన్నారు కామేశంగారు.

"ఆలస్య మేముందీ? ఇది మామూలు వేళే!" అన్నాడు చలం నవ్వుతూ.

"అలాగా! రోజూ ఇంతవరకూ యేమి చేస్తూవుంటావ్?"

"సినిమాలు, తప్పితే క్లబ్బు"

"వీటికి డబ్బెక్కడిది?"

"ఇంతవరకూ నాకా సమస్య రాలేదు. అడిగినవాళ్లు కాదనకుండా యిస్తున్నారు" అని చిరునవ్వు నవ్వేడు చలం.

"నీ కిచ్చినవాళ్లు నా దగ్గర వసూలు చేస్తున్నారు. తెలుసా?" అన్నారు కామేశంగారు కొంచం కోపంగా.

"తెలుసు. ఆ యేర్పాటు నేనే చేసేను."

"గొప్పపని చేసేవు. ఇకముందు నే నెవరికీ దమ్మిడీ యివ్వనని చెప్పేను."

"ఆస్తిలో నావాటా పంచియిచ్చేవరకూ ఆ విధంగా చెప్పే అధికారం నీకు లేదనుకుంటాను" అన్నాడు గట్టిగా నవ్వుతూ.

నిర్ఘాంతపోయేరు కామేశంగారు. "ఇవి తమ్ముడు మాట్లాడిన మాటలేనా?" అనుకున్నాడు. కామేశంగారు వట్టి ఆదర్శవాది. లేకపోతే స్పష్టంగా వినపడిన మాటల్ని సందేహించవలసిన పనిలేదు. వారిరువురకు నాల్గెకరాల మాగాణి అప్పులతో సహా సంక్రమించింది. కామేశంగారు పొదుపుగా సంసారాన్ని గడిపి అప్పులన్నీ తీర్చేడు. పిత్రార్జితాన్ని నిలిపి వంశగౌరవాన్ని నిలబెట్టేడు. తమ్ముడికి రెండెకరాలు యివ్వటానికి ఆయన కేమాత్రం అభ్యంతరంలేదు. కాని ఇచ్చిన ఉత్తర క్షణంలో ఆ రెండెకరాలు మాయంచేస్తాడు. అది తన కుటుంబానికి అప్రతిష్ఠ. "చలానికి యెవరో దుర్మార్గులు ఈ సలహా చెప్పివుంటారు" అనుకున్నాడు. కాని చలానికి యిటువంటి తెలివితేటలకు లోటులేదు. ఇటువంటి సలహాలు తనే ఇతరుల కివ్వగలడు.

మొత్తంమీద ఆస్తి పంపకమైపోయింది. ఆ సమయంలో కామేశంగారి కళ్లు కొంచెం చెమ్మగిల్లేయి. ఆస్తి పంచుకున్నప్పటికీ తమ్ముణ్ణి తన యింట్లోనే వుండమన్నాడు.

"ససేమిరా" అన్నాడు చలం.

తన వాటాకు వచ్చిన రెండెకరాలను చలం ఐదువేలరూపాయలుగా మార్చేడు. ఐదువేలు ఐసుముక్కల్లాగ కరిగించటం మొదలుపెట్టేడు. సినిమాలు, కాఫీ హోటళ్లతో పాటు జూదము, వేశ్యాగృహాలుకూడా అలవాటయ్యాయి. చూసేవారికి చలమంతవిలాసపురుషుడు ఇంకొకడుండగలడా, అనిపించేది. కామేశంగారుమాత్రం తమ్ముడి ప్రవర్తనకు చాలా విచారించేరు. "డబ్బైపోయిన తర్వాత వాడిగతేమిటి?" అనుకున్నారు.

ఒకరోజుసాయంత్రం చలం యింటికొచ్చేడు. మనిషిమట్టుకు చాల సంతృప్తిగా కనపడ్డాడు. వులెన్‌సూట్, సిల్కునెక్టయి వేసుకున్నాడు.

"నీ ప్రవర్తన యేమీ బాగా లేదు" అన్నారు కామేశంగారు.

"యెవరికి?"

"చూసేవారికి"

"ఎవరికో బాగాలేకపోతే నాకేం? నాకు బాగానేవుంది."

"ఇప్పుడు బాగానేవుంటుంది. ఐదువేలూ పూర్తైనతర్వాతతర్వాత యేం, చేస్తావు?"

"పూర్తికానియ్యి. తర్వాతమాట తర్వాత ఆలోచించుకోవచ్చును." అన్నాడు.

చలంమాత్రం అన్నగారిపిల్లలకు మిఠాయి వుండలు, బిస్కట్లు, ఏవో కొన్ని సిల్కుగుడ్డలు కొనియిచ్చేడు. మర్నాడు(?) మళ్ళీరోజు ఉదయమే వెళ్లిపోయేడు.

తర్వాత చలం ఆ వూళ్ళో యెవరికీ కనపడలేదు. ఒకసంవత్సరంవరకూ చలం జాడ కామేశంగారికి తెలియలేదు. ఆయన తమ్ముణ్ణిగురించి యెంతో విచారించేడు. "పాపం, ఐదువేలు ఆఖరైఉంటుంది. ఏమి తిప్పలు పడుతున్నాడో" అనుకున్నారు.

ఒకరోజు ఉదయం హఠాత్తుగా చలం దిగేడు. మనిషి యేమాత్రం డబ్బుకి యిబ్బంది పడినవాడిలాగ కనపడలేదు. ట్వీడ్‌సూట్, హేట్, నోట్లో సిగరెట్, చేతిలో లెదర్ కేస్‌తో ప్రత్యక్షమయ్యేడు. బండివాడు వెనకనుంచి, ఒక క్రొత్త హోల్‌డాల్ ఫ్లాస్కు తెచ్చి లోపలపెట్టేడు. కామేశంగారు ఆశ్చర్యపోయేరు. "ఎక్కడినుంచి? ఏమిటి విశేషం?"అని మాత్రం అనగలిగేరు.

"కలకత్తానుంచి. అంతా మామూలే." అని టూకీగా సమాధానం చెప్పి లోపలికి వెళ్లిపోయేడు. కామేశంగారు మాత్రం తమ్ముడేదో పెద్ద వుద్యోగం చేస్తున్నాడు కాబోలు అనుకున్నారు. అంతే కాని అక్షరజ్ఞానం లేనివాడికి ఉద్యోగ మెవరిస్తారని ఆయనకు తట్టలేదు.

ఆరోజు ఆదివారం. కామేశంగారు భోజనంచేసి వాలుకుర్చీలో నడుం వాల్చేరు. చలం నీలిరంగు పైజమా, నీలిరంగు బుష్‌షర్టు తొడుక్కొని ఒక మంచంమీద ప్రశాంతంగా కూర్చుని పేకతో పేషెన్సు ఆడుకుంటున్నాడు.

ఇంతలోకే ఒక ఆంగ్లో ఇండియన్ వనిత రేచుక్కలాగ విసురుగా తలుపు తోసుకుని లోపలికి ప్రవేశించింది. ఆమె సగము దొరసాని అయినప్పటికీ శరీరపు రంగు దేశవాళీ ఛాయకంటె తక్కువగా వుంది. బుగ్గలు దించుకొనిపోయి వున్నాయి. రింగులు తిరి

గిన గిరజాల క్రాపు, తలపైన ఒక లేడీ హాట్, కాళ్లకు యెత్తైన మడమలుగల జోళ్లు ధరించింది. ఆమె కళ్లు కోపంతో అతి క్రూరంగా వున్నాయి. వయసు సుమారు ముప్ఫైఅయిదు సంవత్సరా లుండవచ్చును. ఆమె రాకతో కామేశంగారు అదిరిపడి లేచేరు. ఆమె సంస్కృతి యెటువంటిదో కాని వచ్చినది లగాయతు "యూ డాంకీ, యూ నిగర్," అనే పదజాలం ఆమె నోటి వెంట అతి ధారాళంగా వస్తోంది. చలం మాత్రం ఆమె రాకను గుర్తించినట్టు కూడా కనిపించలేదు. తదేకదృష్టితో తన ఆట నడుపుకుపోతున్నాడు. కాసేపటికి అసలు విషయమేమిటో కామేశంగారికి అర్థమైంది.

చలం కలకత్తాజేరి కొన్ని నెలలు అతి జల్సాగా తిరిగేడు. తర్వాత ఈ ఆంగ్లో ఇండియన్ స్త్రీ అతని జీవితానికి తటస్థపడింది. ఆమె విదేశవ్యాపారం చేసే ఒక కంపెనీలో స్టెనోగ్రాఫర్ గా పనిచేస్తోంది. కొన్నిరోజులవరకూ తన డబ్బుతోటే ఆమెను సినిమాలకు నాట్యశాలలకు తదితర వినోదస్థలాలకు టాక్సీలలో త్రిప్పేడు. ఆమె దృష్టికి అతనొక లక్షాధికారిలాగ కనపడ్డాడు. ఆవిధంగా చలం చెప్పేడుకూడా. అతని మాటలునమ్మి అతనిని ప్రేమించింది; లేదా ఆ విధంగా నటించింది. కొంతకాలానికి చలందగ్గిర డబ్బైపోయింది. తాత్కాలికంగా ఆమె పెట్టుబడిపెట్టి సంసారాన్ని నడిపింది. ఆమెదగ్గర డబ్బుకూడా అయిపోయింది. ఆమె జీతంతోటే మరికొంత కాలం గడిపేరు. ఎప్పటికప్పుడు చలం యింటివద్దనుండి డబ్బుతెప్పిస్తానని వాగ్దానాలు చేస్తూవుండేవాడు.

మరికొన్నిరోజులకు చలంయొక్క స్థితిగతులనుగురించి ఆమెకు అనుమానం కలిగింది. చలం డబ్బుతెస్తేనేకాని ఇక సంసారం గడవటం కష్టమనిచెప్పింది. ఈ విధమైన జీవితం యేమంత గౌరవప్రదమైనది కాదని రిజిష్టర్డు పెళ్ళిచేసుకుంటే నయమని ఆమె సలహాయిచ్చింది. చలానికి లక్షలకొలదీ రూపాయలఆస్తివుందని ఆమెకింకాఆశవుంది. చలం యెటువంటి పెళ్ళికైనా సిద్ధమే కాని డబ్బుతీసుకొని రావటానికిమాత్రం సిద్ధంగా లేడు. "ఇదిగో, అదిగో" అంటూ ఇంకా కొన్నిరోజులు గడిపేడు. క్రమేపీ ఆమె ఒత్తిడి యెక్కువైంది. అంతకంతకు చలం ఆమెకు భారమైనాడుకూడా. చివరకొరోజున డబ్బుతెస్తేనేకాని ఇంట్లో అడుగు పెట్టవద్దనిచెప్పింది.

సమయస్ఫూర్తిగల చలం వెంటనే "మా వూరువెళ్లి డబ్బుతెస్తా" నన్నాడు. కాని అతని కుయుక్తి ఆమెనుందర పనిచేయలేదు. వాడు యింటికివెళ్లి డబ్బుతీసుకురాడు. పైగా ఆమె డబ్బుకూడా చాలా వరకు తినేసేడు.


"నువ్వు యింటికి వెళ్లి డబ్బుతెస్తావని నమ్మకమేమిటి?" అంది.

"నా యెడ్రస్సు నీ కిచ్చేనుకద! ఇంక భయమెందుకు?" అన్నాడు.

"నువ్విచ్చిన యెడ్రస్సు సరియైనదని నమ్మననుకుంటున్నావా?" అంది.

"అయితే యేంచేయమంటావ్?"

"పద. మీ వూరు నేనుకూడా వస్తాను,



ప్రభుత్వ అతిథిభవనం (విజయవాడ)

ఫొటో: ఉప్పులూరి వెంకటశ్రీనివాసరావు.

డబ్బు తెచ్చుకుని తిరిగివద్దాం"

చలం సందిగ్ధంలో పడింది. అయితే అతి సావకాశంగా పైకి తేలే మనిషి కాదు.

"ఇదే అన్నాను గానీ, కాని ప్రయాణానికి ఖర్చులవుతాయి."

"దానికేం మనం విలాసాలకు పెట్టే ఖర్చులో ఇదెంత వంతు?" అంది. టిక్కెట్ల ఖర్చు కూడా ఆమే భరించవలసి వచ్చింది. చలం తను మొదట చెప్పిన వూరికి కాక ఇంకొక వూరికి టిక్కెట్లు తీసుకున్నాడు. దాంతో ఆమెకు చలం చెప్పేవి అన్నీ అబద్ధాలే అని తెలిసిపోయింది. "అతనికోసం తను పెట్టిన ఖర్చులైనా కనీసం రాబట్టుకుంటే చాలు" అనుకుంది.

రైలు దిగగానే చలం ఒక హోటల్లో ఆమె బస ఏర్పాటుచేసి తను యింటికి వెళ్ళి డబ్బు తెస్తానన్నాడు. ఇంటికి ఆమె కూడా వస్తే బాగుండదన్నాడు. ఆమె "సరే" అంది. చలం నెమ్మదిగా యింటికి జారుకున్నాడు.

చలం వెళ్ళగానే ఆమెకు అనుమానం కలిగింది - తను యింటికి వెళ్ళి డబ్బు తెస్తాడా, లేకపోతే ఇంకో రైలు యెక్కి వుడాయిస్తాడా? అని — తిరిగి కలకత్తా జేరుకునేందుకు డబ్బులు కూడా ఆమెదగ్గర లేవు. అక్కడ వున్న వాళ్ళందరనూ వాకబు చేసి కామేశంగారింటికి చేరింది.

ఆమె వాలకం చూడగానే కామేశంగారికి గుండె ఆగిపోయినంతపనైంది. ఆమెను బిగ్గరగా మాట్లాడవద్దని ప్రతిమాలుకున్నాడు. ఆమె అరుపులు విని ఇరుగు పొరుగువారందరూ అక్కడకు చేరతారని ఆయన భయం. "ఫలాని కామేశంగారి తమ్ముడేం చేసేడో తెలుసా?" అని అందరూ చెప్పుకుంటారు. ఇక తను తలెత్తుకుని తిరగటం యెల్లాగ?

అయినా "ఫలాని చలం" అనక "కామేశంగారి తమ్ముడు" అని చెప్పుకుంటారు. కారణ మేమంటే ఎవరే మనుకున్నా చలానికి లక్ష్యం లేదు. కామేశంగారు మాత్రం తన పరువు పోయినట్లు బాధపడతాడు. పరువుకోసం ప్రాకులాడేవాణ్ణి పట్టుకుని బాధించటమే సంఘంయొక్క ఉద్దేశ్యం కావచ్చును.

ఆంగ్లో హైందవి మాత్రం రెచ్చిపోతోంది. తన డబ్బు చలం వినియోగించుకున్నాడని, పెళ్ళి చేసుకుంటానని వాగ్దానం చేసి తన జీవితాన్ని పాడుచేసేడని, అయినప్పటికీ తనదగ్గరనుంచి తీసుకొని వాడుకున్న పైకం మొత్తం తిరిగి ఇస్తే వెళ్ళిపోగలనని, [illegible] తన మానం చెడగొట్టినందుకు పరిహారాన్ని ఉదారంగా వదులుకోగలనని చెప్పింది. కనీసం ఒక వెయ్యిరూపాయలు యిస్తే తను వెళ్ళిపోగలనని చివరి బేరంగా అంది.

కామేశంగారు ఆమెను యెంత త్వరగా వదుల్చుకుంటే అంత మంచిదనుకున్నాడు. ఈ విషయం అందరకూ తెలిసేలోగా ఆమెను పంపించివేయాలి! తన కష్టార్జితంలో నుంచి వెయ్యిరూపాయలు తీసి ఆమె కిచ్చేడు.

ఆంగ్లో హైందవి ఆ పైకం అందుకుని, చలం నష్టు తిరిగి [illegible] తన మొదటి భర్త తాలూకు [illegible] వాపసు చేయమని అర్థించింది. చలం తన [illegible] యావత్తు ఆమె [illegible] చేసేడు. అదికూడా పుచ్చుకొని ఆమె [illegible] వెళ్ళిపోయింది. కామేశంగారి కొక పెద్ద



లంగరు

ఫొటో: వేముల ఆచార్య—విజయవాడ.

★ సంపోరాజా భవిష్యతి ★

గాలివాన వచ్చి వెలిసినట్టైంది. కిటికీగుండా ఆమె వెళ్ళిపోయినవైపు చూసేరు. ఆంగ్లో హైందవి వెంట ఒక పెద్ద గుంపొకటి వస్తోంది. ఆమె అతి ఉద్రేకంతో చేతులు త్రిప్పుకుంటూ యేవో చెబుతూ చకచకా నడిచిపోతోంది. ఆ దృశ్యాన్ని భరించలేక కామేశంగారు కిటికీ తలుపులు మూసేశారు.

చలం మట్టుకు ఈ విషయాలేవీ తనకు సంబంధించినవి కానట్టు తదేక దృష్టితో పేకాడుతూ కూర్చున్నాడు. అతనికి చీమ కుట్టినట్టుకూడా లేదు. అతనొక కార్య శూరుడు. చేతికందిన సుఖాలన్నీ అనుభవించటమే తప్ప దానివల్ల కలిగే ఫలితాలకు అతనెంతమాత్రం బాధ్యత వహించదల్చుకోలేదు.

తర్వాత కామేశంగారు చలాన్ని కేకలు వేసేరు. చలం అవికూడా తనను కానట్టు విని ఊరుకున్నాడు. తమ్మునిమీద అభిమానముంది కాని ఈ విధంగా యెంత డబ్బు తెచ్చిపోయగలడు! తనకు పెళ్ళి చేయటానికి కుమార్తెలు చదువులు చెప్పించటానికి కుమారులు వున్నారు. ఈ విధంగా డబ్బు తగలేస్తే పిల్లల బాధ్యత ఉపేక్షించినట్టవుతుంది.

చలం ఇక ముందెప్పుడూ తన నిమిత్తమై ఒక్క రూపాయికూడా ఖర్చుచేయవలసిన అవసరం రాదన్నాడు. వీలైన వెంటనే తన నిమిత్తమై ఆంగ్లో ఇండియన్ వనితకు ఇచ్చిన వెయ్యి రూపాయలు తిరిగి యిచ్చివేయగలనన్నాడు.

కళ్ళు మూసుకుని బాధతో నవ్వేరు కామేశంగారు. చలం దృష్టి తన వేలుకున్న ఉంగరంవైపు పోయింది. అది మంచి రోజులలో ఆంగ్లో హైందవి యిచ్చిన బహుమానం. ఉద్రేకంలో, వెళ్ళిపోయేటప్పుడు అది తిరిగి పుచ్చుకోవటం మర్చిపోయింది. ఆ వుంగరం అమ్మితే కొంత డబ్బు వస్తుంది. ఆ డబ్బు పూర్తిఅయ్యేవరకు చలం నిశ్చింతగా వుండవచ్చును.

మర్నాడు చలం తన సూటుకేసుతో సహా యెక్కడికో వెళ్ళిపోయేడు.

చలం వెళ్ళటం కామేశంగారికి యేమీ సుఖంగా లేదు. వెళ్ళినవాడు తిన్నగా వుండక మళ్ళీ యే అవాంతరాలు తెస్తాడో అని ఆయన భయం. కాని తమ్ముడు ఇటువంటి ప్రమాదాలేమీ తీసుకుని రానన్నాడు. అయితే అతని మాటకు విలువేముంది?

మళ్ళీ తమ్ముడంటే కొంత జాలి వేసింది. వెళ్ళేటప్పుడు జేబులో ఒక్క రూపాయి కూడా లేదు. తెలియనిచోటుకు పోయి యేమి అవస్థలు పడుతూవుంటాడో అనుకున్నాడు. కామేశంగారు తన తమ్ముడి దుస్థితిని తన ఆప్తమిత్రుడైన పార్థసారధితో చెప్పుకున్నాడు.

పార్థసారధి నాలుగు చీవాట్లు వేసేడు. "నువ్వొక్కడివే వెఱ్ఱివాడివిలాగ వున్నావు. నీ తమ్ముడెంత సుఖంగా వున్నాడో నీకేమి తెలుసు? నిన్న నాకు స్టేషనులో కనపడ్డాడు. మెడ్రాసు వెడుతున్నాడట. తనంత సుఖజీవి ఈ ప్రపంచంలో యెవరూ వుండరన్నాడు. అతనికే చీకూ చింతా లేదు. కలకత్తాలో వుండగా అతననుభవించని సుఖమంటూ లేదట. ప్రతి నిముషం భోగాలకే వినియోగించేడట." అన్నాడు.

ఈ మాటలకు కామేశంగారు విస్తుపోయేరు. "వట్టివెధవ కాకపోతే, పాడుపనులు చేయటమే కాకుండా గర్వంగా చెప్పుకుంటున్నాడు కూడాను." అనుకున్నారు.

పార్థసారధి అక్కడితో వదలిపెట్టలేదు. "నీ తమ్ముడెప్పుడూ సిల్కు సూట్లలో నీకని పిస్తూవుంటాడు. నువ్వు ఆఫీసుకికూడా చిరిగిపోయిన ముతకకోటు వేసుకొనివస్తావు. నువ్వు ప్రాణంపోయినాసరే అని మూడవ క్లాస్ ఫుట్‌బోర్డుమీద నిలబడే ప్రయాణం చేస్తావు. నీ తమ్ముడు నిన్న హాయిగా సెకండ్ క్లాసుబర్తు రిజర్వు చేయించుకుని వెళ్ళేడు. నువ్వు చస్తే కాఫీ హోటల్లో అడుగుపెట్టవు. మీవాడు నిన్న స్పెన్సర్‌లో చేరి తిన్నంతతిని త్రాగినంత త్రాగేడు. నీ పిల్లలకు యెప్పుడూ జబ్బులేఅంటావు. పిల్లలను చంకనేసుకుని ఆసుపత్రిచుట్టూ తిరుగుతూవుంటావు. నువ్వెప్పుడో ముందు సుఖపడదామని డబ్బు జాగ్రత్తపెడుతున్నావు. తెలియని భవిష్యత్తుకోసం ప్రాకులాడక ఈరోజు సుఖాలు చేతికిచిక్కినంతవరకు ధైర్యంగా వినియోగపర్చుకుంటున్నాడు నీ తమ్ముడు."అని ఒక ఉపన్యాసందంచివదలిపెట్టేడు పార్థసారధి.

"పిచ్చి యెవడడిగేడు ఈ సలహాలన్నీ!" అనుకున్నాడు కామేశంగారు.

"ఈరోజుమాటసరే. రేపటివిషయం ఆలోచించక్కర్లేదా?" అన్నాడు కామేశం.

"కళ్ళలో ప్రత్యక్షంగా చూస్తున్నది ఈరోజు. రేపు మనం చూడగలమో లేదో!" అన్నాడు పార్థసారధి.

"ఈ వేదాంతం యెప్పుడు నేర్చుకున్నావు?"

"నిన్న మీ తమ్ముడిదగ్గర."

"అయితే వాడిపద్ధతులు నువ్వు ఆచరణలో పెట్టుకోవేమీ?"

"ఒరే! బ్రదర్ ఆ విషయాలు తెలిసినా లాభంలేదురా. కొందరు జీవితంలో భారం మోయటానికి, మరికొందరనుభవించటానికీ పుడతారనుకుంటాను." అన్నాడు పార్థసారధి.

ఆనాటి రాత్రి కామేశంగారి ఆలోచనలన్నీ చలాన్నిగురించే. "వట్టి అమాయకుడు. ముందుసంగతి ఆలోచించుకోడు. పాపం వంటరివాడు. పెళ్ళాంపిల్లలూ లేరు. పెళ్ళియే యోగ్యతకూడా కనపడ్డంలేదు. ఏ జబ్బు చేసినా అతన్ని చూసేవారెవరు? జేబులో రూపాయి వుంటే అది ఖర్చయ్యేవరకూ నిద్రపోడు. ఇక ముందెలాగ నడుస్తుంది? అతని భవిష్యత్తు అంతా అంధకారమే. ముసలితనం వస్తే ముష్టెత్తుకోవటం తప్ప గత్యంతరం లేదు. వాడివంశం వాడితో ఆఖరవ్వాలసిందే!...తనకో? కొంత స్థిరత్వముంది. ఒక సంసార మేర్పడింది. ఏదో వుద్యోగం చేసుకుంటున్నాడు. పిల్లలు బుద్ధిగా చదువుకుంటున్నారు పెద్దవాళ్ళై వాళ్ళపొట్టలు వాళ్ళు పోషించుకోగలరు. తనకు ముసలితనం వచ్చినా బాధలేదు. రిటైరయినతర్వాత ప్రావిడెంట్ ఫండు పెట్టి ఒక యిల్లు కొనుక్కోవచ్చును. తన జీవితాన్ని నాలుగు వేల రూపాయలకు భీమాచేసేడు. దాంతో రెండెకరాల పొలం కొనుక్కోవచ్చును. పింఛను డబ్బులతో పైఖర్చులు నడతాయి. "ఇక చలం గతి అంతేకాబోలు" అని విచారపడ్డాడు.

మర్నాడు చలం దగ్గరనుంచి ఒక ఉత్తరం వచ్చింది. క్రితం రోజున తాను వివాహం చేసుకున్నానని, వివాహం తొందరలో యేర్పాటు కావటంవల్ల అన్నగారిని వదినగారిని పిలవలేకపోయినందుకు క్షమించమనీ వ్రాసేడు. వీలైతే అన్నగారిని ఒక్కసారి వచ్చి చూసి వెళ్ళమని తన చిరునామా కూడా ఇచ్చేడు.

వీడికి పిల్లనిచ్చే తలమాసినవాడెవ్వడున్నాడని కామేశంగారికి సందేహం వచ్చింది. చలానికి పొట్టకోస్తే అక్షరం ముక్కలేదు. నడతా మంచిదికాదు. ఆస్తియేమున్నా వుందా అంటే అంతకంటే లేదు. తన పొట్ట పోషించుకోలేడు. ఇక పెళ్ళాన్ని యెల్లాగ భరించగలడు? ఉత్తరంలో సంగతి నమ్మవెళ్ళటమా, మానటమా? మళ్ళీ యేదో అవాంతరం నెత్తిమీదకు తెచ్చిపెట్టుకుని వుంటాడు; అనుకున్నారు.

సంగతేమిటో తెలుసుకుందామని కామేశంగారు మద్రాసు చేరి చలం యిచ్చిన చిరునామా వెతుక్కుంటూ వెళ్ళేరు. అదొక పెద్దమేడ. చుట్టూ పూల తోట. ఎత్తైన ప్రహరీలు. ఆ హంగామా చూడగానే తమ్ముడెవరికో టోపీ వేసేడను కున్నాడు. ధైర్యంచేసి లోపలకు వెళ్ళేడు. "ఫలాన వెంకటచలపతిరావుగారున్నారా?" అని అడిగేడు. ఒక పనివాడు "ఆ - ఉన్నారు. మీరు వారి అన్నగారా?" అని ప్రశ్నించేడు.

పనివాడు కామేశంగారిని లోపలకు తీసుకుపోయి ఒక సోఫామీద కూర్చో బెట్టేడు. కాసేపటిలో చలం ప్రత్యక్షమయ్యేడు. చిరునవ్వుతో అన్నగారిని పలకరించేడు. కామేశంగారి కేమనాలో కూడా తోచలేదు. తర్వాత చలం తన పెళ్లిసంగతి చెప్పేడు.

కలకత్తాలో వుండగానే "బాదరా బందీ లేని లక్షాధికారైన ఒక వితంతువుకు అందమైన వరుడు కావలెను" అనే ప్రకటన చూసేడు. కాబోయే భర్తకు కావలసిన యోగ్యత అందం మాత్రం. ఆ యోగ్యత అతనికి వుంది. దరఖాస్తు పంపించేడు. దాని ఫలితమే ఈ వివాహం. వధువుకు కావలసింది అందమైన వరుడు. వరునికి కావలసింది డబ్బు. వివాహమైపోయింది.

అతని భార్య పేరు లోకసుందరి (పేరుకు మాత్రమే). తండ్రి లేడు. తల్లి ముసలి. ఆమెకు మద్రాసులో మూడు నాలుగు మేడలున్నాయి. నాలుగైదు లక్షల రూపాయలు గవర్నమెంటు సెక్యూరిటీలలోను బ్యాంకు డిపాజిటలోనూ వున్నాయి. ఆ భాగ్యానికంతా ఆమే సర్వాధికారిణి.

పది నిముషాలలో లోకసుందరి కూడా వచ్చింది. ఆమెను చూడగానే కామేశం గారికి మూర్ఛ వచ్చినంతపనైంది. కళ్ళున్న వాడెవడూ ఆ విగ్రహాన్ని చూసి పెళ్ళిచేసుకోటానికి సాహసించలేడు. ఆమె సన్నగా పొడుగ్గావున్న ఒక యెముకలగూడు. నల్లటి శరీరం పాలిపోయివుంది. చప్పిడి ముక్కు. ముందుపళ్ళు నాలుగూ యెత్తుగా కోరల వలె వున్నాయి. మశూచివల్ల మొహమంతా గుంటలుపడిపోయివుంది. మిడిగుడ్లకు భూతద్దాల్లాంటి దళసరైన కళ్ళద్దాలు పెట్టుకొంది. చలం ఆమెను కామేశంగారికి పరిచయం చేసేడు. ఆమె అప్పుడప్పుడు దగ్గుతోంది. ఆమె మొదటిభర్త క్షయ వచ్చి చచ్చిపోయాడట. ఈ వార్త తెలియగానే 'హరి, హరీ' అనుకున్నారు కామేశంగారు.

ఆమె మేడలూ తోటలూ కామేశంగారిని ఆకర్షించలేదు. "తమ్ముడికి యెంతగతిపట్టింది!" అని విచారించేడు. ఇంత వికృతమైన మనిషితో జన్మంతా కాపురంచేయాలి! ఆమెకు కలిగే సంతానం యింకా యెంత వికృతంగా వుంటుందో. ఆమెకు ఆడపిల్లలు పుట్టవచ్చును. వారికి వివాహం చెయ్యటం సాధ్యమా?" ఈవిధంగా ఆలోచించేడు కామేశం. ఇంతకూ ఈమె వితంతువు! వంశం చెడింది.

ఇదొక పెళ్ళి, పవిత్రమైనది, ఈమె భార్య, జన్మంతా ఈమెతోనే కాపురం చేయాలి, వికారమైన సంతానం కలుగవచ్చును, వారికి వివాహాలు చేయగలమా? అని ఆలోచించేవాడెవడూ ఈ వివాహానికి అంగీకరించడు. అయితే చలంమట్టుకు అటువంటి వెర్రి ఆలోచనలుచేయడు. అతనికి కావలసింది డబ్బు. ఆ డబ్బుతో యే సుఖాన్నైనా కొనుక్కోగలడు. అతనికి కావలసింది అంతే!

చలం చాకచక్యంవల్ల ఆమెను పూర్తిగా వశపర్చుకున్నాడు. అతడేమిచెపితే దానికామె తక్షణం అంగీకరిస్తుంది.

కామేశంగారు భోజనంకూడా చేయకుండా వెంటనే వెళ్ళిపోయేరు. అన్నగారి అమాయకత్వానికి చలం నవ్వుకున్నాడు.

కామేశంగారు ఆఫీసుకు వెళ్లగానే పార్థసారధి కనపడి "మీ తమ్ముడెవరో లక్షాధికారిని పెళ్లిచేసుకున్నాడటకదూ! యెల్లాగైనా అదృష్టవంతుడు." అన్నాడు.

ఒకరోజున కామేశంగారు చిరిగిపోయిన ఒక పాతగొడుగు వేసుకొని సుస్తీగావున్న పాపని చంకనపెట్టుకుని ఆసుపత్రికి వెడుతున్నారు. రాత్రంతా బ్యాంకులో కర్రెంట్ యెకౌంట్ లెడ్జరు సరిచూస్తూ గడిపేరు. అతిచిరాకుగా నడుస్తున్నారు. ఎదురుగుండా చలం సరికొత్త ఫోర్డుకారు నడుపుకుంటూ వచ్చేడు. పెద్దదొరలాగ వున్నాడు. లోకసుందరిని మదనపల్లి శానటోరియంలో జేర్చేడట. ఆస్తికంతా తానే నిజమైన అధికారినని చెప్పేడు. అన్నగారికి వాగ్దానంచేసిన వెయ్యిరూపాయలు ఇచ్చివేసేడు. "డబ్బుకి యిబ్బంది పడకు. కావలిస్తే యింకా డబ్బిస్తాను. సుఖంగా బ్రతకటం నేర్చుకో." అని సలహాయిచ్చి వెళ్లిపోయేడు. కామేశంగారు గుడ్లు మిటకరించి చూసేరు. "ఓయి, వెర్రికామేశమా, చేజిక్కిన సుఖాల్ని యిప్పుడు కాదని వాయిదాలు వేసుకునే వాడిగతి ఇంతే" అని అంతరాత్మ యెక్కడి నుంచో సన్నగా చెప్పినట్లైంది. ★



★ మూక బధిరాంధ జీవితాలలో వెలుగుబాటలు ★

మానవుడికి సౌందర్య సౌష్ఠవము లయిన సర్వాంగాలు రమణీయకతను చేకూర్చితే, సకలావయవ సంపూర్ణత స్వశక్తితో జీవించే సామర్థ్యాన్ని కలిగిస్తుంది. మానవుడు ఇంద్రియజ్ఞానము తోనే భూమిమీద బ్రతుకగలుగుతున్నాడు.

మానవదేహములో అన్ని అవయవములూ ప్రధానమయినవే కాని వాటిలో కొన్ని అత్యంత ప్రధానమైనవి. కాలు లేకపోయినా చెయ్యి లేకపోయినా ఇతర వస్తుసహాయములో కృత్రిమావయవముల నమర్చుకొని జీవితావసరములను గడుపుకొనవచ్చు, జీవిత వికాసాన్ని సాధించవచ్చు; కాని - కన్ను లేకపోతే జీవితము అంధకారమయమయి పోతుంది. కంటిదృష్టే ఇతర ఇంద్రియాలపై అధికారము చేయజాలినది, కనుకనే 'సర్వేంద్రియాణాం నయనం ప్రధానమ్' అన్నారు.

అంధత్వము పుట్టుకతో రావచ్చు; తరువాత ప్రమాదాలవల్ల సంభవించవచ్చు; స్ఫోటకము సుఖవ్యాధులు మొదలైన జాడ్యములవల్ల కలుగవచ్చు. మొత్తముమీద చికిత్సలకు మీరిన గ్రుడ్డితనము దురదృష్టముగా పరిగణించబడ్డది.

ధన సౌకర్యముగల అంధుడికి జీవితములో అంగలోపమే గాని భుక్తిలోపము లేదు. అయినా ఆ జీవితము అంధకారమయమే. ఇక ధనహీనులకు భుక్తిలోపము వల్ల అంధత్వము ఒక జీవన విధానముగా ఏర్పడిపోయింది. ఈ కారణముచేత అంధత్వాన్ని కల్పించటము కూడా సంభవమయిపోయింది. అంధులను డబ్బు పెట్టికొని వాళ్ళనాధారము చేసుకొని బిచ్చమెత్తుకోవటము కూడా పరిపాటిగా మారిపోయింది.

ఇల్లిందల సరస్వతిదేవి

మూగవారికి చెవుడు సామాన్యముగా ఉండే తీరుతుంది. అంధులకంటె బధిరుల కొక విధముగా దైనందిన కృత్యాలలో కష్టము తక్కువ. కనుచూపు నాధారము చేసుకొని బధిరులు కూలిచేసుకొంటూ చేతి పనులు చేసుకొంటూ జీవించటానికి అవకాశాలున్నాయి. అంధుల కా అవకాశములు లేకపోగా ఎదురుగ జరుగుతున్న ప్రమాదాలను కూడా చూసే అవకాశము లేకపోవటముచేత వాటికి గురిఅయ్యే సంభవ మెక్కువ.

మూక బధిరాంధులకు అంగలోపమే గాని తెలివితేటలకు లోపము ఉండదు. సామాన్యులందరికంటె వాళ్ళకు తెలివి, చురుకుదనము జాగ్రత్త, మెలకువ, అధికముగా యిచ్చి, అంగలోపమువల్ల కలిగిన కొరతను దైవము తీరుస్తుంది. వీళ్ళ తెలివితేటలను శక్తిసామర్థ్యాలను రాణింపుకు తెచ్చి, వాళ్ళ జీవితాలను సార్థక మొనర్చే విధానము ఏదైనా ఉన్నదా? వాళ్ళ జీవితాలు ఇతరులకు భారమనిపించకుండా చేయటానికి ఏవైనా ఉపాయాలున్నాయా? మూక బధిరాంధుల సమస్య ఒక జాతికీ ఒక దేశానికీ సంబంధించినది కాదు. ఇది ప్రపంచ సమస్య.

ఫ్రాంసు దేశములో కూడా 1784 వరకు ఈ విషయములో కృషి జరుగలేదు. మూకాంధులు భిక్షాటనము చేస్తూ జీవించేవారు. కంటికి కనబడినప్పుడు 'అయ్యో! పాపము!' అనేవారేగాని వాళ్ళ అభివృద్ధిని గురించి ఏవిధముగా కృషి చేయవలసినదీ ఎవరికీ తోచలేదు. వాలెంటన్ హావే ఫ్రాంసు దేశీయుడే. అతడు మాత్రము వాళ్ళను చూసినప్పుడు కంటికి కడివెడు నీళ్లు కార్చి ఊరుకోకుండా భిక్షాటనము నుండి తప్పించే మార్గాలను అన్వేషించటానికి మొదలుపెట్టాడు. అంధులకు చేతితో తడుముకుంటూ నడవటము, వస్తువులను పట్టి చూడటము అలవాటు. ఈ అలవాటును పురస్కరించుకొని దీని సహాయముతో అంధు

లకు విద్య నేర్పటానికి అవకాశము ఉన్నదేమోనని రాత్రీ పగలూ ఆలోచించగా అతనికి ఒక ఆలోచన తట్టింది. అంధులకు స్పర్శజ్ఞానము ఎక్కువ కనుక అట్టమీద ఇనుపతీగెలతో గాని పురులతో గాని అక్షరాల నమూనా దారములో వాటిని కదలకుండా కుట్టినయినట్లైతే వాళ్లు చేతివ్రేళ్లతో తడుముకొంటూ నేర్చుకోవచ్చునని భావించాడు. ఈ విధానములో ప్రయోగాలనుచేసి ఫలితాలను చూపించాడు. అతని కృషివల్ల పారిస్ నగరములో అంధులకు విద్య నేర్పే మొదటి పాఠశాల స్థాపించబడింది.

పారిస్ నగరానికి సమీపములో 1809 సంవత్సరములో లూయీ బ్రెయిల్ జన్మించాడు. ఆతడు పుట్టంధుడు కాడు. నాలుగవ ఏట కన్ను పోవడము సంభవించింది. [illegible] పాఠశాలలో ప్రవేశించి సంగీతము గణితము నేర్చుకున్నాడు. ఆ తరువాత అతడు ఉపాధ్యాయుడుగా పనిచేశాడు. వాలెంటిన్ హోవే కనిపెట్టిన పద్ధతి అంధులకు వ్రాయటము చదవటము [illegible] బ్రెయిలు అంధులకు ప్రత్యేకముగా ఒక విశేషమయిన లిపిని కనిపెట్టాడు. ఇతడు 18[illegible]4 లో మరణించాడు. ఇతడు కనిపెట్టిన లిపినే పారిసు పాఠశాలలో ఉపయోగించారు. అందుకని దీనిని 'బ్రెయిల్ లిపి' అన్నారు.

బ్రెయిల్ లిపి [illegible] చుక్కలతో నిర్మింప [illegible] ఈ చుక్కలు ప్రత్యేక [illegible]. ఈ విధంగానే అంకెలు కూడా చుక్కలతో [illegible].

[illegible] అంగుళము వెడల్పుకలిగి సుమారు రెండు అంగుళాల పొడవుగల రెండు ఇత్తడి [illegible] (బ్రెయిల్ పలక) కదలటానికి వీలుగా [illegible] ఒక బదికి [illegible]. ఈ రెండు బద్దల మధ్య ఒక దళసరి కాగితము నమర్చి కదలకుండా ఒక చిన్న [illegible]తో బిగిస్తారు. [illegible] అంధుడు ఈ [illegible] ఉలిని పోలిన [illegible] అక్షరాలను అంకెలను కుడినుండి ఎడమకు వ్రాస్తాడు. వ్రాయటం [illegible] కాగితాన్ని వెనుకకు త్రిప్పి [illegible] తడుముతూ చదువగలుగుతాడు. వ్రాసిన ప్రతి అక్షరము [illegible] అక్షరాలు [illegible] గా ఉంటుంది. ఈ పద్ధతిలో అంధులకు విద్య నేర్పే పాఠశాలలు పాశ్చాత్యదేశాలలో అనేకము స్థాపించబడ్డాయి. అంధులు విద్యావంతులయి ఉద్యోగాలు చేయటానికి తగిన అర్హతను సంపాదించుకొన్నారు.


అంధులకు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 120 పాఠశాలలను స్థాపించారు. 8000 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. భారతదేశములో మొత్తము 32 పాఠశాలలు అంధులకొరకు స్థాపింపబడ్డాయి. 1212 మంది విద్యార్థులు ఉన్నారు. అమెరికాలో అంధుల జనాభా 1,00,000 అయితే మన దేశములో 2,000,000 మంది అంధులు వున్నారు. అమెరికాలో అంధులకు విద్య గరపే ఉపాధ్యాయులు 800 మంది ఉన్నారు. భారతదేశ మంతటికీ మొత్తము 100 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో వెయ్యిమంది కొక అంధుడు ఉంటే మన దేశములో 5 గురు ఉన్నారని ప్రభుత్వమువారు తేల్చిన లెక్కలనుబట్టి తెలుస్తున్నది. ఆ దేశాలలో సామాన్య విద్యార్థికి అయిన ఖర్చుకంటె అంధులకు విద్యా విషయికముగా పదింతలు ఖర్చని అంచనా వేయబడ్డది.

ఈ విధానములో స్థాపింపబడిన పాఠశాలలో హైదరాబాదులోని మూకాంధుల పాఠశాల ఒకటి. ఇది 1939 లో హైదరాబాదు ప్రభుత్వ విద్యాశాఖచే స్థాపింపబడ్డది. ఈ పాఠశాలలో రెండువిధములుగా బోధనా పద్ధతి జరుగుతున్నది. విద్యార్థులలో కొందరు అంధులు, మరికొందరు మూక బధిరులు.

ప్రతి తరగతిలోను బ్రెయిల్ లిపిలో అంధులకు విద్యాబోధ చేయగల ఉపాధ్యాయుడు ప్రత్యేకముగా నియమింపబడి ఉన్నాడు. బ్రెయిల్ లిపిలో ఉపాధ్యాయులచేత సిద్ధముచేయబడిన గ్రంథాలు గ్రంథాలయములో అమర్చబడి ఉన్నాయి. బైబుల్ గ్రంథము 30 సంపుటాలకు పైగా అనువాదము చేయబడ్డది. ఈ పాఠశాలలో ఉత్తీర్ణుడయిన విద్యార్థినే గ్రంథపాలకుడిగా నియమించారు. పూర్వ విద్యార్థి నొకనిని ఉపాధ్యాయుడిగా నియమించారు.

అంధులకు సంగీతము చేతిపనులే కాకుండా ఇతర పాఠశాలలలో అనుసరింప బడుతున్న సిలబస్ ననుసరించి బోధన జరుగుతున్నది.

అంధులకు వినే శక్తి అధికముగా ఉంటుంది. కాలిచప్పుడు ఎంత దూరమునుండైనా విని గ్రహింపగలరు. ఆ విధముగానే మూకబధిరులకు గ్రహింపు శక్తి అమితముగా ఉంటుంది. ఎదటి వ్యక్తి ఏమి మాట్లాడుతున్నదీ వినబడదు గాని పెదవుల కదలికనుబట్టి ఏ మాట మాట్లాడినదీ (*Lip reading*) గ్రహించగలరు. దీని నాధారము చేసుకొని కంటి చూపుతో విన



బ్రెయిల్ పద్ధతిని చదువుతున్న అంధ విద్యార్థులు.



మూక విద్యార్థులు పెదవుల కదలిక, హెడ్‌ఫోన్స్ ద్వారా విద్య నేరుస్తున్నారు.

మూక బధిరాంధ జీవితాలలో వెలుగుబాటలు

టను, అనుకరింపమనీ వాళ్లా డెటు మూక బధిరులకు నేర్పుతున్నారు.

ప్రతి విద్యార్థి చెవులకు హెడ్‌ఫోను తగిలించి, ఉపాధ్యాయుడు మైక్ సహాయముతో మూకబధిరులకు విద్యాబోధ చేస్తాడు. ఉపాధ్యాయుని పెదవుల కదలికను కంటితో చూస్తూ, హెడ్‌ఫోను సహాయముతో చెవిని పడుతున్న ధ్వనితరంగాలవల్ల ఆ విద్యార్థులు విద్యాభ్యాసము చేస్తారు. సంజ్ఞలవల్లకూడా తెలిసికొంటారు. ధ్వనితరంగాలు చెవిని పడగా పడగా బధిరులకు వినేశక్తి ఇనుమడిస్తుంది. మూకబధిరులు ప్రతి శబ్దాన్ని ఉచ్చరించటానికి ప్రయత్నిస్తారు. కాని ఇతరులకు సులభముగా బోధపడటము కష్టము.

ఈ పాఠశాలలో మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులు కొందరు విశ్వవిద్యాలయములో విద్యాభ్యాసము చేస్తున్నారు వారిలో ఒక విద్యార్థి ఎం. ఏ. చదువుతున్నాడు.

ఈ పాఠశాలలో విద్య ఉచితముగా నేర్పబడుతున్నది. దీని కనుబంధముగా ఒక హాస్టలు ఉన్నది. దానిలోకూడా విద్యార్థులకు ఉచితముగానే భోజనవసతి సౌకర్యములు చేయబడుతున్నాయి ఈ పాఠశాలలో కొంతమంది బాలికలుకూడా విద్యాభ్యాసము చేస్తున్నారు.

హైదరాబాదు రాష్ట్రములో మూకాంధులకొరకు కృషిసలిపే ఏకైకపాఠశాలలో, ఉచితముగా అన్నివసతులూ ప్రభుత్వముచే కల్పింపబడిన ఈ విద్యాసంస్థలో బాలబాలికల సంఖ్య చాలా తక్కువగా ఉన్నది. దీనికి కారణము 'విద్యార్జనకంటె భిక్షాటనమే మేలను' భావము కావచ్చు.

అమెరికాలో మూకబధిరాంధుల అభ్యుదయానికై పదునాలుగు రాష్ట్రాలలో ఉన్న 25 ముఖ్యపట్టణాలలో 80 సంస్థలు స్థాపింపబడి సజీవముగా నడుస్తున్నాయి. పాఠశాలలు విశ్వవిద్యాలయాలు పారిశ్రామిక కేంద్రాలు, మూకబధిరాంధులు సాగుబడి చేయటానికి ప్రత్యేకింపబడిన చేలు - వీటన్నిటిద్వారా కృషి జరుగుతున్నది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మూకబధిరాంధులు విద్య నేర్చి పారిశ్రామికముగా పాటుపడి దేశ సౌభాగ్యానికి ఉపయోగపడుతున్నారు.

మిస్సోరిలో అంధుడైన రైతు ఒక పిండి మర, 10 ఆవులు, 80 పందులు, 4 గుర్రాలతో జీవితము సాగిస్తున్నాడు. అతడి భార్యకూడా అంధురాలే. ఇద్దరూ కలిసి నెలకు 400 పౌండ్లను ఆర్జిస్తున్నారు. వీరిద్దరూ పట్టభద్రులు.

ఫ్లోరిడాలో అంధులకు చేపలను పట్టటము నేర్పుతారు. దానివల్ల వారానికి 60 పౌండ్లు సంపాదించటానికి వీలవుతుంది.

మిచిగన్‌లో మూక బధిరు డొకడు వ్యాపారము చేసి లక్షల నార్జించాడు. అతడి కర్మాగారములో 1000 మంది కూలీలలో నూటికి 90 మంది చెవిటివారు.

చాలామంది కనుచూపు లేని స్త్రీలు కుట్టుమిషనుల నుపయోగించి బట్టలను కుట్టుతున్నారు. బ్రెయిల్ లిపి ప్రెస్సులను పెట్టుకొని నెలకు కనీసము 200 పౌండ్లను ఆర్జించగలుగుతున్నారు. అనేకమంది అంధులు కర్మాగారాలలో సంయుక్తరాష్ట్రమంతటా పనిచేస్తున్నారు. బధిరులు మోటారు డ్రైవరులుగా నియమింపబడుతున్నారు; వారికి వారానికి 100 పౌండ్లు వేతనము.

న్యూయార్కులో అంధుడైన రేడియో ఇంజనీయరు దృష్టిగల అనేకమంది విద్యార్థులకు రేడియో ఇంజనీరింగులో శిక్షణ నిస్తున్నాడు. మూకబధిరాంధుడైన ఉన్నత పాఠశాల విద్యార్థి కోళ్ళను పెంచి సస్య వర్తకము చేస్తున్నాడు. అతడి వార్షికాదాయము 200 పౌండ్లు.

ఫెడరలు గవర్నమెంటు ప్రధానోద్యోగి అంధుడు. న్యాయశాస్త్రములో ఉత్తీర్ణుడయిన తరువాత అంధులకొరకు సాంఘిక సేవను ప్రారంభించాడు. 40000 మైళ్ళు అతడు ఒంటరిగా ప్రయాణముచేస్తూ, అంధులుకూడా విద్య నేర్వగలరని, ఉద్యోగాలు చేయగలరని ప్రచారము చేశాడు. సుశిక్షితులైన అంధులను తన కార్యాగారములో నియమించి, అత్యల్పకాలములో 10 లక్షల విలువగల సరుకును ఉత్పత్తి చేయించి వాళ్ళ శక్తిసామర్థ్యాలను లోకానికి చాటాడు. ప్రస్తుతము అంధులు ఏ శాఖలోగాని ఉద్యోగాలు చేయటానికి [illegible] అంతేకాక

అంధురాలు [illegible] శ్రీమతి [illegible] ఒక [illegible] వ్రాసింది. ఆమె అంధుల పాఠశాలలో ఉపాధ్యాయిని; క్యాలిఫోర్నియా గ్రంథాలయానికి [illegible] అభ్యర్థించారు. [illegible] కూడా [illegible]. ఈ గ్రంథము [illegible] అంధులకు వారి సన్నిహితులకొరకు ప్రత్యేకముగా ఉద్దేశించి వ్రాయబడిన [illegible] శ్రీమతి జూలియట్ బెంటు పుట్టు అంధురాలు కాదు. [illegible] దృష్టిలోపము కలిగినట్లయితే దానికి అలవాటుపడటము చాలా కష్టము. ఆమె తన జీవితాన్ని సార్థకపరచుకోవటమే కాకుండా అనేక అంధ జీవితాలకు మార్గదర్శి అయినది. ఆమె ప్రస్తుతము చీకటి వెలుగులకు వ్యత్యాసము మాత్రము తెలిసికోనగలదు. కళాశాల విద్యను ముగించటానికి ఆమెకు విద్యార్థి వేతనాలు సహాకరించాయి. స్క్రిప్స్ కళాశాలావరణములో క్రొత్తగా వచ్చినవారికి మార్గము చూపుతూ, చిన్న చిన్న పనులు కుదిరితే చేస్తూ, పళ్లె మేజోళ్లు [illegible] అమ్ముతూ డబ్బు సంపాదించేది. కళాశాలలో పట్టము పుచ్చుకొన్న తరువాత క్యాలిఫోర్నియా [illegible] రెండు సంవత్సరాలు [illegible] ధించిన [illegible] పొందింది. అక్కడ అంధుల అభ్యుదయముకొరకు కృషి చేయ నారంభించింది. క్యాలిఫోర్నియా [illegible] బ్రెయిలుపఠన అంధులకు ఉపాధ్యాయినిగా పనిచేసింది. ఆమె చాలా చురుకైనది. సామాజిక పౌరసంబంధాలలో చక్కగా వ్యవహరించ గలిగిన సరళస్వభావ ఆమె. చలనచిత్రాలను [illegible] మానసి [illegible] దించగలదు; [illegible] ఆటలను [illegible] గులో ఆమె [illegible] సంపాదించింది.

ఆ ప్రాంతాలలో ఆమె గొప్ప ఉపన్యాసకురాలిగా గౌరవమూ మర్యాదా సంపాదించుకొన్నది. యూనివర్సల్ స్టుడియోస్ వారు ఆమెను ఏడువారాలపాటు టెక్నికల్ సలహాదారురాలిగా నియమించుకొన్నారు. ఆ హోదాలోనే జేన్ డార్క్ లెల్‌లో కూడా ఆమె పనిచేసింది.

ఆమె వ్రాసిన గ్రంథములో అంగజీవితానికి అలవాటు పడవలసిన మనస్తత్వాన్ని గురించి వ్రాయలేదు. దైనందిన జీవితములో అంధులకు రాగల ఇబ్బందులు, వాటి నివారణోపాయములను గురించీ వివరించింది. అంధులకు ఆమె పుస్తకము చాలా ఉపయోగకరముగా ఉంటుందనటములో సందేహము లేదు. ఆ గ్రంథానికి బిర్రాల్డు లాలెన్‌ఫెల్డు పి. హెచ్. డి. గారు పీఠిక వ్రాశారు.

"నాకు పదమూడవ ఏట దృష్టిలోపము కలిగింది. అప్పటినుండీ అంధులు ఒంటరిగా జీవించటానికి అనువైన సాధనలను అన్వేషించటానికి పూనుకొన్నాను. నాకిటువంటి సూచనలు లభించినట్లయితే ఎంత లాభకరముగా ఉండేదో - నేనెంత పైకి రాగలిగి ఉండేదాననో - నేనిప్పుడు గ్రహింపగలుగుతున్నాను. తెలియనివారు అంధత్వమొక గొప్ప విపత్తుగా భావిస్తారు. తగిన సాధనలులేక అంధులూ వారికి సంబంధించినవారూ నిరుత్సాహపడి నిస్పృహ చెందుతారు. సామాజిక వ్యవహారాలకు తగిన అవకాశాలు లేకపోయినప్పటికీ, పరిమితిగల అవకాశములలో వారి ఆలోచనలు, వ్యవహార జ్ఞానము, మెలకువ, సభ్యత మొదలైనవి పెంపొందించుకొనవచ్చు. అప్పుడు దృష్టిలోపము ఒక చిన్న విషయముగా తోచకమానదు" అని ఉపోద్ఘాతములో ఆమె వ్రాసింది

వస్త్రధారణము, అలంకరణము, బిడ్డల శిక్షణ, పెంపకము, తోటపని, జాబులు వ్రాయుట, సంఘసేవ చేయుటలో అంధులు మెలగవలసిన క్రమము ఆ గ్రంథములో వివరముగా వ్రాసింది.

అమెరికా దేశములో అంధులు టెలిఫోను ద్వారా వార్తలను సేకరించి వ్యాపారము చేస్తారు. అంధులు పదిమందిలో వ్యాపార రీత్యా మెలగవలసి వచ్చినప్పుడు సౌకర్యముకొరకు బ్రెయిలు అక్షరాలుగల రబ్బరు గ్లవును చేతికి తొడిగికొని ఉన్నట్లయితే ఇతరులు వాటి సహాయముతో వ్యవహరించటానికి వీలుగా ఉంటుంది.


బ్రెయిలు అక్షరాలుగల అట్టను మెడలో ధరించినందువల్ల కూడా సౌకర్యముగా ఉంటుంది. చెవిటివారు హెడ్‌ఫోను తలకమర్చుకోవటమే కాకుండ ఒక పలకా బలపము తమవెంట సదా ఉంచుకోవటము ఉపయోగకరము.

బధిరాంధులు ఎల్లప్పుడు బ్రెయిల్ కమ్యూనికేటరును దగ్గర ఉంచుకోవటము మంచిది. అది ఒక టైపురైటరు వంటిది. దీనికి ఒక తాళు, దాని చివర బ్రెయిలు అక్షరాలుగల చిన్న పెట్టె సంధించబడి ఉంటుంది. బధిరాంధునితో మాట్లాడ దలచుకొన్నవారు ఒక అక్షరాన్ని టైపురైటరులో నొక్కగానే దానికి సంబంధించిన పెట్టెలో ఉన్న అక్షరము పైకిలేస్తుంది. దానిని అంధుడైన చెవిటివ్యక్తి వేలితో తడిమి తెలిసికొనగలుగుతాడు.

చెవిటివాళ్లకు గుడ్డితనము కూడా ఉన్నట్లయితే తమ భావాలను వ్యక్తము చేయట మొక సమస్యగా ఉంటుంది. పరస్పరము భావాలను వ్యక్తపరచుకొనుటలో సౌలభ్యాన్ని కలిగించే కొన్ని ఉపాయాలను శ్రీమతి జులియట్ బింటు సూచించింది. 'నేను మూక బధిరాంధుడను. నాతో ప్రసంగించే మార్గాలు ఇవి' అని వ్రాయబడిన కార్డులను దగ్గరపెట్టుకొంటె సులువుగా ఉంటుంది. కొందరు తమ విషయాలన్నిటినీ చక్కగా తెలిసికొన్న వ్యక్తిని వెంటపెట్టుకొని వెళ్లుతూ ఉంటారు. దీనివల్ల ఇతరులకూ అంగలోపము కలవారికి కూడా సులభముగా వ్యవహారము నడచిపోతుంది.

ఇదిగాక మూక బధిరాంధులతో మర్యాదగా గౌరవముతో సభ్యతగా మెలగటము ఇతరులు నేర్చుకొనవలసినవాటిలో మొదటిది. తమకా లోపము ఉన్నది కనుక ఇత

(34 వ పేజీ చూడుడు)



రాగజ్యోత్స్న



వనితాలోకం:

సంగీత ప్రాశస్త్యం

సంగీతానికి ఇప్పుడు వెనుకటికన్న ప్రాముఖ్యత వచ్చిందనడానికి సందేహం లేదు. లలితకళ లన్నిటిలోకి సంగీతమే, అనగా గానము, వాద్యము, నృత్యము, ఇవే ముఖ్యమైనవి. కాని ఇప్పటికీ సంగీతాన్ని చులకనగా తూలనాడే వాళ్ళూ, అది వేశ్యలకే చెందునుగాని గృహిణులకు పనికిరాదనేవాళ్ళూ అక్కడక్కడ లేకపోలేదు – కాని సంగీతంలోగల స్వారస్యం, రుచి, దానిలోగల కొన్ని అద్భుతసుగుణాలూ తెలుసుకోగల ఏ మానవుడూ అట్లా అనజాలడు.

అనేకమంది సంగీతాభిరుచి కలవారు కూడ ఆ విద్య నేర్పించే ఉపాధ్యాయునికి తగినంత వేతన మివ్వలేక తమ బిడ్డలకు ఈ సద్విద్య నివ్వజాలకున్నారు. ఈమధ్య కొన్ని స్కూళ్ళలోనూ, అనేక సంస్థలలోనూ సులభంగానూ, అందరికీ అందుబాటులో ఈ విద్య లభింపగల అవకాశాలిచ్చి ఆ లోటు తీరుస్తున్నారు.

ప్రతి ఇంట, ప్రతి బడిలోనూ, బాలబాలిక లందరూ, ఈ అమోఘమైన విద్య నభ్యసించి తీరవలెను. చిరకాలమునుండీ, వంశ పారంపర్యం వస్తున్న ఈ సంగీత విద్య, దేశ దేశాలలోనూ, అభ్యసింపబడి, ఈ కళలోగల విశిష్టత, ఘనత, ఆనందము అందరు తెల్సుకోగల్గుతున్నారు. సంగీతము సమస్త దేశాలనూ ఒక్కటిగా చేర్చగల ఆనందదాయకమగు "ఏకభాష" యని చెప్పవచ్చును. సంగీతాన్ని గురించి తెల్పే ఇతిహాసమే, ప్రతి విద్యార్థికినీ, లయింపగల ఆసక్తి కల్గజేసి, ఇంకా ఈ విద్యలోని మహాంశములను తెలుసుకొనవలెననే, కుతూహలము, ఆసక్తి, పెంచుతుంది.

గానవాద్యములందు గల హాయి, మనోరంజన మరి దేనియందూ లేదు. మానవులకే గాక కొన్ని జంతువులలో కూడా గానమును విని ఆనందించగల శక్తి ఉందని స్పష్టపడుతోంది. ముఖ్యంగా సంగీతాన్ని విని, పాములు, ఏనుగులు, పొందే ఆనందం విచిత్రం. నాగస్వరం వినడంతోనే, ఏరీతిగా పాము తన పడగవిప్పి ఇటు అటూ ఆడిస్తూ శ్రావ్యంగా వింటుందో అందరికి తెలిసినవిషయమే గదా! ఏనుగుకూడా అట్లే పాట చెవి సోకినంతనే, తన కర్ణములను ఇటూ-అటూ విసరుతూ ఆనందంతో, తల ఊగిస్తుందట!

ఈక్రింద ఉదహరించబడ్డ శ్లోకంవల్ల సంగీతము రానివారు, అథమం దాన్ని విని ఆనందించనైనా లేనివారు పశువులకన్నా హీనులని స్పష్టపడుతుంది.

శ్లో॥ సాహిత్య సంగీత కళావిహీనా
సాక్షాత్ పశుఃపుచ్ఛవిషాణహీనా
తృణం నఖాదన్నపి జీవమానా
తద్భాగధేయం పరమం పశూనాం॥

ఇంగ్లీషు కవిశ్రేష్ఠుడైన షేక్స్పియర్ మహాకవికూడా ఈక్రిందివిధంగా చెప్పాడు:

"The man that hath no music in himself
Nor is moved with concord of sweet sounds
Is fit for treasons, stratagems and spoils
The motions of his spirit are dull as night
And his affections are dark as erebus
Let no such man be trusted."

[illegible]

సంగీతము నభ్యసించడమువల్ల కంఠమాధుర్యము, చతురత వృద్ధిపొందును. క్రొత్త క్రొత్త భావాలు ఉత్పన్నమై, మన అంతరంగంలో దాగిఉన్న - మనకు తెలియని నూతనశక్తిని కనబరుస్తుంది. ఆవేశాలను రెచ్చగొట్టే శక్తి సంగీతకళలో నున్నంత మరి యే ఇతర కళలోనూ కానరాదు. దుఃఖమునందు, సుఖమునందూ కూడ, మనస్సును మరపించునట్లు, రంజింపచేయునట్లూ, చేయగల విశేషశక్తి సంగీతానికే గలదు.

పాశ్చాత్య దేశాలలోకూడ, - నాగరికతను స్పష్టపరిచే ఈ విద్యాశిక్షణకోసం, కళాభిమానులు అనేక సంస్థలను పెట్టి, లెక్కలేని ధనాన్ని వెచ్చించి, చేసినపనులు ఊరికేకాదు. ఈ విద్య నభ్యసించటంవల్ల పొందే మేలు తెల్సుకొనియే ఇట్టివి స్థాపించారు.

ఎంతో కష్టపడి పనిచేసి, వచ్చిన మనిషికి గానము ఎంత హాయి, విశ్రాంతి చేకూరుస్తుంది! అమిత దుఃఖములో మునిగి ఏ మార్గమూ తోచకున్న దీనులకు సంగీతము ఎంత ఉపశాంతి నిస్తుంది! ఒక్కొక్క సమయంలో, వారంతట వారే స్వయముగా, భక్తిమార్గముగా గాని వారి భావ పరంపరలకు అనుకూలంగా గాని, పాడుకుంటూ ఉంటే కలిగే మనశ్శాంతి - వెయ్యిమంది వచ్చి ఓదార్చినాకూడా చేకూరదు.

రేడియోలు వచ్చినతర్వాత చాలా మట్టుకు ఆవిసుగు, ఏకస్వనము (*monotony*) తగ్గింది. కాని ఎక్కువగా పనికిరాని సినీమా పాటలువచ్చి, సంగీతంలో ఉండే సారాన్నంతటినీ పాడుచేసి, ప్రజలలో ఒకవిధమైన అగౌరవ చిహ్నాలను ప్రజ్వలింపచేయడం చింతించవలసిన విషయం. ఈ చౌకబారు సినీమాపాటలు తెచ్చే కీడు - సంఘాభ్యుదయానికి హాని అని తెల్సుకొని గవర్నమెంటు అధికారులు, పెద్దలు, అందులోకూడా చాలా మార్పులు తేవడానికి కృషి చేయడం సంతోషదాయకం.

కవిశేఖరులైన తులసీదాస్, జయదేవులు సూర్ దాస్, సారంగదేవ్, మీరాబాయి, క్షేత్రయ్య, త్యాగయ్య, పురందర్ విఠల్, ఇత్యాది మహామహులు రచించి, మనకు అందజేసిన అమూల్య రచనలను ప్రతివారు ఇంటింటా సాధకములో పెట్టి, చక్కగా పాడుకొని, ఆ కృతిలోగల ఆనందాన్ని పొందటమే గాక, ఆ మధురగీతములలో గల భావాలను బాగుగా తెలిసికొన్నట్లయితే జ్ఞానము గుణశీలములు చక్కగా పెంపొందగలవు. సంగీతము పఠించినవారికి ఇతర విద్యలు అబ్బవని తల్చుట వట్టి మౌఢ్యము. గొప్ప ప్రఖ్యాతిగన్న గణిత శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఐన్స్టీన్ అంత గొప్పగానూ సరిసమానముగా తన ఫిడేలు (*Violin*) వాయిద్యంలో కూడా ఆరితేరిన వాడని చాలామందికి తెల్సిన విషయమే. ఫ్రెంచి రచయిత రోమె రోలా తన పియానో వాయిద్యంతో అవలీలగా అందరినీ ఆకర్షించగలవాడన్న విషయంకూడా అందరికీ తెలిసినదే. పోలెండు దేశానికి ముఖ్యమంత్రిగా ఉండిన *Poland Paderewski* అనే అతను ఎంత నేర్పుతో, మధురంగా పియానో వాయించేవాడో, సంగీతాభిరుచి గల ప్రతివారూ గ్రంథాల్లోనైనా చదివే ఉంటారు. ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు, మంత్రులు, మహారాజులు, ఉద్యోగులు, అనేకులు స్వయముగా పాడుచుండిరని, వాయిద్యములలో నిపుణులని తెలిసికొనుట ఆశ్చర్యకరంగానే ఉన్నది!

అక్బరు చక్రవర్తి సంగీతముపట్ల చూపిన విశేషప్రేమ, ప్రోత్సాహము, దేశచరిత్ర చదివిన ప్రతి విద్యార్థికిని తెలిసినదే. కాబట్టి సంగీతం వట్టి పనికిరానివాళ్ళు నేర్చుకొంటారనేది, ఈ విద్య నేర్చినవారు ఇతరత్రా పైకి రారని అనుకోడం, శుద్ధ మూర్ఖం.

సంగీతానికి మతభేదములతో పనిలేదు. ఏ విధమైన ఆక్షేపణలు ఉంచనక్కర లేదు. ధ్యానము నిల్పి పాట పాడుకొనువారికి, సాక్షాత్ విశ్వరూప దర్శనము లభించినట్లే ఉండుననుటలో ఏమియూ అతిశయోక్తి లేదు. సంగీతములో స్వర్గతుల్యమగు ఆనందము కలదు.

శ్రీ నారదమహాముని చెప్పియున్న ఈ క్రింది పంక్తులవల్ల ఇది స్పష్టము కాగలదు.

శ్లో॥ నహం వసామి వైకుంఠే
నయోగి హృదయే రవౌ
మద్భక్తా యత్ర గాయంతి
తత్ర తిష్ఠామి నారదా॥

కాబట్టి సంగీతము త్రోసివేయదగ్గ విద్య కాదు. దానిలోగల గుణాలు, సామర్థ్యము, ప్రతిభ, మరి ఎందులోనూ కానరావు.

ఇది అంత సులభముగా అభ్యసింపగల్గే విద్య కాదు. ఇందులో విశేషజ్ఞానం సంపాదించాలంటే, గొప్పకృషి, పరిశ్రమ అవసరం. స్వతః అందులో రుచి ఉండిన మరీ సులభము. ఈ విద్యాశిక్షణ పొందడం దుర్లభమని, నిస్పృహ చెందనక్కరలేదు. మనిషి తల్చుకుంటే సాధించలేని విద్య లేదు. సంగీతమనేది ఈ జీవితంలో ఇంకా అనేక అంతస్థులలో, ధర్మములలో, వృత్తులలోనూ, అనుకూల పడగల విద్య. సంగీత శిక్షణవల్ల ఊపిరితిత్తులకు బలము నిచ్చి, ఆయువు పెంపొందునేగాని క్షీణింపజేయు ననుకొనుట వెర్రి.

"మా అమ్మాయికి పాటపాడితే ఆయాసం వస్తోంది" అనేవారు వట్టి అమాయకులు. పాడినకొద్దీ అలవాటుపడి, ఆయాసమే తెలియక, ఆనందం, హాయిలో మునిచి, మైమరుస్తుంది. ప్రతి బాలుడూ, బాలికా కూడా తప్పకుండా ఈవిద్య నభ్యసించి, దీనిలోగల విశేష మహాత్మ్యాన్ని తెల్సుకొని, సంగీతసుధను గ్రోలగల్గాలి.

శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ గారి ధర్మమా అని, అనేక సంస్థలు, అనేక స్కూళ్ళు, వెలసినవి. ఆమె మహిళాభివృద్ధికి, శిశురక్షణకి చేయుచున్న పనులు - శ్లాఘనీయం. ఆంధ్ర మహిళాసంఘాలలో సంగీత తరగతులు కూడా పెట్టించి, అనేకమంది బాలికలకు సులువుగా సంగీతవిద్య కూడా అభ్యసింపగల్గే అవకాశాలు, సౌకర్యాలు, ఏర్పరిచి బాగుపరుస్తున్నారు. కాని ఇవి చాలవు. ఇటువంటివి, ఊరూర, పట్టణాల్లో, పల్లెల్లో అన్నిచోట్ల పెట్టించి, బాలికలకు మాత్రమే గాక, బాలురకు కూడ వినియోగపడేటట్లు వారి చదువులకు భంగము రాకుండునట్లు, వారానికి మూడు పర్యాయములైనా, సాయంకాలమో, లేక ఇతర సమయాల్లోనో, ఈ సంగీత శిక్షణ ప్రాప్తి పొందగలిగేటట్లు చేయించాలి.

పెద్దపెద్ద 'ఫీజు'లిచ్చి అంతా మాస్టర్లను పెట్టుకోలేరు కాబట్టి, త్వరలోనే, అటు·

వనితాలోకం :

కాసుల పేరు

బాబూరావుగారి యిద్దరు ఆడపిల్లల్లోనూ లత పెద్దది; చురుకైనది. ఇంటిపనుల్లో ఆమే తల్లికి యెక్కువ సాయపడుతూ వుండేది. పెళ్లి అయితే యీ పిల్ల సంసారాన్ని చక్కగా దిద్దుకోగలదనుకునేవారు అందరు. ఇద్దరికీ యేదో తగుమాత్రం చదువు చెప్పించారు. లత అప్పుడే యీడేరింది. సంబంధాలు వస్తున్నవి, పోతున్నవి కాని యింకా యేదీ నిశ్చయం కాలేదు.

బాబూరావు యిదివరలో వర్తకంలో అందెవేసిన చెయ్యి. కాని నాలుగేళ్ళ క్రితం అనుకోకుండా వేరుశెనగ ధర తగ్గగానే వ్యాపారంలో చితికిపోయినాడు. ఇప్పుడు వాస్తవంగా డబ్బుకు యిబ్బందిగానే వుంది. కాని, సంసారంలో యేది లేకుంటే నడుస్తుంది? అలాగే డబ్బు లేదని యెంతకాలం ఆడపిల్లకి పెళ్లి చెయ్యకుండా యింట్లో వుంచుతాడు? తండ్రి పూరుకుంటే ఇరుగూ పొరుగూ వూరుకోనిస్తారా? ఒకరోజున వొంటరిగా కూర్చున్న బాబూరావును మంగమ్మ ప్రశ్నించింది.

"ఏమండీ! ఎదిగిన పిల్లని యింకా యెంతకాలం అలా వుంచుతారమ్మా పెళ్లి చెయ్యకుండా?" అని పొరుగున లక్ష్మమ్మగారు అడిగింది. రోజూ యీ బాధ పడలేకుండా వున్నాను."

"ఆమెకేం పట్టింది మన యింటి సంగతి?"

"అయ్యో! ఇరుగు పొరుగుకే పట్టుతుంది. కొంత లోపం కనిపిస్తే దుయ్యబట్టుతుంటారు. అందుకే, మన అన్నం మనం తింటున్నా ఇరుగూ పొరుక్కీ వెరవాలన్నారు. మొన్న పిల్లని చూచి వెళ్లినవాళ్ళేమన్నారు?"

వారు మాఘమాసానికి తొందరలేమని కబురు చేశారు. కాని, కట్నం రెండువేలు ఇస్తేనే గాని వారికి యిష్టం లేదని యితరత్రా విన్నాం.

"అయితే నిడదవోలు సంబంధమే బాగుందనుకుంటాను. మనం యిస్తామన్న మాటపదహార్లకే ఒప్పుకుంటామన్నారు గదా! అదిగాక మనం అడక్కుండానే ఇరవై తులాల బంగారం పెడ్తామన్నారు."

"కాని కుఱ్ఱవాడు యెక్కువగా చదువుకోలేదని చూస్తున్నా."

"సరే. బియ్యేలు యమ్మేలు చదివితే వేలు కావాలంటారు. మన మొక్కడ్నించి తెస్తాం?"

కె. జి. మూర్తి

"నీ యిష్టం. ఆ సంబంధం సెటిలు చేస్తామంటే చేసేస్తాను."

"చెయ్యండి. కుఱ్ఱవాడుకూడా అట్టే చెడ్డవాడు కాడు. ఈడుజోడుగా వుంటుంది"

"సరే రాత్రిబండికే యీ సంబంధం తెమ్పించండి. రేపుదయాన్నే రేవేవారికి కబురు చేస్తా."

2

పెళ్ళి సలక్షణంగా జరిగిపోయింది. ఆడబడుచు కట్నందగ్గిర మాత్రం చిన్న పేచీ వచ్చింది. అటు పెద్దమనుష్యులూ యిటు పెద్దమనుష్యులూ కలిసి అటూ తీర్చారు. పాతికరూపాయల్తో ఆడబడుచు ఒప్పించారు. దీంతో అదిచే అక్కడను అసంతృప్తి వహించింది. పెద్దపిల్లే కాబట్టి ఖర్చుల్లో ఖర్చు కలిసిపోతుందని సలహా యిచ్చింది. పిల్లతరఫు వాళ్లు మొగతరఫు స్థితిలో వున్నా వారికి ఆ అలోచన బాగా నేర్పుంది. సరే అంటే సరే అనుకుని కార్యంకూడా చేసేశారు. కాపురానికి పిల్లని తీసుకువెళ్తామని తెలియజేశారు వారు. మంగమ్మ వెంటనే ఒప్పుకోలేదు. అభిప్రాయం తెలియనిదాన్ని అప్పుడే పంపుతానా అంది. బాబూరావుకిమాత్రం ఆమె ధోరణి అట్టే నచ్చలేదు. ముద్దు వచ్చినప్పుడే చంకకు యెక్కాలన్న పద్ధతిలో మనిషి అసలు ఆయన. భార్యను యెలాగో ఒప్పించాడు. వాళ్లు వచ్చినప్పుడు మనం కాదనరాదని భార్యకు బోధించాడు. సెలవులో జాల్లో మళ్ళీ కూతుర్ని అల్లుణ్ణీ తీసుకువచ్చి పెళ్లాన్ని వుంచుకుంటాం అన్నాడు.

మంగమ్మ వూరుకుంది. లతని కూడా పలకరించి మాస్తే తల్లినివిడిచి వెళ్లాలని కళ్లనీళ్లు పెట్టిందికాని ఉండిపోతాను అని మాత్రం అనలేదు. సరేనని లతతో చెల్లెలు పుష్పనికూడా తోడుగా పంపించడానికి మంగమ్మ ఒప్పుకుంది.

3

లత అత్తవారింట్లో తలలో నాలుకలా మెలగుతోంది. భర్తకు చదువు యెక్కువ లేకపోయినా భార్య అంటే అభిమానం వున్నదని ఆమెకు నమ్మకం కలిగింది. రాఘవరావుకుకూడా భార్యమీద మొదటినుంచీ మంచి అభిప్రాయమే యేర్పడింది. తాను మనస్సులో అనుకున్నది ఆమెకు యెట్లా తెలిసేదో వెంటనే అట్లా జరిగేది. అత్తింటి కోడలు కాబట్టి కొంత అదుపు ఆజ్ఞల్లో ఉండవలసి వచ్చినా అందు కేమీ మనస్సులో నొచ్చుకున్నట్లు కనపడేది కాదు లత. అందువల్ల అత్తాకోడళ్లల్లోకూడా సఖ్యతే కనుపిస్తూవుండేది యిరుగు పొరుగు వారికి. అసలు యీ రమణమ్మదగ్గర ఆ కోడలు యెలా వుంటుందో అనుకునేవారు అందరూను. కాని యింట్లో మాట బైటికి రాకుండా సంచరిస్తోంది లత. "మామంచి కోడల్ని తెచ్చావు రమణమ్మా!" అనడం మొదలు పెట్టారు అమ్మలక్కలంతా. లతకు మామగారంటే భక్తి. మామగారికి కోడలంటే అభిమానం.

చూస్తూ చూస్తూ వుండగానే రెండు నెలలు తిరిగివచ్చాయి. ఈలోగా రెండు వుత్తరాలు వచ్చాయి బాబూరావుగారివద్ద నుంచి. అమ్మాయిని యెప్పుడూ వదలివుండలేదని తల్లి అంటోందని, కూతుర్ని అల్లుడిని ఒకమారు పంపవలసిందని, లేకపోతే తానే బయలుదేరి రావలసివస్తుందని ఆయన వ్రాశాడు వియ్యంకుడికి. జవాబు రాకపోతే రెండో వుత్తరం రాఘవరావుకే వ్రాశాడు. కాని రమణమ్మకుమాత్రం యీ పద్ధతి నచ్చలేదు. ఆయన యింటికి పెద్ద వుండగా అబ్బాయికి వ్రాయడమేమిటి అని ఆమె అభిప్రాయం.

ఈసారికూడా జవాబు లేకపోయేసరికి లత తండ్రే బయలుదేరివచ్చాడు. ఇక యేమనడానికి వీలు లేక పిల్లని అలాగే పంపిస్తామంది రమణమ్మ. కాని "పిల్లవాడు మాత్రం యిప్పుడు రావడానికి వీలులేదు, కోతల సమయం" అని అడ్డు పెట్టింది. ఎంత బ్రతిమాలినా లాభంలేకపోయింది. రాఘవరావు తల్లిమాట కాదనలేడు, బాబూరావు తన పిల్లల్నిద్దర్నీ వెంటబెట్టుకుని బయల్దేరాడు.

4

లత యింట్లో కాలు పెట్టగానే మంగమ్మ

సంగీత ప్రాశస్త్యము

కంటే సంగీత శిక్షణాలయములు, ఊరూరా స్థాపింపబడగలవని, ఇప్పుడుగల ఈ లోటు త్వరలో నేపోవు, అందరి అందుబాటులోకీ ఈ సంగీతవిద్య వచ్చి, ప్రజలలో సంగీతకళకు తగిన మన్నన, అభిరుచి, లభించగలవని ఆశిస్తున్నాను. సంగీత శిక్షణ పొందియున్న ప్రతివారూ తను గానవిద్యను తీరికసమయాల్లో, బాలబాలికలకు అందజేయుటకు ముందుకు రావలెను. సంగీతం సమాజ జీవితానికి చక్కని వికాసము చేకూర్చగలదు. ★

పొంగిపోయింది. అమాంతం కూతుర్ని కౌగిలించుకుని కన్నీరు కార్చింది. లత కూడా అప్రయత్నంగా ఏడ్చింది. కూతుర్ని మొదటిసారి అత్తవారింటికి [illegible] మంగమ్మకు. [illegible] కలిగిన చింత కూడాను. అప్పుడే అనేక ఆలోచనలు ఆమె మనోవీధిలో [illegible]. అప్పుడే కూతురు కనుమరుగై [illegible] నట్లు ఆమె భావించింది. [illegible] అనిపించింది.

తర్వాత యిద్దరూ కన్నీరు తుడుచుకుని మాటల్లో పడ్డారు. లత పెళ్ళిపత్రిక తర్వాత యేమేమి జరిగిందీ, పిల్లనిద్దరూ [illegible] ఆయన్ని [illegible] [illegible] అడిగింది మంగమ్మ. [illegible]

[illegible] మాటలు [illegible]. ఆమాటలు [illegible] మారినా మంగమ్మ మాత్రం మాటలు [illegible] లేదు, ఒక [illegible].

అక్కడి మాటలు చాలా [illegible] [illegible] [illegible]

5

అల్లాయి వచ్చి [illegible] [illegible] [illegible]

పంపిస్తే [illegible] [illegible]

[illegible] "[illegible]?" అని అడిగింది లత. [illegible]

[illegible]

వచ్చింది. వీధిలో అరుగుమీద కూర్చుని వున్న భర్తతో, "ఏమండీ, మరా [illegible] వున్నారేం!" అంది మంగమ్మ. "[illegible]! [illegible]!" అన్నాడు బాబూరావు. మంగమ్మ లోపలికి వెళ్ళిపోయింది. కాని భర్త తనవద్ద యేదో మభ్య పెడుతున్నట్లు తోచింది మంగమ్మకి.

అనుకోకుండానే సాయంత్రం బండికి రాఘవరావు వచ్చాడు. లతకు యెక్కడలేని సంతోషం వచ్చింది. "అమ్మా! ఆయన వచ్చారు!" అని చెప్పింది అమ్మతో. మంగమ్మ అల్లుడికి కాళ్ళు కడుక్కోడానికి నీళ్ళిచ్చి, "ఏం నాయనా! అంతా క్షేమమేనా?" అని అడిగింది. మామగారు వచ్చి అదే ప్రశ్న. "అంతా క్షేమమే. ఈమధ్య అమ్మకు [illegible] చేసింది. ఇప్పుడు [illegible]. కాని [illegible] [illegible]," అన్నాడు రాఘవరావు.

"[illegible] [illegible]" అన్నది మంగమ్మ. లత ఆ ప్రక్కనే [illegible]. "[illegible]. లేవండి [illegible]," అని [illegible] లోపలికి వెళ్ళిపోయింది మంగమ్మ.

[illegible] "రేపు సాయంత్రమే ప్రయాణము" అన్నాడు రాఘవరావు. [illegible] "[illegible]." అన్నాడు. [illegible]

[illegible] మంగమ్మ [illegible]!

"ఏమండీ! [illegible] ప్రయాణమట!"

"[illegible]!"

"[illegible] ఉన్నాడా మరి?"

"............"

"[illegible]?"

"[illegible] భార్య [illegible] వుంటాడు."

"[illegible]" అంది మంగమ్మ, [illegible].

6

లత [illegible] ప్రవర్తించింది. [illegible] పలకరించింది. తర్వాత ఒక్కసారి నగలవేపు చూచింది. [illegible] కనపడలేదు. [illegible] కాసులపేరు [illegible] పెట్టిందేమో [illegible]. "[illegible]?" అని అడిగింది [illegible]. "[illegible]" [illegible] [illegible] ఆయన తొందర పెట్టి

★ కాసుల పేరు ★

"తీసుకువస్తాను" - అన్నది లత రమణమ్మ మొగం ఒక్కసారిగా మారిపోయింది తర్వాత రమణమ్మ యీమాట మెల్లగా భర్తకు అందించింది కాని, "ఏమో - నాతో వాళ్ళేమీ చెప్పలేదు" - అన్నాడు రాఘవరావు

ఆరోజునుంచీ అందరూ అదోమాదిరిగా ప్రవర్తిస్తున్నట్లు తోచింది లతకు ఆ అమాయకురాలి హృదయంలో అలజడి బయలుదేరింది. భర్తకూడా యిదివరకు మామూలుగా మాట్లాడటంలేదని ఆమెకు తోచింది ఇంట్లో యెవరు చూచినా కస్సుబుస్సుమంటూనే వున్నారు ఏమి చెయ్యాలో లతకు తోచలేదు, ఎప్పుడూ ఏ మాటకూడా అనని మామగారుకూడా, "ఏమమ్మా! నేను యెన్ని వుత్తరాలు వ్రాసినా జవాబులేదు? నువ్వైనా ఓ వుత్తరం వ్రాయి మీ నాన్నకు కాసుల పేరు వెంటనే పంపించమని. ఆ చిన్నం బంగారం కోసం యిన్ని రోజులా" - అన్నాడు.

"అలాగే మామయ్యా!" అన్నది లత ఆరోజే ఓ పెద్ద ఉత్తరం వ్రాసింది నాన్నకు, త్వరలో యెలాగైనా కాసుల పేరు పంపించమని

నెల రోజులైనా నాన్నదగ్గరనుంచి ఉత్తరం రాలేదు లతకు యేమీ పాలుపోవటం లేదు మాట్లాడుతూ మాట్లాడుతూనే "ఇంకేముంది మింగేసే వుంటాడు" అంది రమణమ్మ లత కేమీ అర్థం కాలేదు

అటు వెళ్ళితే మామగారు యేదో గొణుక్కుంటూనే వుంటారు. రాఘవరావు ప్రతిదానికి యేదో చిరాకు పడ్తూనే వుంటాడు విడిగా వున్నప్పుడైనా కులాసాగా మాట్లాడటం ఆయన మర్చిపోయినట్లే ఆమెకు తోచింది ఒక రోజున మాత్రం "నువ్వుకూడా నన్ను మోసం చేశావు బయల్దేరే ఒప్పుడు కాసులపేరు కేవలం లేదని నాతో చెప్పవద్దా!"—అన్నాడు.

"నాలుగు రోజుల్లో పట్టుకువస్తానన్నాడు నాన్న", అన్నది లత

"నాలుగు రోజులు కాదు సంవత్సరం గడిచిపోయింది ఏదీ?"

ఏమి జవాబు చెప్పాలో లతకు తోచలేదు ఉత్తరానికి జవాబుకూడా వ్రాయరాయేను అనుకుంది పాపం ఆ అమాయకురాలు ఏదో అగాధంలో పడిపోతున్నట్లు ఆమెకు తోచింది.

ఇంట్లో యే మాట వచ్చినా అందులో కాసులపేరే వచ్చేది ఎవరు మాట్లాడినా కాసులపేరే ఇక లతకు కళ్లు తెరిస్తే కాసులపేరే, కళ్లు మూస్తే కాసులపేరే కనిపించేది. ఎవరు యేమి మాట్లాడినా "కాసుల పేరు" అన్నట్లే వినిపించేది లతకు

ఆ రాత్రి ఆయన అసలే మాట్లాడలేదు తనతో. పలుకరించినా తనవైపు చూడలేదు లతే పలుకరించింది

"ఎందుకండీ అంత కోపం!"

"కోపం లేదు తాపం లేదు . . మా నాన్నతో నేను బ్రతుకలేకుండావున్నాను ఇలాంటి వెధవ సంబంధం చేశానంటున్నాడు మీ నాన్న కాసులపేరు అమ్మి అప్పు తీర్చినట్లు తెలిసింది నీవు మీ వాళ్లింటికి వెళ్లు. కాసులపేరు తెచ్చేవరకు రాబోకు"

లతకు పట్టరాని దుఃఖం వచ్చింది అలా యేడుస్తూనే పడుకుంది గంటలకొద్దీ అలా యేడుస్తున్నా "ఊరుకో" అనైనా అనలేదు రాఘవరావు. ఏమో, తనకంటే బంగారమే యెక్కువేమో అని ఆ యేడుపులోనే అనుకుంది లత అంత ప్రేమ చూపించే భర్తని కూడా యిలా మార్చివేసిన ఆ బంగారానికి యెంత విలువవుంటుందో అని ఆలోచన పట్టది. పుట్టింటికి వెళ్తే, అది అంతత్వరగా మళ్లీ కొనియిచ్చే తాహతు తన తండ్రికి లేదని ఆమెకు తెలుసును ముందుకుపోతే గొయ్యి వెనక్కి చూస్తే నుయ్యిఉన్నట్లు ఆమెకు తోచింది లోకం తెలియని ఆ లేత మనస్సులో ఆలోచన ఆవరించింది. అంతా అయోమయంగా ఉంది ఒక్కమారు తల యెత్తిచూచింది రాఘవరావు గాఢనిద్రలో వున్నాడు. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది మామగారి గుఱ్ఱుమాత్రం వినిపిస్తోంది.

మెల్లగా పక్కమీంచి లేచింది. ఏమి చెయ్యాలో తెలియకుండానే పెరట్లోకి వెళ్లింది

తలుపు చప్పుడుకు రాఘవరావుకు మెలకువ వచ్చింది తల యెత్తి చూచేసరికి లత మంచంమీద లేదు తలుపు తీసివుంది

"లతా!" అన్నాడు బిగ్గరగా.

"ఏమిట్రా!" అంది రమణమ్మ.

ఇంతలో పెరట్లో నూతిలో "దబ్బు" మని ధ్వని అయింది

"లత!" అంటూ రాఘవరావు పెరట్లోకి నూతిదగ్గరకు ఉరికాడు

అక్కడినుంచి "నాన్నా! లత!" అని ఒక్క కేక వేశాడు. ★

మూక బధిరాంధ జీవితాలలో వెలుగుబాటలు

(27-వ పేజీ తరువాయి)

గును తమను చిన్నబుచ్చుతున్నారను భావము వాళ్ళకు కలుగకుండా ఎదటివారు ప్రవర్తించవలసి ఉంటుంది మూకబధిరాంధులయెడ ఇతరులు ప్రవర్తించవలసిన విధానాలను గురించి శ్రీమతి జలియాన్ బింటు నాలుగు అధ్యాయాలను పైన పేర్కొనబడిన గ్రంథములో వ్రాసింది

'కొందరు మూకబధిరాంధులను చూడగానే హేళన చేస్తారు, వాళ్లు చిన్నబుచ్చుకొనేటట్లుగా ప్రవర్తిస్తారు, వాళ్లకు తమ శక్తి తెలివితేటలవల్లనే ఇంద్రియ పరిపూర్ణత కలిగించని భావన కాబోలు! ఇతరులు తమకు చేతనయినంత సహాయము ఇటువంటివారికి చేయటమూ, వీరిపట్ల సానుభూతి చూపించటమూ కర్తవ్యముగా భావించాలి' అని వ్రాసింది

ప్రతి వ్యక్తికీ కడుపునిండా ఆహారము, ఒంటనిండా బట్ట, విద్యా వైజ్ఞానికముగా అభివృద్ధి చెందటానికి తగిన సదుపాయాలనూ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వము, మూకబధిరాంధుల అభ్యుదయానికై విరివిగా కృషిచేసి వాళ్ళ శక్తి సామర్థ్యాలను దేశసౌభాగ్యానికి వినియోగపరచే సంస్థలను పెక్కింటిని స్థాపించాలి రెండవ పంచవర్ష ప్రణాళికలో ఈ విషయములో తగినంత కృషి జరిగేటట్లు ప్రభుత్వము చూడాలి ప్రభుత్వము ఇచ్చిన సదవకాశాన్ని ప్రజలు చక్కగా వినియోగపరచుకొంటే ప్రణాళికలవల్ల దేశసౌభాగ్యము ఇనుమడిస్తుంది.

★

బొమ్మరిల్లు

భగవద్గీతలు

కె. శ్రీదేవి

స్వాములవారికి శిష్యులందరూ
చక్కగ విందును చేశారు
సాష్టాంగంబులు జరిగిన పిమ్మట
అతివినయంతో అన్నారు:

"పూరీలివిగో పూర్తిగ మీరూ
ఆరగించవలె" నన్నారు.
"బొబ్బట్లివిగో భోంచేయం"డని
పొందికగా ఒకరన్నారు.

"పాయసమిదిగో త్రాగండంటూ
పలుమారులు ప్రార్థించారు.
"ఆవడలివిగో ఆరగింపుడీ"
అని ఒకభక్తుడు అన్నాడు.

చిరునవ్వులతో స్వాములవారూ
శిష్యుల ప్రార్థన మన్నించి
అందరికి సంతోషపెట్టుటకు
అన్నీ తృప్తిగ తిన్నారు.

భుక్తాయాసము తీర్చుకొనుటకై
భూతలమందున మేనువాల్చిరి.
ఎక్కడినుంచో ఒక్కశిష్యుడూ
గ్రక్కున చెంతకు వచ్చాడు

"భగవద్గీతలు పుచ్చుకుస్వామీ!
తరింపజేయుడు మమ్ములను.
శెలవైతే తెచ్చెద' నని పలుకగ
దిగ్గున లేచిరి స్వాములవారు.

"ఇక్కడికే ఎక్కువతిని చాలా
చెప్పగలేని ఆయాసంతో
సతమతమయితిని చాలుర బాబూ
భగవద్గీతలు తినలే"ననిరి.

భగవద్గీతలు పిండివంటగా
భావించారుర స్వాములవారని
భక్తులందరూ పక్కున నవ్వగ
సిగ్గుపొందిరా స్వాములవారు.

విషకన్య

మూలం:
నెథానియల్ హాథారన్

అనువాదం:
మధురాంతకం రాజారాం

కలకత్తా నగరానికి ఈశాన్యంగా యిప్పటికీ వసంతవనం అన్న పేరుతో వ్యవహరింపబడుతున్న తోటని గురించి ఆచుట్టు ప్రక్కల నివసిస్తున్నవాళ్ళు ఒక విచిత్రమైన కథ చెప్తుంటారు. ఆకథ అక్షరాలా యథార్థమని నమ్మేవాళ్ళు కూడా లేకపోలేదు గానీ, వాళ్ళ సంఖ్యలో బహు కొద్దిమంది. ఎప్పుడో నూరేళ్ళకు ముందు జరిగిపోయింది కావడంచేతనూ, కథకు సంబంధించిన వ్యక్తులందరూ కాలగర్భంలో కలిసిపోవడం చేతనూ, ఆకథ నిజంగా జరిగిందని నిరూపించడానికి యిప్పుడాధారాలు బొత్తిగా లేవు. అందుకు తోడుగా బుర్ర ఖాళీగా లేని మనుషులందరూ కూర్పులతోనూ మార్పులతోనూ అసలు కథకు, నేటికథకూ పోలికలు లేకుండా చేసేందుకు ఏదో తమ శక్తికొలదీ ప్రయత్నిస్తూ వచ్చారు. అందుచేత నేడు మనకు లభ్యమైన కథలో నిజమెంత, అబద్ధమెంత అన్న మీమాంసకు దిగడమేమంత ప్రయోజనకరమైన విషయం కాదు.

ఈనాడు వసంతవనంగా కలకత్తా పౌరులచేత పిలువబడుతున్న తోట ఏదైతే వుందో అది పూలతోట కాదు అక్కడ పూలచెట్లకు బదులు ముండ్ల పొదలు పెరుగుతున్నాయి. ఒకప్పుడు మల్లెతీగలు మొలచి పందిరిపైకి అల్లుకుని ముచ్చటగా పువ్వులు పూచినచోట యిప్పుడు బాకుల్లాంటి ఆకులతో ఈతచెట్లున్నాయి నందివర్ధనం పువ్వులు నవ్వినచోట నల్లతుమ్మచెట్లు ముళ్లతో ఇకిలిస్తున్నాయి గులాబీల కమ్మనివాసనలు గాలితో కలసి అక్కడ నడయాడేవారికి మత్తు కలిగించేవట ఆరోజుల్లో! ఈ రోజుల్లో చంద్రకాంపలు అక్కడ రెపరెపలాడుతుంటాయి.

ముండ్ల పొదల మధ్యన త్రోవ చేసుకుని జాగ్రత్తగా తోటమధ్యకు వెళ్ళినట్లయితే ఒక శిథిల మందిరం చూపరులకు దృగ్గోచరమౌతుంది. నందనవనం మూడు పువ్వులు ఆరు కాయలతో శోభించిన ఆరోజుల్లోనే ఆ మందిరాన్ని సమీపించడానికి ఎవరూ సాహసించలేకపోయేవాళ్ళట! ఇప్పుడా పాడుగోడల్లో గబ్బిలాలు, గుడ్లగూబలు మాత్రం నివసిస్తాయి. లేదంటే అప్పుడప్పుడూ అపరాధ పరిశోధక నవలలు వ్రాసే రచయితలు చోర నాయకుల నివాసాల్ని వర్ణించడానికి ముందొకసారి అక్కడికి పోయి వస్తుంటారు.

ఈనాటి నందనవనం పరిస్థితి యిది!

* * *

ఉన్నత విద్యాభ్యాసం కోసం నాభై మైళ్ళదూరాన వున్న కుగ్రామం నుంచి కలకత్తాకు వచ్చిన మహేశబాబు నగరంలో తనకెవరూ పరిచితులు లేకపోవడంవల్ల సాయంత్రం వరకూ వీధుల్లో తిరుగుతూ వుండిపోయాడు సూర్యుడస్తమించాడు చీకటి పడింది అతడు మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ తన బసకు చేరుకున్నాడు వంటమనిషి అన్నం గదిలోనికే తెచ్చి వడ్డించింద నాలుగు మెతుకులు నోట్లో వేసుకుని అతడు పడకపై పడుకోబోతుండగా ఆ పూటకూళ్ళయింటి యజమానుడు రాసబిహారి "ఏర్పాట్లలో ఏదైనా లోపంవుందా మహేశబాబుగారూ!" అంటూ లోపలికి వచ్చాడు.

"ఏర్పాట్లకేముంది! అన్నీ చాలా బాగున్నాయి కాదంటే ఒకచిన్న కొరతమాత్రం నాకు స్ఫురిస్తోంది అదీ ఏమంత చెప్పుకోతగింది కాదు. ఈగది నా కెందుకో ఒకచిన్న చెఱసాలలా కన్పిస్తోంది కావలసినంత గాలీ, వెలుతురూ ఇక్కడికి రావడంలేదు హమేషా చదువుకుంటూవుండవలసినవాణ్ణి కాబట్టి." అంటూ అర్ధోక్తిలో ఆగిపోయాడు మహేశబాబు


రాసబిహారి మహేశబాబు మాటల్లో ఏదో కొండంత ఛలోక్తి వున్నట్లు బిగ్గరగా నవ్వి "పల్లెటూరి

నుంచీవచ్చి పట్నంలో కాపురం పెట్టేవాళ్ళతో వచ్చే చిక్కు—యిదేనండీ మహేశబాబుగారూ! ఐనా ఈ గదిలో మీరు గాలీవెలుతుర్లకంత ముఖంవాచి పోవలసిన అవసరంలేదు. ఇప్పుడు తెఱచుకొనివున్న కిటికీగాక మరొకటికూడా ఈగదిలో వున్నమాట మీరు మరచిపోయినట్టున్నారు. అవసరమైనప్పుడు మీరుదాన్ని తెఱచుకుంటే చాలు, కావలసినంత గాలీ వెలుతురు లోపలికివచ్చి మిమ్మల్ని ముంచివేస్తాయి." అన్నాడు.

"అలాగా! నేనా కిటికీవల్ల కూడా అంత ప్రయోజనం వుండదనుకుంటాను" అన్నాడు మహేశబాబు.

"అలసి పోయినటున్నారు! పడుకోండీ" అన్నాడు మహేశబాబు.

మహేశబాబు నిద్రపోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేశాడు ఎక్కడో దూరంలోవున్న కంఫిణీ వారి కార్యాలయంలో గంట పన్నెండుసార్లు మ్రోగింది. మంచంపైన పడుకుని అటూ యిటూ దొర్లుతూ వృధాగా కాలయాపన చేయడంకన్నా కొంతసేపు చదువుకున్నా బాగుండునని మహేశబాబు లేచి కూర్చున్నాడు. గదిలోదీపం ఎప్పుడో ఆరిపోయింది. మళ్ళీ వెలిగించడానికి అగ్గిపెట్టె కన్పించలేదు. చిరాకుతో అతడుగదిలో పచారు చేయసాగాడు. గదిలో గాలి బాగా ఆడనందువల్ల తలదిమ్మెక్కిపోయింది. తెఱచినకిటికీగుండా బయటికి చూచాడు. ఆకాశంకానీ, భూమికానీ కానరాలేదు. ఒకమేడ అడ్డంగా నిలబడివుంది. తెఱవకుండా వున్న మరోకిటికీసంగతి అప్పుడు మహేశబాబుకి జ్ఞప్తికి వచ్చింది. అతడు చీకటిలో తడవి, తడవి కొక్కాన్ని ఊడదీసి కిటికీతలుపుల్ని తెరిచాడు.



ఖైదీ

—ఫోటో : సి. సీతారాం.

తెఱచినతర్వాత రెండుమూడు నిమిషాలవరకూ మహేశబాబు ఆకస్మికంగా ఆకాశాన అలముకున్న ఆషాఢమేఘాన్ని చూచి మేనుమరచిన నెమలికన్నెలా ఆనంద పరవశుడైపోయాడు.

ఆదృశ్యం అలాటిది. ఆకాశాన్ని ముద్దిడుకోవాలనే దీక్షతో కొన్ని చెట్లు నిటారుగా పెరిగిపోతున్నాయి. పూలతీగలు వాటికంటే పైకి పెరిగిపోదలచుకున్నప్పకీ పైన ఆలంబనం లేనందువల్ల క్రిందికి వ్రేలాడుతున్నాయి. తోటకొక మూలలోవున్న సరోవరంలో రంగురంగుల తామరపువ్వులు వికసించివున్నాయి. జలయంత్రాల్లో నుంచీ

★ విషకన్య ★

జలధారలు ఎడతెఱిపి లేకుండా పైకెగురుతున్నాయి. ఆకుల్ని సైతం కనబడనీయకుండా పువ్వులు కొల్లలుకొల్లలుగా పూచి గాలికి అల్లలనాడుతున్నాయి అందమైన ఆవుద్యానవనంలో ముచ్చటైన ఒక చిన్న మేడవున్నది. చుట్టూ వ్యాపించిన పూలతీగమధ్య ఆ మేడ ఒక పూలపల్లకిలా కన్పిస్తున్నది.

తెప్పపాటులేని కళ్ళతో కిటికీ దగ్గరనిలబడి మహేశబాబు ఆపూలతోటని చూస్తూవుండగానే కుంఫిణీ వారి కార్యాలయం తాలూకుగంట మళ్లీ ఒకసారి మ్రోగింది. కానీ ఆ ఘంటారావం మహేశబాబుకి వినిపించలేదు!

ఉన్నటుండి ఏదో భూతంచేత ఆవేశింపబడిన వ్యక్తిలా మహేశబాబు పూర్తిగా మారిపోయాడు. అతడి కళ్ళకు పూలతోట పైకెగిరి గాలిలో నాట్యం చేస్తున్నట్టు కనపడసాగింది. గంజాయి మత్తులో ఒళ్ళు మరచిన బైరాగిలా అతడు రెండుమూడు క్షణాలకాటు అటూ, యిటూ తూలి తరువాత నేలపైన దబాలున పడిపోయాడు.

మహేశబాబు మళ్ళీ కళ్లు తెరచి చూచినప్పుడు బాల భాస్కరుని బంగారు కిరణాలు కిటికీగుండా లోనికి వస్తున్నాయి. తోటవైపు కిటికీ తలుపులు మూయబడి వున్నాయి. తన తలను ఒడిలో వుంచుకొని రాసబిహారి వీవనతో విసరుతున్నాడు.

"ఇదంతా ఏమిటి బిహారిగారూ! నేనెందుకు మూర్ఛపడిపోయాను?" అని అడిగాడు మహేశబాబు హీనమైన కంఠంతో.

రాసబిహారి ముఖంలో భయం తాండవిస్తున్నది అతడు మహేశబాబుతలని తలగడకానించి మంచంపైనుంచి లేచి కుర్చీలో కూచుంటూ "మీకొక విషయం చెప్పడం మరిచాను ఆ కిటికె తలుపుల్ని పదిపదిహేను నిమిషాలకన్నా ఎక్కువసేపు తెరవకూడదు. ఆతోటలో కొన్ని విషవృక్షాలున్నాయని చాలా రోజులుగా ఒక ప్రతీతివుంది. వాటిగాలి సోకినట్టయితే అపాయం సంభవిస్తుందని కొందరు చెప్పకోగా విన్నాను" అన్నాడు.

మహేశబాబు లేచి కూచోవడానికి ప్రయత్నిస్తూ "ఏమిటీ! ఏమన్నారు? విషవృక్షాలా? అంటూ నివ్వెరపడ్డాడు.

"అవును బాబూ, విషవృక్షాలేనట! అవి యింతపని చేయగలవని నేనూ యింతవరకు అనుకోలేదు. ఐనా ఆ డాక్టరుగారీలాంటి పాడుపనులెందుకు చేస్తారో నాకు తెలియడం లేదు" అన్నాడు రాసబిహారి.

"ఏ డాక్టరుగారు?" అని ప్రశ్నించాడు మహేశబాబు.

"డాక్టరు మేఘనాథ ముఖర్జీగారి పేరు వినలేదటండీ మీరు!" అన్నాడు రాసబిహారి.

"ఆపేరువినకేం! అసలు నేను వైద్యశాస్త్రం నేర్చుకోవాలని వచ్చింది వారిదగ్గరికేనండీ" అంటూ మహేశబాబు లేచి కూచున్నాడు

రాసబిహారిముఖం వెలవెల పోయింది. అతడు లేచి మంచందగ్గ రికివచ్చి ఏదోరహస్యం చెబు తున్నట్టు మెల్లగా "మహేశబాబు గారూ! మీకాడాక్టరు గారిసంగతి పూర్తిగా తెలియదు. అపారమైన విజ్ఞానశాస్త్రం అతడికి కరతలా మలకమన్నమాట నిజమే! ఐతే

★ విషకన్య ★

అతడి హృదయం వుందికూడనండి, అది కర్కశపాషాణం! విషపదార్థాలపైన ప్రత్యేకపరిశోధనలు జరిపి వాటితో తయారుచేసిన విపరీతపు ఔషధాలను అతడు రోగులపైన ప్రయోగిస్తాడనీ, అతడిచేతిలో పడిన రోగులు అదృష్టవశాత్తు బ్రతికితే తప్ప, లేకుంటే అతడి అమానుష పరిశోధనలకు బలైపోతారని పట్టణంలో ఎక్కడచూచినా గుసగుసలు బయలుదేరుతున్నాయి" అన్నాడు

మహేశబాబుకు రాసబిహారి అనుమానం అంత సహేతుకమైందిగా తోచలేదు. రోగుల్నిరక్షింపవలసిన వాడు గదా వైద్యుడు! అతడు చేజేతులారోగుల్ని హతమార్చగలడని అనుకోవడం ఎంత ఘోరమైనవిషయం! కంచే చేను మేస్తుందా?

"రాసబిహారిగారూ! మీరీ విషయంలో పొరబడినట్టున్నారు" అన్నాడు మహేశబాబు.

"మీరు వెయ్యి చెప్పండి మహేశబాబుగారూ! తను చేస్తున్న విజ్ఞానశాస్త్ర పరిశోధనలముందు మానవుడి చావుబ్రతుకులాయనకొక లెక్కలోనివి కావు అలాగని లోకం కోడై కూస్తున్నది. తరువాత మీయిష్టం" అని రాసబిహారి గదిలోనుంచీ వెళ్లిపోయాడు.

నాలుగు రోజుల తరువాతి సంగతి ఒకరోజు వుదయం మహేశబాబు చాలా ఆలస్యంగా నిద్రనుంచీ లేచాడు. ఎంత ప్రొద్దెక్కిందో చూడ్డంకోసం కిటికీ తెరిచాడు. సూర్యకాంతిలో పూలతోట కల కలా నవ్వుతున్నది. పువ్వులతో నిండిన ఆ తోటలా మహేశబాబు మనసుకూడా ఆనందంతో నిండిపోయింది ఐనా అతడు తొలినాటిరాత్రి జరిగిన సంఘటనని మరచిపోలేక పోయాడు. విషవాయువులు మరొక్కసారి తనపైన దాడి చేస్తాయేమోఅని భయపడి, అతడు కిటికీ తలుపు మూసివేయబోయాడు. కానీ అలాచేయక ముందే మేడప్రక్కనుంచీ సరోవరంవైపుకు వస్తున్న మానవాకారం ఒకటి మహేశబాబుకు ప్రత్యక్షమైంది

అడుగుపైన అడుగు వేసుకుంటూ నడుస్తున్న ఆబక్కపలచటి మనిషే డాక్టరు మేఘనాధ ముఖర్జీ అయివుంటాడని మహేశబాబు వూహించాడు. అతడి వూహ యధార్థమే. ఎముకల ప్రోవులా గాలికి అటూ ఇటూ ఊగి పోతూ, లోతుకుపోయిన కళ్ళతో ప్రపంచాన్ని నిర్లక్ష్యంగా చూస్తూ ఆపాదమస్తకం నల్లనిదుస్తులు ధరించి తోటలో పచారుచేసున్న డాక్టరు మేఘనాధ ముఖర్జీ మహేశబాబుకళ్ళకు ఒక మాంత్రికుడులా కన్పించాడు

ఆతోటలోని ప్రతిచెట్టూ, ప్రతితీగ డాక్టరుగారిచేత స్వయంగా నాటబడి పోషించ బడిందని రాసబిహారి చెప్పినమాటమహేశబాబుకు జ్ఞాపకం వచ్చింది. కాని డాక్టరుగారికి ఆస్థావరాల పట్ల ఏమాత్రమైనా ఆదరంవున్నట్టు మహేశబాబుకు తోచలేదు. డాక్టరుగారి ధోరణినిబట్టి చూస్తే ఆయన ఏవో క్రూరమృగాల మధ్య మానవకళేబరాల మధ్య తిరుగుతున్నట్టు కనబడుతున్న దేకానీ తనతోటలో హాయిగా షికారు తిరుగుతున్నట్టు కనిపించడంలేదు. చర్మపు తొడుగుల్లో దాచుకోబడిన చేతివ్రేళ్ళతో గానీ అతడు త్రోవకు అడ్డంగా పడివున్న తీగల్ని సవరించడంలేదు. అందుబాటులోవున్న వేలకొలది పువ్వుల్లో ఒక్క పువ్వునైనా సరే అతడు స్పృశించలేదు సరాసరి సరోవరం దగ్గిరికివచ్చి అక్కడ ఎర్రటి పువ్వుల్ని పూచివున్న పొదరింటి ముందునిలబడి "విద్యుల్లతా! విద్యుల్లతా!" అనిబిగ్గరగా పిలిచాడు

"పిలిచారా నాన్నా!" అన్న దొక కంఠం మేడలోపలినుంచి. మహేశబాబుకు ఆ రెండుమాటలు వీణా నినాదంలా వినిపించాయి

"ఇక్కడున్నారా నాన్నా!" అంటూ దగ్గరికి వచ్చిన కుమార్తెని దగ్గరికి తీసుకుంటూ డాక్టరుగారు "నీ చెల్లెల్ని పరామర్శించడం

మనస్సు పోత్తిగా మరచిపోయినట్టున్నావమ్మా! చూడు, ఆశ్రయం లేక తీగ లెలా అల్లాడుతున్నాయో!" అన్నారు. "ఈతీగెలు నాకంటే ఏపుగా పెరిగి పోతున్నాయి నాన్నా! నిన్న సాయంత్రమే సవరించాను. అప్పుడే చెల్లాచెదరైపోయాయి. ఉండండి ఇప్పుడే సరిచేస్తాను" అంటూ ఆ బాలిక చెల్లెలికి తల దువ్వి జడ వేసి పువ్వులుముడిచే అక్కలా పూలతీగల్ని పందిరిలో సవరింప సాగింది.

అప్పటికే మహేశబాబు కిటికీ దగ్గర నిలబడి పది పదిహేను నిమిషాలు గడచిపోయాయి. మెల్లమెల్లగా అతడితల బరువెక్కుతోంది. కిటికీ తలుపుల్ని మూసివేయాలన్న ఆలోచనకూడా అతడి మనఃఫలకం పైనుంచీ మాసిపోసాగింది

పూలతీగల్ని పందిరిలో చెక్కిన తర్వాత ఆఅమ్మాయి అక్కడి నుంచీ లేచి పూలతోటని పరకాయించి చూస్తుండగా మహేశబాబు ఆమెకు కనిపించాడు. ఆమె తెల్లబోయి నోరు తెరుచుకొని మహేశబాబుని చూడసాగింది. అవెలాంటిచూపులు! ఏకాంత ద్వీపంలో కాపాలికుని సంరక్షణలో పెరిగిన కపాలకుండల నవకుమారుణ్ణి అలా చూచివుంటుంది.

తన కుమార్తె కంత చిన్నతనాన్ని కలిగించేమా అని డాక్టరుగారు తలపైకెత్తి మహేశబాబుని చూచాడు. ఆచూపుల తీక్షణతకు అతడు తట్టుకోలేక పోయాడు.

అలాంటి విపరీతపరిస్థితిలో "ఆయనెవరు నాన్నా?" అని ప్రశ్నించింది విద్యుల్లత.

డాక్టరుగారు బదులు చెప్పలేదు. తలుపు మూసుకోమన్నట్టు మహేశబాబుకు చేతిసైగలతో సంజ్ఞచేసి, ఆయన కుమార్తెనిపిలుచుకొని మేడలోకి వెళ్లిపోయాడు.

ఉన్నట్టుండి జ్ఞాపకం వచ్చినట్టు మహేశబాబు కిటికీ తలుపుల్ని తటాలున మూసుకున్నాడు.

కొన్ని విషయాలు మట్టి ఆలోచించినప్పుడు మానవుడి మనస్సుకన్నా దుర్బలమైంది మరేదీ లేదేమో ననిపిస్తుంది. మహేశబాబు ఎంత ప్రయత్నించినా ఆ తోటవైపు కిటికీని శాశ్వతంగా మూసిపెట్టి వుంచగల మనస్థైర్యం అతడికి కలగలేదు. వెన్నెల రాత్రుల్లోనో, ప్రభాత సమయాల్లోనో అతడా కిటికీదాపున ఒకటి రెండు గడియలు నిలబడి వుండడంమామూలైపోయింది.

ఒకరోజు విద్యుల్లత ఒక పూల గుత్తిని చేతబట్టుకొని తోటలో షికారు తిరుగుతూ ఉన్నట్టుండి తలపైకెత్తి మహేశబాబుని చూచింది. అతని దర్శనం ఎంత ఆనందదాయకం అయిందో ఏమో గానీ, ఆమె పట్టరానంత సంతోషంతో కిలకిలా నవ్వుతూ పరుగుతో కిటికీక్రిందికివచ్చి "మీ పేరేమిటండీ?" అన్నది.

అతడు మెల్లగా "నా పేరు మహేశబాబు" అన్నాడు.

"అలాగా! ఐతే ఈపూలగుత్తిని పైకెగరవేస్తాను. పట్టుకోంటారండీ!" అని మళ్ళీ అమాయకంగా ప్రశ్నించిందామె.

"ఏదీ! ఎగురవెయ్ చూద్దాం" అన్నాడు మహేశబాబు.

విద్యుల్లత పూలగుత్తిని పైకివిసిరింది. అదికిటికీకి రెండుబారలు క్రిందివరకూవచ్చి మళ్ళీఆమె చేతుల్లోకే వెళ్ళిపోయింది.

"నే నంతఎత్తు ఎగురవేయలేనండీ! మీరేయిక్కడికి వచ్చిదీన్ని తీసుకోకూడదూ!" అని దీనంగా అన్నది విద్యుల్లత.

★ విషకన్య ★

"ఇప్పుడు కాదులే! ఇంకొకసారి వస్తాను" అంటూ తలుపుల్ని మూసుకున్నాడు మహేశబాబు.

ఆమరునాటి ఉదయం మహేశబాబు తననెవరో పిలుస్తుండడం విని నిద్రలేచాడు. పిలుపుఇంటిలోనుంచి గాక బయటినుంచి వినవస్తోంది. అతడుయించుక విస్మయంతో కిటికీ తెరిచాడు. క్రింద పూలతోటలో జామచెట్టుక్రింద విద్యుల్లత నిలబడి వుంది.

"పూలగుత్తి తెచ్చానండీ! మరొకసారి తీసుకుంటా నన్నారుగా!" అన్నదా అమ్మాయి

"నా కెందుకుపూలు? నేనేం చేసుకోవాలి వాటిని? నువ్వెళ్ళిపో అమ్మాయ్" అన్నాడు మహేశబాబు.

"పోనీ, ఒకసారి మాతోటలోకి రాకూడదటండీ!"

"ఎందుకూ?"

ఏంబదులు చెప్పాలో తోచక విద్యుల్లత తలవంచుకున్నది. కొంతసేపైన తర్వాత మళ్లీపైకి చూస్తూ "ఎందుకో తెలియదు. నాతోఎవ్వరూ మాటాడరు. అంతెందుకు? దగ్గరికే రానివ్వరు. దూరదూరంగా తొలిగి పోతారు. నేనేం తప్పుచేశానని నాకీశిక్ష? ఈ నాలుగు మాటలు ఎవరితోనైనా చెప్పాలని ఎంతోకాలంనుంచీ అనుకుంటున్నాను. నాన్నగారితో చెబుదామంటేనోరుపెకలదు ఇన్నిరోజులకు మీరు కనిపించారు. అందరికిలాగానే మీకూ్కడా నేనంటేసరి పడలేదు. పోనిలెండి మహేశబాబు గారూ! మీరు వెళ్లిపొండి. నేనూ వెళ్లిపోతున్నాను" అని మేడవైపు నడిచిపోసాగింది.

"ఇదిగో, విద్యుల్లతా! ఆగు" మహేశబాబు క్రిందికివెళ్ళి పెరటి తలుపు తెరుచుకుని తోటలోపలికి వెళ్లాడు.

విద్యుల్లత మార్గమధ్యంలోనే నిలబడివుంది. ఆమె కనుగొలకుల్లో ఒకటిరెండు కన్నీటి బిందువులు నిలిచివుండడం మహేశబాబుకు కనిపించింది.

"పిచ్చిదానివిగా వున్నావమ్మాయీ నువ్వు! అకారణంగా ఏడవడ మెందుకుచెప్పు. ఎప్పుడూ నవ్వుతూ వుండడానికి ప్రయత్నించాలి, తెలుసా?" అన్నాడు మహేశబాబు.

"తెలిసిందండీ" అన్నది విద్యుల్లత.

"మరొకసారి ఏడ్చావంటే, నేను నువ్వెంతపిలిచినా వినిపించుకోను."

"ఐతే నేనువేడవను. ఎప్పుడూ నవ్వుతూనేవుంటాను మహేశబాబు గారూ!"

"నువ్వు మంచి అమ్మాయివి!"

"మా నాన్నగారు కూడా ఆ మాటే చెబుతుంటారు. అన్నట్టు మీకు ఈతోటఅంతా చూడాలనుంది కదండీ!"

"లేదు. నేనుత్వరగా వెళ్లిపోవాలి. ఇక్కడేవో విషవృక్షాలున్నాయట. వాటిగాలి సోకితే నాకు స్మృతితప్పిపోతుంది."

"మరి నాకు తప్పిపోవడం లేదు కదండీ!"

"ఏమో! నీ సంగతి నాకు తెలియదు"

"అవును. నాసంగతి ఎవరికీ తెలియదు." మళ్లీ విద్యుల్లతముఖం చిన్నబోయింది.

"అబ్బబ్బ! నీతో పెద్దచిక్కొచ్చిందమ్మాయీ! ఒకసారి అలా వెళ్లివద్దాంపద!" అంటూ మహేశబాబు ముందుకు నడవసాగేడు.

తోటలో కొంతసేపు పచారు చేసినతర్వాత ఆయిద్దరూ సరోవరం దగ్గరికివచ్చి అక్కడొక మామిడిచెట్టుక్రింద వున్న శిలావేదికపైన కూచున్నారు.

జలయంత్రానికి దగ్గర వున్న ఎఱ్ఱటిపువ్వుల పొదరింటిని చూపుతూ మహేశబాబు "విద్యుల్లతా! ప్రపంచంలో ఎన్నెన్నో రకాల పువ్వులున్నాయి ఐతే అందంలో ఆ ఎర్రటిపువ్వుల్ని మించిన పువ్వుల్ని నేనెక్కడా చూడలేదు" అన్నాడు

విద్యుల్లత ఆపొదరింటి దగ్గరకు పరుగెత్తి "మహేశబాబు గారూ! మీ పుట్టినరోజు పండుగెప్పుడో చెప్పండి. అప్పుడు ఈపువ్వులతో ఒకదండకట్టి మీకు కానుకయిస్తాను. ఇప్పటికిమాత్రం మీకు ఒక పువ్వుతో తృప్తిపడాలి" అంటూ ఒకపువ్వును తిగలోనుంచి త్రుంచి వేయసాగింది

సరిగ్గాఅప్పుడొకవిచిత్రంజరిగింది.

పువ్వును త్రుంచబోతుండగా కాడలోనుంచి పాలలాంటి తెల్లటి నురుగు క్రిందికిరాలి, అదినేలమీద ప్రాకిపోతున్న తొండమీదపడింది. ఒకక్షణంపాటు ఆ తొండ గిలగిలలాడి నాలుకను బయటకుచాపి హృదయవిదారకంగా అరుస్తూ చనిపోయింది.

"విషవృక్షం! విషవృక్షం" అని

అరుస్తూ మహేశబాబు తనవిడిది వైపుకు పరుగెత్తసాగేడు.

విద్యుల్లత పువ్వనక్కడే జారవిడిచి "పోకండి మహేశబాబుగారూ! ఆగండి! ఒకమాట" అంటూ అతణ్ణివెంబడించింది:

"ఏమిటది?" అన్నాడు మహేశబాబు ఒకచోట ఆగి.

"అది విషవృక్షమైతేమాత్రం మనకేంభయం? మనల్నేం చేస్తుంది?"

"ఏమీ చేయదూ?" అని మహేశబాబు ప్రశ్నించాడు.

"మీరిలా కూర్చోండి. దాన్ని గురించి చెబుతాను" అన్నది విద్యుల్లత

మహేశబాబు మళ్లీ కూచున్నాడు విద్యుల్లతకథను ప్రారంభించింది. "మానాన్నగారు విషపదార్థాలనుగురించి ఎన్నో పరిశోధనలు చేశారు"

"ఆసంగతి తెలుస్తూనేవుంది"

"నేనే క్షణంలోనైతే పుట్టానో, అదేక్షణంలో నాన్నగారు ఈతీగను నాటారట! అందుచేతనాకిది చెల్లెలయింది నాకుమూడేండ్ల వయస్సు వచ్చినప్పటినుంచీ దీనికి నీళ్లుపోసి పెంచాను"

"ఇంతేనా కథ!"

"ఇది నా చెల్లెలు మహేశబాబుగారూ! మిమ్మల్నేమీ చేయదు"

మహేశబాబు నిర్విణ్ణుడై పోయి అమాయకత్వం తొణికిసలాడుతున్న విద్యుల్లత ముఖాన్ని చూస్తూ వుండిపోయాడు. అలా అతడెంత సేపు చూస్తూవుండి పోయేవాడో ఏమోగాని, అంతలో అక్కడొక మహాద్భుతమైన సంఘటన సంభవించింది

ఒకతుమ్మెద ఝుంమ్మని పాట పాడుతూ విద్యుల్లత దగ్గరికివచ్చి ఆమె తలచుట్టూ తిరుగ సాగింది. చేతులు విసురుతూ ఆమె దాన్ని తరిమివేయడానికి ప్రయత్నించింది. కానీ ఎందుచేతనో గానీ తుమ్మెద ఆమెని వదలిపెట్టలేదు. అక్కడే తిరిగీతిరిగీ కొంతసేపటికి గిలగిల తన్నుకుంటూ గిర్రున క్రిందపడి ప్రాణంగోల్పోయింది.

మహేశబాబు లేచి నిలబడ్డాడు. అతడిశరీరం గడగడ వణకిపోతున్నది. ఆశ్చర్యంతోనూ, భయంతోనూ అతడిమనసు కల్లోలితమైపోయింది అతడు విద్యుల్లతను తీక్ష్ణంగా చూస్తూ "మీతండ్రిగారి విపరీతవిజ్ఞాన తృష్ణ నిన్నిలా అధోగతికి తెచ్చింది. నీ ఒళ్లంతా విషపూరితమైపోయింది విద్యుల్లతా! నువ్వువిషకన్యవి! ఇకమీదట నీ ముఖంనేను చూడలేను" అంటూ అక్కడనుంచీ పరుగు లంకించుకున్నాడు

గదిలోకి వెళ్లిన మహేశబాబు మంచంపైన పడుకుని ఎన్నెన్నో ఆలోచనలతో సతమతమైపోతూ అలాగే నిద్రపోయాడు

నిద్రలేచి పరుపును చుట్టిపెట్టబోతూ దానిపైన చచ్చిపడివున్న ఈగల్ని చూచి నిర్ఘాంతపడ్డాడు మహేశబాబు. తను బయటికి విడుస్తున్నగాలి కూడా విషపూరితమైపోయినట్టు అతడికి అనుమానంకలిగింది. ఒక్కపరుగున అతడు పెరట్లోకి వెళ్లి ఒకగులాబి పూవును త్రుంచి వాసనచూశాడు ఆపువ్వు రెండునిమిషాల్లో వాడిపోయి నల్లగా మాడిపోయింది.

మహేశబాబు హృదయంలో ఏదో వేదనాజ్వాల రగులుకోసాగింది. అతడు వీధిలోకి వెళ్లి ప్రక్క వీధిలోవున్న విషవైద్యుడి యింటికి పరిగెత్తాడు.

"బాబూ! ఒకవిపరీతమైన విషప్రభావానికి నేను లోనయ్యాను. నేను విశ్వసిస్తున్న గాలితగిలి ఈగలు చని-పోతున్నాయి. పువ్వులు మాడిపోతున్నాయి విరుగుడు మందుకావాలి ఎంత డబ్బయినా సరే యిచ్చుకుంటాను" అన్నాడతడు.

వైద్యుడుమహేశబాబు నాడినిపరీక్షించి పెదవివిరిచాడు. ఎందుకైనా మంచిదనిచెప్పి ఒకమందు అతడి చేతికిచ్చి దాన్ని నాలుగుపూటలు సేవించమన్నాడు

* * *

మహేశబాబు ఆమరునాటి పుదయం మళ్లీ డాక్టరుగారి పూలతోటలోకి వెళ్లాడు.

మామిడిచెట్టుక్రింద ఏదోఆలోచిస్తూ కూచున్న విద్యుల్లత అతణ్ణిచూచి తెల్లబోయి "మీరింక రారనుకున్నాను" అంది.

"వచ్చాను విద్యుల్లతా! నిన్ని దుర్గతినుంచి తప్పించాలని వచ్చాను. ఇదుగోచూడు" అంటూ మహేశబాబు జేబులోనుంచీ మందుసీసా పైకితీశాడు.


"ఏమిటది?" అన్నది విద్యుల్లత

"ఇది విషానికి విరుగుడుమందు. దీన్ని మనమిద్దరమూ చెరికొంచెం త్రాగివేయాలి"

"ఎందుకు? మీరెందుకు త్రాగాలి?"

"హమేషా ఈగాలి తగడంవల్ల నాశరీరం కూడా విషపూరితమై పోయింది"

విద్యుల్లతకళ్లు కన్నీటి- కాలువల్లామారి పోయాయి.



శిఖరంపై శిల్పం —ఫోటో : ఎ. సీతారాం.

విషకన్య

"ఈమందు త్రాగితే మనం మామూలు మనుషులమై పోవచ్చునా మహేశబాబుగారూ?"

"అది మనఅదృష్టం."

విద్యుల్లత సీసానుతీసుకుని రెండుగుక్కల మందు త్రాగేసింది.

"ఏమిటది విద్యుల్లతా! ఏం త్రాగుతున్నావ్?" అంటూ డాక్టరుగారక్కడికి వచ్చారు.

"విషానికి విరుగుడు మందు నాన్నా! అన్నది విద్యుల్లత.

డాక్టరుగారు మృత్యువును ముఖాముఖిగా ఎదుర్కొన్న ఆవు అరచినట్టు అరచి నేలపైన కూలి పోయారు. ఆయనముఖంలో భయం అలముకున్నది.

"ఎందుకండీ భయపడుతున్నారు?" అన్నాడు మహేశబాబు.

"చూడు,ఆమెవమైపోతోందో" అన్నారు డాక్టరుగారు.

విద్యుల్లత ముఖం వికృతంగా మారి పోసాగింది. జీవకళ క్రమ క్రమంగా అంతరించి పోసాగింది, తలక్రిందికి వ్రాలిపోగా ఆమెశరీరం దబాలున క్రిందపడి పోయింది.

డాక్టరుగారు తల బాదుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయారు. అంతే! ఆ తరువాత బయటికి రాలేదు.

మహేశబాబు కలకత్తానగరాన్ని విడిచిపెట్టిఎక్కడికో వెళ్లిపోయాడు.

పేరెన్నికగన్న వైద్యశిఖామణు లెందరో విద్యుల్లత మరణానికి కారణాల్ని పరిశోధించారు. "విద్యుల్లత ఆరోజున సేవించిన మందు నిస్సంశయంగా అమృతంలాటిదే! ఐతే శరీరమంతా విషమైన ఆమెకు ఆఅమృతమే విషంలాంటిది. మిగతా మానవులందరికీ ఏది అమృతమో అదే ఆమెకు విషం! అందుచేతనే ఆమె చనిపోయింది" కడపటవాళ్లందరూ ఈ నిర్ణయానికి వచ్చారు.

నందనవనంగా పేరుమోసిన ఆ పూలతోట కాలక్రమాన ఎండి పోయింది పూలచెట్లకు బదులు అక్కడముళ్లచెట్లు బలిసిపోయాయి డాక్టరుగారి సౌధం పాడు బడి పోయింది

ఈ కథజరిగి దాదాపు నూరేండ్లయింది ★



బొమ్మరిల్లు సీరియల్

టామ్‌సాయర్ ప్రపంచ యాత్ర

మూలం మార్క్‌ట్వేన్

ఈ సీరియల్ టామ్‌సాయర్, హకల్ బెరీఫిన్ నవలలకు తరువాత జరిగిన కథను తెలుపుతుంది. "హకల్ బెరీఫిన్" నవలలో మాదిరిగానే ఈ నవలలో కూడా హకల్ బెరీఫిన్ అనే కుర్రవాడే కథ చెబుతాడు. ఈ నవలలో టామ్‌సాయర్ అనే మరో కుర్రవాడూ, హకల్ బెరీఫిన్, వీళ్ళ స్నేహితుడైన జిమ్ అనే నీగ్రో ముఖ్యపాత్రలు. టామ్‌సాయర్‌కు ఎప్పుడూ ఏదో సాహసం చేస్తూనే వుండాలనీ, తన పేరు దేశదేశాల్లో మోగిపోతూ వుండాలనీ కోరిక. అందుచేత ఇదివరకు చేసిన సాహసాలతో తృప్తిపడక, కొత్తవాటికోసం చాలా ప్లాను వేస్తాడు. కాని మిగతా వాళ్ళిద్దరూ అతని ప్లాన్లు అన్నిటినీ తోసివేస్తారు. ఏంచేయడానికీ పాలుపోకుండా వున్న సమయంలో, ఒక ప్రొఫెసరు బెలూన్‌లో యూరప్ ఖండానికి బయలుదేరుతున్నట్టు వాళ్ళకి తెలుస్తుంది. అది చూసివద్దామని వెళ్ళిన టామ్, హక్, జిమ్ ముగ్గురినీ ప్రొఫెసరు లోపలికి రానిచ్చి హఠాత్తుగా బెలూన్‌ను బయలుదేరదీస్తాడు. యూరప్ ప్రయాణమై పోతున్న విమానంలో ముగ్గురు మిత్రులు నిర్ఘాంతపోయి కూర్చున్నారు. మార్గమధ్యంలో ప్రొఫెసరు తెగ తాగి సముద్రంలో పడి మరణిస్తాడు. బెలూన్ నడపడం టామ్ నేర్చుకున్నందున ప్రయాణం క్షేమంగానే సాగింది. కాని విమానం యూరప్ పోవడానికి బదులు సహారా ఎడారిలో ప్రవేశించింది. ఆ యెడారిలో వారికి సింహాలగుంపు ఒకటి, వర్తకుల బిడారం, దొంగల సమూహం మొదలైనవెన్నో ఎదురయ్యాయి. ఒకసారి వారికి అమితమైన దాహం వేసింది. ఎంతో దూరంపోగా, ఎంతో అవస్థపడినా చివరికొక చల్లని జలాశయం కనబడింది. అక్కడ సేదదీర్చుకున్నారు.

13

పిరమిడుల సమీపంలోనే ఉంచవలసిందని చెప్పి జిమ్‌ను విమానంలోనే వదిలిపెట్టి, నేనూ, టామ్ నేలకు దిగాము. పిరమిడ్ అంతర్భాగానికి వెళ్లాలని మా సంకల్పం. గుహాద్వారం వద్దకు వెళ్ళాము. కొందరు అరబ్బీవాళ్లను తోడుతీసుకుని, కొవ్వొత్తుల వెలుగుతో లోపలికి వెళ్ళాము. పోగాపోగా ఒక గది వచ్చింది. ఆ గదిలో ఒక పెద్ద రాతిపెట్టె వున్నది. ఆ పెట్టెలో రాజుగార్ని ఉంచేవారట. కాని ఆ రాజుగారిప్పుడు లేరట. ఉన్నా లేకపోయినా, నాకు

మాత్రం ఆ ప్రదేశంలో నిలవ బుద్ధికాలేదు. దయ్యాలు కనిపిస్తాయేమోనని భయంవేసింది.

మళ్ళీ బయటికి వచ్చేశాము. రెండు గాడిదలను అద్దెకు తీసుకుని కొంతదూరం స్వారీచేశాము. తరవాత ఒక పడవ తీసుకుని నదిలో విహారంచేశాము. మళ్లీ గాడిదలమీద ఎక్కి కెయిరో పట్టణంలోకి వెళ్లాము. పట్టణానికిపోయే రోడ్డు నున్నగా నిగనిగలాడుతూ చాలా అందంగావున్నది. అటూ ఇటూ ఖర్జూరవృక్షాలున్నాయి. ఎక్కడబడితే అక్కడ పిల్లలు దిగంబరులై తిరుగుతున్నారు. మనుషులు తామ్రవర్ణులు, సుఫురద్రూపులు. నగరం వింతగా వున్నది. వీధులన్నీ ఇరుకుసందులవలెవుండి జనసమ్మర్దంతో కిటకిటలాడుతూ వున్నాయి. మగవారు తలపాగాలు ధరించీ, ఆడవారు బురఖాలు ధరించీ సంచరిస్తున్నారు. దుస్తులు చిత్ర చిత్ర వర్ణాలలో ప్రకాశమానమై వున్నాయి. అంత ఇరుకుసందులలో మనుషులు, ఒంటెలు సంచరించడం చూసి ఆశ్చర్యపడ్డాము. కాని వాళ్లకది అలవాటు కాబోలనుకున్నాము. దుకాణాలు కూడా యిరుకుగా వున్నాయి. కాని లోపలికి పోవలసిన అవసరంలేదు. దుకాణదారు కొట్టుముందరే కూర్చుని సరుకులు అమ్ముతాడు. మనం బయటే నుంచుని కొనుక్కోవచ్చును. దుకాణదారు పొడుగాటి హుక్కాగొట్టం నోట్లో పెట్టకుని దమ్ములాగుతూ వ్యాపారం సాగిస్తూవుంటాడు.

అప్పుడప్పుడు ఏ సామంతుడో, మంత్రిగారో, మరో ధనవంతుడో సవారీ బండిలో కూర్చుని రోడ్డుమీద పోతూవుంటాడు. బండిముందు అతని అంగరక్షకులు పరుగెత్తుతూ, దోవ తొలగనివాళ్ళను పొడుగాటి బెత్తంతో అదలిస్తూ పోతారు. ఎప్పుడైనా సుల్తానే స్వయంగా ఆ వీథిన రావచ్చు. మేము సుల్తానును చూశాము అతని దుస్తులు ధగధగమెరుస్తూ అతి ప్రకాశవంతంగా వున్నాయి. సుల్తాను రాజవీథిని పోతుండగా ఆ చుట్టుపక్కల జనమంతా సాష్టాంగం పడిపోవలసిందే. ఆ సంగతి మాకు తెలియక మేము నుంచునివుండగా ఒక అంగరక్షకుని బెత్తం మమ్మల్ని హెచ్చరించింది.

వాళ్లకీ చర్చిలున్నాయి. వాటిని మసీదు లంటారు. లోపలికి పోయేటప్పుడు పాదరక్షలు బయటే వదలిపోవాలి. మసీదులో పిల్లలు, పెద్దలు పలువురు గుంపులుగా కూర్చుని సద్దుచేస్తున్నారు. అది కేవలం సద్దుకాదనీ, ఖొరాన్‌లోంచి పాఠాలుబట్టీ పడుతున్నారనీ టామ్ చెప్పేదాకా నాకు తెలియలేదు. ఖొరాన్ వాళ్లదృష్టిలో బైబిల్‌వంటి గ్రంథం. మేము వెళ్ళిన మసీదు బ్రహ్మాండంగా ఉంది. పైకి తలఎత్తి చూస్తే కళ్లు తిరిగిపోతాయి. మావూళ్లో చర్చి దీని ముందు కేవలం బొమ్మరిల్లు మోస్తరుగా వుంటుంది.

అరేబియన్ నైట్స్ కథలోని ఫకీరును గురించి, అతడిదగ్గిర నేత్రలేపాన్ని గురించి టామ్ చెప్పినప్పటి నుంచీ ఫకీర్లను చూడాలని నా కోరకే తహతహగా వున్నది. ఒక మసీదులోకి వెళ్లాము. అక్కడ బోలెడు మంది ఫకీర్లు ఉన్నారు. వాళ్ల దుస్తులు, టోపీలు, ఆచార వ్యవహారాలు చాలా విచిత్రంగా ఉన్నాయి. వాళ్లందరూ ముస్లిములని టామ్ చెప్పాడు.

కెయిరోలో చూడవలసినవాటిలో సగమైనా మేము చూడలేకపోయాము. ఎందుకంటే చరిత్రలో ప్రసిద్ధికెక్కిన ప్రదేశాలను వెదికి పట్టుకోవాలని టామ్ ఒకటే కంగారుచేశాడు. మహా క్షామం సంభవించక ముందు జోసెఫ్ ధాన్యం దాచివుంచిన ధాన్యాగారం కోసం ఎంతసేపో వెదికాము. చివరికి కనిపించింది. దీనికోసమా ఇంత తంటాలుపడ్డా మనిపించింది నాకు. ఎందుకంటే అక్కడ మొండిగోడల శిథిలాలు తప్ప మరేమీ లేవు. కాని వాటినిచూసి టామ్ అంత ఉప్పొంగిపోవడం ఎందుకో నా కర్థంకాలేదు. అసలు దాన్ని ఎలా కనిపెట్టగలిగాడనేది అన్నిటికంటే పెద్ద ఆశ్చర్యం! ఆమాదిరి మొండిగోడలు నలభైచోట్ల కనిపించినా ఆగనివాడు, నలభైఒకటోచోట సరిగ్గా ఆమాదిరి మొండిగోడలే కనిపించేటప్పటికి అదే జోసఫ్ ధాన్యాగారమని టామ్ ఎలా గుర్తుపట్టాడు? టామ్ బలే చిత్రమైన మనిషి. నా చొక్కాను నేను గుర్తుపట్టినంత తేలికగా, పరాయిదేశంలో ఎవరూ చెప్పకుండానే చరిత్రాత్మక శిథిలాలను టామ్ గుర్తుపట్టేశాడు! ఎలా గుర్తుపట్టావయ్యా అని అడిగితే తనకే ఆశ్చర్యంగా వుందన్నాడు.

అలాగే అరేబియన్ నైట్స్‌లోని ఒక బాలుని గృహంకోసం తెగవెదికాము. ఆ బాలుడి కథ తరవాత చెబుతాను, ముందు యిల్లు వెదకాలని పట్టు

బట్టాడు. కాళ్లరిగేలా తిరిగాము. "మర్నాడువచ్చి వెదుకుదాము. ఎవరన్నా మన భాష తెలిసినవాళ్ల నడిగితే చెబుతారు" అని చెప్పాను. కాని టామ్ వింటేగా? తనే వెదికి పట్టుకోవాలన్నాడు. చివరి కెలా గైతేనేం ఆ యిల్లు కనబడింది. అది యిల్లేమిటి? ఆ యిల్లు శిథిలమై నశించి కొన్ని వందలయేళ్లయి వుంటుంది. అక్కడిప్పుడు చిన్న గోడఅయినా లేదు, ఒక్క చిన్న యిటుకముక్క తప్ప. ఆ యిటుకను చూసి టామ్ అక్కడే ఆ బాలుడు నివసించిన యిల్లు వుండివుండాలని అన్నాడు. ఎంత ఆశ్చర్యం! ఎక్కడి మిస్సోరీ రాష్ట్రం? ఎక్కడి కెయిరో నగరం? ఎప్పటి అరేబియన్ నైట్స్‌కథలు? ఎప్పటి టామ్‌సాయర్? ఊరంతా తిరిగి తిరిగి అనేకవేల యిటుకలను చూసి, చివరి కొకమూల ఒక యిటుకముక్కను చూసీ చూడ గానే అది ఆనాటిదని టామ్ గుర్తుపట్టాడే? నేనప్పుడు టామ్ పక్కన నుంచుని జాగ్రత్తగా గమనిస్తున్నాను. ఆ యిటుకను చూసీచూడగానే టామ్ గుర్తుపట్టాడు. అది నేర్చుకున్న విద్యా? లేక సహజ జ్ఞానమా?

నా ఉద్దేశ్యం అది కొంతవరకూ నేర్చుకుంటే వచ్చే విద్య అనీ, చాలవరకూ సహజంగా, జన్మతః వచ్చే జ్ఞానమనీ. నా నమ్మకానికి కారణం చెబుతాను. టామ్ ఆ యిటుకముక్కను తీసి జేబులో పెట్టుకున్నాడు. దానిమీద దాని పుట్టుపూర్వోత్తరాలు, తన పేరూ వగైరాలు చెక్కించి అమెరికాలో ఏ మ్యూజియంకైనా బహుమతి యిస్తానని అన్నాడు. అతడు ఆదమరుపుగా వున్నప్పుడు నేను ఆ యిటుక తీసివేసి మరో యిటుకముక్క అలాంటిదే అతని జేబులో పెట్టాను. కాని అతడు ఆ రెంటికీ తేడా కనిపెట్టలేదు. దీన్నిబట్టి అతడు సహజజ్ఞానంవల్లనే కనుక్కోగలిగాడని తేలుతోంది. అది నేర్చుకున్న విద్యే గనక అయితే రెండు యిటుకలకూ తేడా కనిపెట్టగలిగేవాడు. సహజజ్ఞానంవల్ల తను వెదుకుతున్న ప్రదేశం ఎక్కడవుందో కనుక్కున్నాడు. అక్కడ యిటుక ముక్క దొరికింది గనుక అది ఆనాటి యిల్లు తాలూకుదని తెలుసుకున్నాడు. ఏమైతేనేం మొత్తంమీద నేర్చుకోగా వచ్చిన జ్ఞానంకన్నా, సహజజ్ఞానం గొప్పదనడానికి ఇంతకంటె నిదర్శనం ఏం కావాలి? జిమ్ కూడా అవునని ఒప్పుకున్నాడు.

మేము మళ్లీ వెనక్కి వచ్చేశాము. జిమ్ మమ్మల్ని చూసి విమానం కిందికి దింపాడు. అక్కడ మాకొక యువకుడు కనిపించాడు. ఎర్రటి టోపీ, నీలం చొక్కా, పైజామా ధరించివున్నాడు. ఇంగ్లీషు బాగా మాట్లాడుతున్నాడు. అతడు మాతో వస్తానన్నాడు. మక్కా, మదీనా, మధ్యఆఫ్రికా మొదలైన ప్రాంతాలు మాకు చూపిస్తానన్నాడు. భోజనం పెట్టి రోజుకొక అర్థడాలరు భత్యం ఇస్తే చాలన్నాడు. సరేనని అతన్ని ఎక్కించుకుని బయల్దేరాము. దోవలో అనేక చరిత్రాత్మక క్షేత్రాలు దర్శించాము. సినాయ్ శిఖరం కనిపించింది. మోజెస్ రాతిబల్లలను పగలగొట్టిన చోటు, యూదులు విడిదిచేసిన మైదానం చూశాము. మాకూడా వచ్చిన యువకుడు అన్నిటినీ వర్ణించి చెప్పాడు.

హఠాత్తుగా ఒక సంఘటన జరిగి మా ప్లానులన్నీ తలక్రిందైపోయాయి. టామ్ మామూలుగా వాడుతున్న పొగాకు పైప్ ఉన్నట్టుండి విరిగిపోయింది. దారాలుచుట్టి కట్టాము కాని మళ్లీ విరిగిపోయింది. పోనీ, నా పైప్ వాడుకోమన్నాను. టామ్ వల్లగాదన్నాడు. ఏం చేయడానికి పాలుపోక కూర్చున్నాము.

టామ్ చాలాసేపు ఆలోచించాడు. ఈజిప్టులో గాని, అరేబియాలోగాని దొరుకుతాయా అని మాతో వున్న యువకుణ్ణి అడిగాడు. కాని దొరకవన్నాడతడు. మళ్లీ టామ్ ఆలోచించి కొంతసేపటి కిలా అన్నాడు:

"నాకు ఇంకో కొత్త పైప్ ఉన్నది. అది మా యింట్లో వంటగదిలో అలమారుపైన చిన్న గూట్లో వున్నది. జిమ్! నువ్వూ ఈ కొత్తవాడూ కలిసివెళ్లి, అది తీసుకురండి. మీ రొచ్చేదాకా నేనూ హాక్ సినాయ్ శిఖరంమీద వుంటాము."

"టామ్‌గారూ! నాకు మనవూరు దోవ తెలియదండి. పైపు ఎక్కడుందో తెలుసుగాని, మనవూరెక్కడుందో తెలియదండి," అన్నాడు జిమ్.

ఇది పెద్ద చిక్కే! ఎలా మరి? టామ్ క్షణం ఆలోచించి ఇలా చెప్పాడు!

"జిమ్! మన వూరుదోవ కనుక్కోడం అట్టే కష్టంకాదు. చెబుతా విను. దిక్సూచిని చూసుకుంటూ సరిగ్గా పశ్చిమదిశకు సూటిగా పో. అమెరికా తగులుతుంది. అది అమెరికా అవునో కాదో అని అనుమానించ నక్కర్లేదు. అట్లాంటిక్ దాటగానే వచ్చేది అమెరికా ఖండమే. ఫ్లోరిడా తీరం పైభాగంనుంచి

సూటిగా పశ్చిమంగాపోతే గంటా ముప్పావుకాలంలో నీకు మిసిసిపీ ముఖద్వారం తగులుతుంది. అప్పుడు మిసిసిపీ నది వెంబడే ఉత్తరంగాపోతే మళ్లీ గంటా ముప్పావుకాలంలో నీకు ఓహియోరాష్ట్రం తగుల్తుంది. కొంచెం జాగ్రత్తగా చూసుకుంటూపోతే ఎడమచేతివేపునుంచి ఒక దారంలాగ మిస్సోరీ నది రావడం కనిపిస్తుంది. అప్పుడు మళ్లీ కొంచెం వెనక్కి వచ్చి కిందుగాపోతూ, కనిపించే గ్రామాల్లో మన గ్రామం ఎక్కడుందో వెదుకు. మన వూరు కనిపించగానే నువ్వు గుర్తుపట్టగలవు. అంతగా గుర్తుపట్టకపోతే ఎవర్నైనా బిగ్గరిగా కేకవేసి అడుగు, చెబుతారు."

"ఇప్పుడు తెలిసింది టామ్‌గారూ! ఇంత తేలికగా కనుక్కోవచ్చునని నే ననుకోలేదు సుమండీ. అయితే మే మిద్దరం వెడతాం.

కొత్త యువకుడు కూడా సంబరపడ్డాడు అమెరికా చూడడానికి."

"ఇదుగో అబ్బాయ్. విమానం నడపడమెలాగో మాజిమ్ నేర్పుతాడు నీకు. ఒక అరగంటలో నేర్చుకోవచ్చును. పెద్ద కష్టమేమీ కాదు," అని టామ్ కొత్తవాడికి ధైర్యం చెప్పాడు.

టామ్ భూగోళపటంతీసి అమెరికా మార్గాన్ని గీతగీసి చూపించాడు.

"పశ్చిమంగాపోతేనే దగ్గిర. అది 7 వేల మైళ్లుంటుంది. తూర్పుగాపోతే రెట్టింపు దూరమవుతుంది. గంటకు మూడువందల మైళ్లకు తక్కువ వేగంలో పోవద్దు. ఎప్పుడైనా వేగం తగ్గిపోతే బాగా పైకిగాని, బాగా కిందికిగాని పోతే ఎక్కడో ఒకచోట వాయుప్రవాహం తలుగుతుంది. దాని సహాయంతో మూడువందలమైళ్లు పోవచ్చును. ఈ విమానం ఏ గాలీ లేకుండానే గంటకు వందమైళ్లు పోగలదు. ఆకాశంలో ఎప్పుడైనాసరే గంటకు రెండువందలమైళ్ళ వేగంగల వాయుప్రవాహా లుంటాయి, మనం కనుక్కోవాలేగాని. కనుక మూడువందలమైళ్ళ వేగంతో పోవడం కష్టమేమీ కాదు."

"ఓ. పోతామండి," అన్నారు యిద్దరూ.

తరవాత టామ్ ఎంతకాలం పడుతుందో గుణించాడు.

"గంటకు మూడువందల చొప్పున ఏడువేల మైళ్ళు. అంటే 24 గంటలకాలం. ఒకరోజులో మీరు వెళ్లవచ్చును. ఇవ్వాళ గురువారం. మీరు మళ్లీ శనివారం సాయంత్రాని కిక్కడికి రావచ్చును. ఊ. త్వరపడండి. కొన్ని కంబళ్లు, పుస్తకాలు, భోజన సామగ్రి మాకు మిగిల్చి మిగతాది మీరు పట్టుకపొండి. ఆలస్యం చెయ్యవద్దు. నాకు పైప్ కావాలి. మీరెంత త్వరగావెళ్ళి తీసుకొస్తే అంత మంచిది."

గబగబ అందరంకలిసి విమానాన్ని ఆయత్తం చేశాము. మాక్కావలిసినవి మేము ఉంచుకున్నాము. టామ్‌ఆఖరి ఆదేశాలిచ్చాడు.

"ఇప్పుడు స్థానికకాలమానం ప్రకారం పదినిమిషాలు తక్కువ రెండైంది. 24 గంటలలో మీరు ఇంటికి చేరుకుంటారు. అప్పుడు అక్కడికాలమానం ప్రకారం రేపుపొద్దున ఆరుగంటలవుతుంది. మీరు మనసెంట్ లూయీ గ్రామం సమీపించినతరవాత ఎవరికీ కనిపించకుండా కొండఅవతల అడవిమధ్య విమానం దిగండి. జిమ్! అప్పుడు నువ్వేంచేస్తావంటే, గబగబ ఊళ్లోకిపోయి ఈఉత్తరాలు పోస్టాఫీసులో తపాలాపెట్టెలోపడెయ్యి. ఎవరన్నా ఎదురుపడితే గుర్తుపట్టకుండా జేబురుమాల ముఖానికి అడ్డంపెట్టుకో. వెనకదారినపోయి మావంటగదిలోకి వెళ్లిపైప్ తీసుకో. ఈ ఉత్తరం బల్లమీదపెట్టి ఎగిరిపోకుండా ఏదన్నా బరువుపెట్టు. నిమ్మదిగా వెనక్కివచ్చెయ్యి. ఎవరూచూడకుండా జాగ్రత్తపడు. పోలీపెద్దమ్మనిన్ను చూసిందంటే మనప్లానులన్నీ భగ్నమైపోతాయి. అప్పుడు మళ్లీ విమానంఎక్కి సినాయ్‌శిఖరానికి గంటకు మూడువందల మైళ్లచొప్పున వచ్చేసెయ్యి. నువ్వు అక్కడబయల్దేరేటప్పటికి పొద్దున ఏడు లేక ఎనిమిదిగంట లవుతుంది. ఇక్కడికి 24 గంటలలో రాగలిగితే ఇక్కడికాలమానం ప్రకారంమళ్లీ మధ్యాహ్నం రెండో మూడో అవుతుంది.

టామ్ తానువ్రాసిన ఉత్తరంచదివి వినిపించాడు!

"గురువారం మధ్యాహ్నం: వైమానికుడు టామ్ సాయర్ సినాయ్‌శిఖరంనుండి పోలీపెద్దమ్మకు నమస్కారముచేసి చాయంగల విన్నపంబులు- నేనిక్కడ క్షేమముగా నున్నాను. హాక్ కూడా క్షేమముగానే యున్నాడు. ఈఉత్తరము నీకు రేపుపొద్దున ఆరు

విజ్ఞానవేదిక

"డాక్టర్"

201. పెన్సిళ్ళు

'లెడ్ పెన్సిలు' అని మనము అనే పెన్సిళ్ళు నిజంగా 'లెడ్' లేక సీసముతో తయారైనవికావు. పూర్వము పెన్సిళ్లలో సీసముఉపయోగించేవారు. అందువల్ల ఆవిధాన మిప్పుడు పాతబడిపోయినా పేరు మాత్రం నిలిచిపోయింది. బొమ్మలు వ్రాసేందుకూ, అక్షరాలు వ్రాసుకునేందుకూ రోమనులకాలమునుండి రంగుమన్నూ, సుద్దలూ, సీసమూ ఉపయోగించు చుండిరి 16 వ శతాబ్దపు టుత్తరకాలపున గ్రాఫైటు అనే ఒక రకపు బొగ్గుగని సీసమునకు బదులుగా ఉపయోగించడము మొదలు పెట్టేరు. గ్రాఫైటు నల్లగా గియ్యడముమూసి దీన్ని నల్లసీసము (*Black lead*) అన్నారు. నల్లసీసము, 1795 లో గ్రాఫైటుతోపాటు బంకమన్నుకూడా కలిపి పెన్సిళ్లు చెయ్యడము ఆరంభించేరు. బంకమన్ను ఎక్కువైనకొలదీ పెన్సిలుకి కఠినత్వమూ, తేల్చి వ్రాసేగుణమూ ఎక్కువవుతాయి. గ్రాఫైటు ఎక్కువైనకొలది పెన్సిలు మెత్తగానూ, నల్లగానూ వ్రాస్తుంది. ఎక్కువ నలుపు అవసరమైనప్పుడు కొద్దిగా దిపపు మసికూడా కలపడం కద్దు. గ్రాఫైటు మెత్తగా పొడిచేసి, బంకమన్నూ దీపపు మసీకలిపి ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న రంధ్రాలగుండా వేగముగావచ్చే నీటిక్రింద పెట్టి ముద్దలాగ మెత్తగా చేస్తారు. ఈముద్దని పెన్సిలు లెడ్డు అంతే వ్యాసార్థము గల చిన్న రంధ్రాలగుండా నొక్కుతారు. (జంతికల గొట్టములోలాగ) మెత్తటి ఈ మిశ్రమము త్రాడులాగ క్రిందికి దిగుతుంది. ఈ త్రాటిని కావలసిన పొడవులలో ముక్కలుగాకోసి ఆరబెడతారు. ఇవి కొస్త ఆరేక బొగ్గుపొడిని వీటిమీదజల్లి తడిఅంతా పూర్తిగా ఇగిరిపోయేవరకూ నిప్పుసెగలో పెట్టి ఆరబెడతారు.

పెన్సిలుకి సాధారణముగా మెత్తిగానూ, ఎఱ్ఱగానూ, కొద్దిగా జిగట కలిగిన దేవదారు కఱ్ఱని ఉపయోగిస్తారు. ఈరకపు దేవదారుని ఎక్కువగా యునైటెడ్ స్టేట్సులోని వర్జినియా ఉత్పత్తిచేస్తుంది-కాలిఫోర్నియా కెన్యా (*Kenya*), తూర్పు ఆఫ్రికాలనుండి ఈరకపుదే కొద్దిగా గట్టిగానూ, బరువుగానూ వుండేకఱ్ఱ ఎగుమతి అవుతుంది.

ఈరకపు, కఱ్ఱని 7 అ పొడవూ, 2 అ వెడల్పు, $\frac{1}{4}$ అ దళసరిని చిన్న చిన్న ముక్కలుగాకోసి వీటిమధ్య లెడ్‌పట్టేటంత మేరని నీళ్ళుపోయేతూములు దొలుస్తారు. లెడ్ దీనిలోపెట్టి పైన ఇటువంటిదే దొలిచిన కఱ్ఱముక్క బోర్లించిపెట్టి అంటిస్తారు. ఇదిబాగా అంటుకుని ఎండేక యంత్రములలో వీటిని గుండ్రముగానో, ఆరు పలకలుగానో చెక్కి నునుపుచేసి, రంగులుపూసి, కంపెనీ అక్షరాలూ మొదలైనవి వ్రాసి, పెట్టెలలోపెట్టి ఎగుమతి చేస్తారు.

రంగు పెన్సిళ్ళలో సుద్దమన్నూ రంగు పదార్థమూ కొస్తకొవ్వూకలిపి 'లెడ్'లను తయారుచేస్తారు. లెడ్‌లను లోహపు డొలకలలో బిగించి స్క్రూ పెన్సిళ్ళని తయారు చేస్తారు. ★

గ్రంథసమీక్ష

కథావాహిని 3:

రా పూ రి భరద్వాజగారికథలు; వెల 1.00; పేజీలు 94; ప్రచురణ, ఆదర్శ గ్రంథమండలి, విజయవాడ. ఈసంపుటిలో 9 కథలున్నాయి 'సాంఘిక విలువ' అనే మొదటి కథలో దారిద్ర్యం వ్యభిచారానికి దారి తీస్తోందనీ, సంఘం డబ్బుకిచ్చినవిలువ మరిదేనికీ యివ్వదనీ సారాంశం. 'అప్రకృతులు' అనేకథలో "స్వార్థమ నేది మానవునిలో అనాదినుంచీ వున్న"దనీ, ఇది ఎన్నటికీ పోదనీ, రకరకాల రూపాలతో ఇది మానవునిలో వుంటుందనీ సారాంశం. ఇవికాక ఇంకా త్రిపుట, కొద్దివాడు పెద్దవాడు, భూతదయ, ద్విపద, ప్రాస, తెర వెనుక, ఎందుకైనా మంచిది అనే కథలు ఈసంపుటిలో వున్నాయి. వీటిలో చాల కథలూ సమకాలిక జీవితాల్ని, దారిద్ర్యం, నిరుద్యోగం మొదలైన సమస్యలనూ చిత్రించడానికి రచయిత ప్రయత్నించారు.

స్నరకు అందగలదు. ఇట్లు, టామ్‌సాయర్ (వైమానికుడు)."

"ఈ వుత్తరంచూడగానే ఆమెకు కళ్లంబడినీళ్లు వస్తాయిపాపం" అన్నాడుటామ్.

"రెడీ జిమ్! రెడీ. వన్, టూ, త్రి— గో!" అనిఆజ్ఞాపించాడు.

రివ్వున బాణంలాగ విమానం ఎగిరిపోయింది. ఒకనిమిషంలో కానరాకుండాపోయింది.

విమానం వెళ్లిపోయినతర్వాత టామ్‌సాయర్ రాతిబల్లలు పగలగొట్టబడిన చరిత్రాత్మక ప్రదేశం కోసం వెదికాడు అదికనిపించింది. తరవాత ఆరాత్రి సుఖంగా పడుకోడానికిగాను ఒక గుహాకోనంవెదికి ఆ రాత్రికి అక్కడమకాం చేశాము

విమానం సురక్షితంగా వెనక్కివచ్చింది. జిమ్ పైప్ తీసుకువచ్చి టామ్‌కిచ్చాడు కాని వంటగదిలో అతడుపైపుతీస్తుండగా పోలీపెద్దమ్మ అతన్నిపట్టేసిందట. అప్పుడేం జరిగిందో చెప్పనక్కర్లేదు. టామ్‌ను జుట్టుపట్టుకుని యీడ్చుకురమ్మని చెప్పిందట. జిమ్‌ఇలాగన్నాడు:

"టామ్‌గారూ! మీ పెద్దమ్మ మీరొచ్చేదాకా అంగుళమైనా కదలనని వాకిటిగుమ్మంలో కాపలా వేసిందండి. ఆవిడపట్టు బట్టిందంటే వదలదని మీకు తెలుసుగా. కనకమనం వెంటనేవెళ్లడమే మంచిదండి."

సరే, ఇంకేముంది. చేసేదిలేక నిట్టూరుస్తూ, యింటిదారి పట్టాము.

అయిపోయింది.



వాహినీవారి "బంగారుపాప" లో ఎస్. వి. రంగారావు, కృష్ణకుమారి.

చలన చిత్రాలపై ప్రభుత్వాధికారం

కొంతవరకూ తప్పదని నెహ్రూ ఉద్ఘాటన

ఢిల్లీలో చలన చిత్ర గోష్ఠి వివరాలు

ప్రభుత్వం సాధ్యమైనంత తక్కువగా జోక్యం చేసుకుంటూ కళలను అభివృద్ధి కానివ్వాలని, కాని అవి సంఘానికి ప్రమాదంగా తయారైనప్పుడు ప్రభుత్వం వాటిని కఠినంగా నియమితం చేయక తప్పదనీ భారత ప్రధాని నెహ్రూ ఫిబ్రవరి 27 వ తేదీన ఢిల్లీలో చలనచిత్ర గోష్ఠిని ప్రారంభిస్తూ స్పష్టం చేశారు.

సంగీతనాటక అకాడమీవారు ఏర్పాటు చేసిన చలనచిత్రగోష్ఠి వారంరోజులపాటు కొనసాగి ఫిల్ములకు సంబంధించిన వివిధ విషయాలపై చర్చలు చేస్తుంది. ఈ గోష్ఠిలో ప్రముఖ ఫిలింవ్యక్తులనేకులు పాల్గొనడమే కాక, గోష్ఠిఏర్పాట్ల వెనక ప్రభుత్వం కూడా ఉండడంవల్ల ప్రభుత్వానికి పరిశ్రమకూ మధ్య నిర్మాణాత్మకమైన సంబంధాలు పెంపొందుతాయనీ, చిత్రపరిశ్రమకూ, కళకూ ప్రభుత్వ ప్రోత్సాహం లభించేందుకు ఇది మరొక మెట్టు కాగలదనీ ఆశించవచ్చును.

ప్రారంభోత్సవదినాన దేవికారాణి, దుర్గాఖోటే, నర్గిస్, పృథ్వీరాజ్, రాజ్ కపూర్, డేవిడ్ మొదలగు నటీ నటులు, బి. ఎన్. సర్కార్, వాసన్ మొదలగు నిర్మాతలు, నర్తకుడు ఉదయశంకర్, గాయకుడు పంకజ్ మల్లిక్, రచయిత అబ్బాస్, తదితర ప్రముఖులు హాజరయ్యారు. సభ నేషనల్ ఫిజికల్ లాబొరెటరీలో జరిగింది. ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, కేంద్రమంత్రులు, ఇతర ఉన్నతాధికారులుకూడా హాజరయ్యారు.

ప్రధాని నెహ్రూ సభకు రాగానే సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు పి. వి. రాజమన్నార్ గారు స్వాగతమిచ్చారు. గోష్ఠి డైరెక్టర్లలో ఒకరైన శ్రీమతి దేవికారాణి ఆయనకు పుష్పహారం వేసింది.

సినిమాల ప్రభావం

భారతదేశంలో పత్రికలకూ, గ్రంథాలకూ ప్రజలపైఉన్న మొత్తంపలుకుబడికంటే చలన

చిత్రాలకున్న పలుకుబడియే అధికమైనదనీ, ఇంత పలుకుబడి, ప్రజల ప్రవర్తనను తీర్చి దిద్దడంలో ఇంతశక్తి చలనచిత్రాలకున్నది గనుక వాటివిషయమై ప్రభుత్వం కొంత జోక్యం తప్పకుండాకలిగివుంటుందనీ, ఎటువంటి జోక్యం ఉండాలనేవిషయం ఆలోచించి తేల్చుకోవాలనీ ప్రధాని నెహ్రూ అన్నారు.

ప్రభుత్వం ఎలాంటప్పుడు జోక్యం చేసుకోవాలీ అనే విషయమై మాట్లాడుతూ, యుద్ధోన్మాదాన్ని ఎక్కువచేసే చిత్రాలు నిర్మించినప్పుడు ప్రభుత్వం తప్పకుండా కఠినచర్య తీసుకుంటుందని ఆయనఅన్నారు. "ఇది తమవ్యక్తి స్వాతంత్ర్యానికి చెందిన విషయమని ఎవరూ అనడానికి వీల్లేదు. భారతదేశంలో యుద్ధప్రచారాన్ని నేను సహించను." అని నెహ్రూఅన్నారు.

వినోదం పన్నును తగ్గించాలనీ, సెన్సార్ షిప్‌ను సడలించాలనీ నిర్మాత ఎస్. ఎస్. వాసన్‌గారు తమకువ్రాసిన లేఖనుగూర్చి ప్రస్తావిస్తూ నెహ్రూ ఇలా అన్నారు:

"ప్రభుత్వపు సెన్సారింగ్ మరీ కఠినంగా ఉండాలనిగాని, అసలు సెన్సారింగ్ ఉండకూడదనిగాని ఎవరన్నా అంటే నేను ఏకీభవించను. వ్యక్తిస్వాతంత్ర్యాన్ని కొన్ని సమయాల్లో కొంతవరకూ ప్రభుత్వం నియమితం చేయవలసివస్తుంది. ఎంతవరకూ నియమితం చేయవచ్చుననేది వేరేసంగతి."

భయానకములైన బొమ్మలకథలను ఉదాహరణముగా ప్రస్తావించి, అవి నూటికి నూరుపాళ్లు గర్హింపదగినవనీ, అటువంటి కథలుగలిగిన చలనచిత్రాలు బాలుర మనస్సులను పాడుచేస్తాయనీ, వాటిని ఏ ప్రభుత్వమూ సహించలేదనీ ఆయన అన్నారు.

ప్రభుత్వపు జోక్యానికీ, జోక్యం లేకపోవడానికీ మధ్య వ్యక్తి అభివృద్ధికి కావలసినంత స్వాతంత్ర్యం ఉందని ఆయన అన్నారు.

వినోదంపన్ను తగ్గించడమో లేక పూర్తిగా తొలగించడమో జరగాలని వాసన్‌గారన్నదాన్ని గురించి మాట్లాడుతూ వాసన్‌గారి వాదంతో తాను ఏకీభవింపలేననీ, వినోదంపై ఎందుకు పన్ను వేయకూడదో తనకు అర్థం కావటంలేదనీ, ఎంతపన్ను వేయాలనేది వేరే సంగతి అనీ నెహ్రూఅన్నారు.

గడిచిన ఇరవై ముప్పై సంవత్సరాలలో ఫిలింపరిశ్రమ అభివృద్ధి కొరకులైన వారిని నెహ్రూ అభినందించారు: ప్రభుత్వసహాయం లేకుండానే వారు ఈపరిశ్రమను నిర్మించారు. అప్పుడప్పుడు వారు కొన్ని ఉత్తమ చిత్రాలనుకూడా నిర్మించారు. అసలు ఈ పరిశ్రమ పరిమాణమే చాలా గొప్పదిగా వున్నది. ప్రభుత్వ సహాయంలేకుండా ఇంత గొప్పపరిశ్రమను స్థాపించకలగడం అభినందించదగినది. స్థాపించడమేకాకుండా, ఈ దేశంలో తగినన్ని సదుపాయాలు లేకపోయినప్పటికీ టెక్నికల్ అభివృద్ధిని సాధించారు."

సాధారణంగా చిత్రాలను మేధావుల దృక్పథంనుంచి విమర్శించడం జరుగుతోందని అంటూ నెహ్రూ ఇలా అన్నారు: "నాకు మెలోడ్రామా అంటేగిట్టదు. కాని మెలోడ్రామాలోనే ఆసక్తిగలిగిన వారు అన్ని దేశాల్లోనూ అసంఖ్యాకంగా ఉన్నారు. బహుశా ప్రజలఅభిరుచులను



ఆర్. సి. తల్వార్ చిత్రం "రుఖ్ సానా" లో మీనాకుమారి, పద్మిని.

బట్టి చిత్రాలను నిర్మిస్తారనుకుంటాను. కాని నిర్మించబడే చిత్రాలద్వారా ప్రజాభిరుచులను మార్చడంకూడా మన బాధ్యత అని గ్రహించాలి."

పిల్లల చిత్రాలు.

బాలుర ప్రవర్తనను సరిదిద్దడానికి పిల్లల చిత్రాలు మంచిసాధనాలు కాగలవనీ, భారతీయఫిలింపరిశ్రమ పిల్లలచిత్రాల నిర్మాణంపై శ్రద్ధచూపుతుందని ఆశిస్తున్నాననీ నెహ్రూ అన్నారు.

ఉత్తమ ప్రమాణాలను ఏర్పరచడానికీ, ప్రైవేటు నిర్మాతలతో పోటీచేయడానికి కూడా ప్రభుత్వం డాక్యుమెంటరీలు, పిల్లలచిత్రాలు, ఇతరచిత్రాలు మొదలైన వాటినినిర్మిస్తే నిర్మించవచ్చునని నెహ్రూ ఉద్ఘాటించారు.

ఏ సభకుపడితే ఆ సభకు ఆహ్వానాన్ని అంగీకరించి రావటంవల్ల నవ్వకైనాలో నేమోనని భయంతనకు ఉందని, అందుచేత ఈగోష్ఠికి రావడానికిముందు తనుకొంత బెట్టుచేశాననీ, కాని శ్రీమతిదేవికారాణి అంతబలవంతం చేసినతర్వాత నిరాకరించడం తనకు చేతకాలేదనీ నెహ్రూ ఛలోక్తిగాఅన్నారు.

రాజమన్నార్‌ప్రసంగం

సంగీతనాటక అకాడమీ అధ్యక్షుడు పి. వి. రాజమన్నార్‌గారు ప్రసంగిస్తూ చిత్రనిర్మాణం పారిశ్రామిక మైనప్పటికీ, చిత్రం పూర్తయినతర్వాత అది కళాఖండం అవుతుందనీ, చలనచిత్రకళకు స్క్రిప్టు అతి ముఖ్యమనీ, స్క్రిప్టురచయితలను నిర్లక్ష్యం చేసే కళ దెబ్బ తింటుందనీఅన్నారు.

నిర్మాతలూ, డిస్ట్రిబ్యూటర్లూ విధిగా అనుసరించవలసిన తీర్మానాలేవీ ఈగోష్ఠి చేయబోవటంలేదని, నిర్మాణానికి, డిస్ట్రిబ్యూషనుకు సంబంధించిన వివిధాంశాలపై చర్చలుజరపడమే గోష్ఠిఉద్దేశ్యమనీ రాజమన్నార్ అన్నారు.


బి. ఎన్. సర్కార్

భారతఫిల్ము సొసైటీ స్థాపనావశ్యకతను గూర్చి న్యూథియేటర్సు అధినేత బి. ఎన్. సర్కార్ ఉద్ఘాటించారు. ఫిల్ముపరిశ్రమ అభివృద్ధిని, సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, సమస్యాపరిష్కారాలను సూచించడానికి బ్రిటన్ మొదలైన పెద్దదేశాలలో ఫిల్ముఇన్‌స్టిట్యూట్‌లు, సొసైటీలు, అకాడమీలుఉన్నాయనీ, మనదేశంలో ఫిల్ముపరిశ్రమ పరిమాణంలో పెద్దదైనప్పటికీ అటువంటిసంస్థలేమీ లేకపోవటం విచారకరమనీ, ముఖ్యంగా టెక్నికల్ పరికరాల అభివృద్ధి, ఉత్పత్తివిషయాల్లో మనం చాలా వెనకబడివున్నామనీ, పరికరాలకోసం ఈ నాటికీ పరదేశాలపై ఆధారపడి వున్నామనీ సర్కార్ విమర్శించారు. శాస్త్రకారులు, చిత్రనిర్మాతలు, ప్రభుత్వముకలిసి ఈవిషయమై శ్రద్ధతీసుకోవాలని ఆయన అన్నారు.

ఆర్థికంగా ఫిల్ముపరిశ్రమలో అనేకలోపాలున్నాయని, త్వరగా ధనం సంపాదించాలని ప్రతి అనుభవహీనుడూ పరిశ్రమలోకి అడుగుపెట్టి దాన్ని నాశనం చేస్తున్నారనీ, ఆయన విమర్శించారు. మనచిత్రాలు మన సంస్కృతికి ప్రతిబింబాలుగా, జాతీయజీవితాన్ని తీర్చిదిద్దేవిగా ఉండాలని ఆయన అన్నారు.

ఎస్. ఎస్. వాసన్.

రెండవరోజు(ఫిబ్రవరి 28) జరిగిన గోష్ఠి సమావేశంలో ఎస్. ఎస్. వాసన్‌గారు "ఇండియాలో నేటిచిత్రనిర్మాణం" అనే విషయంపై ఉపన్యసించారు. కళాదృష్ట్యా స్థాయి తగ్గకుండా, వ్యాపారరీత్యా నష్టం రాకుండా చిత్రాలుతియ్యడమనేది పెద్ద సమస్యఅనీ, సామాన్య ప్రేక్షకులు కొంత తక్కువరకం వినోదాన్నేతప్ప కళాత్మక



ఎ. ఎస్. ఎ. పిక్చర్స్‌వారి "ఆడబిడ్డ" లో కెప్టెన్‌గా అర్. నాగేశ్వరరావు.

త్రాలను ఆదరించే స్థితిలో లేరనీ, అయినప్పటికీ కొందరు ఫిల్ముకళాకారులు సాహసించి ఉత్తమచిత్రాలను తయారుచేయడం గర్వించదగినదనీ ఆయన అన్నారు. మన దేశంలో టెక్నికల్ గాకూడా గొప్ప అభివృద్ధిసాధించబడిందనీ, అతిహీనమైన పరికరాలతో, తగిన శిక్షణ లేకుండా, ధనసహాయం లేకుండా స్వానుభవంతోనూ, తెలివి తేటలతోనూ మన టెక్నీషియన్లు ఈ పరిశ్రమను ఉన్నతస్థాయికి తీసుకురావడం కూడా గర్వించదగిన విషయమని ఆయన ఉగ్గడించారు. విద్యావిషయిక చిత్రాలు తయారు చేయవలసిన బాధ్యత ప్రైవేటు నిర్మాతలది కాదనీ, ప్రభుత్వాలదనీ ఆయన స్పష్టం చేశారు.


ప్రస్తుతం ఫిల్ముపరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక ఆర్థిక సమస్యలను ప్రస్తావించి ప్రభుత్వాలూ, అధికారులూ పరిశ్రమపట్ల తమదృక్పథాన్ని మార్చుకుని దానికి ప్రోత్సాహం చేస్తేతప్ప ఆ సమస్యలు పరిష్కారం కావని ఆయన అన్నారు. వినోదపు పన్ను తగ్గించడం, సెన్సార్ షిప్‌ను సడలించడం ముఖ్యావశ్యకాలని ఆయన ఉద్ఘాటించారు. సినిమా థియేటర్ల నిర్మాణాన్ని ఎక్కువగా అనుమతించడం, విద్యావిషయిక, కళాత్మక చిత్రాలకు ప్రభుత్వం ధనసహాయం చేయడం, ఈ దేశంలో ముడిఫిల్మును, ఇతర పరికరాలను ఉత్పత్తి చేయించడం కూడా పరిష్కారమార్గాల్లో ముఖ్యమైనవని ఆయన సూచించారు.



నటి, నర్తకి పద్మిని.

వి. శాంతారాం

ప్రఖ్యాత దర్శకుడు నిర్మాత వి. శాంతారాం "చిత్రనిర్మాతల బాధ్యత" అనే విషయంపై ప్రసంగించారు. నాటకానికీ, సినిమాకీగల ప్రధాన భేదాలను వివరించి చలన చిత్రకళ అనిపించుకోదగిన చిత్రాలనే ప్రతినిర్మాతా తయారుచేయాలని ఆయన అన్నారు. ప్రజలలో నీచ ప్రవృత్తులను రెచ్చగొట్టి డబ్బు దోచుకోవడమా, లేక కళా సౌందర్యముతో కూడిన చిత్రాలు తీసి ప్రజల అభిరుచులను అభివృద్ధి చేయడమా అనేది ప్రతినిర్మాతకూ ఎదురయ్యే సమస్య అనీ, నిర్మాత కళాకారుడైతే రెండో పద్ధతినే అనుసరిస్తాడని శాంతారాం అన్నారు. ప్రతినిర్మాతా తనంతటతానే



ఈమధ్య మద్రాసు వచ్చిన హిందీ ప్లేబాక్ గాయకుడు తలత్ మహమ్మద్‌తో తెలుగు ప్లేబాక్ గాయకుడు పి. నాగేశ్వరరావు, నటుడు రాజారెడ్డి.

★ చలన చిత్రాలపై ప్రభుత్వాధికారం ★

సెన్సార్ చేసుకోడానికి ప్రయత్నించాలని ఆయన ఉద్బోధించారు.

శాంతారాంగారి ఉపన్యాసంపై చర్చను ప్రారంభిస్తూ దేవకీబోసు భారతీయ సంస్కృతికి భిన్నంకాని చిత్రాలను తీయాలని నిర్మాతలను కోరారు.

కవి నరేంద్రశర్మ పాశ్చాత్య చిత్రాలలోని మంచివిషయాలను అనుకరించడములో తప్పులేదన్నారు. ఈ చర్చలో శ్రీమతులు సుప్రభాముఖర్జీ, దుర్గాఖోటే, శ్రీ కిశోర్ సాహూ, డేవిడ్, ఉదయశంకర్, కె. ఎ. అబ్బాస్, పశుపతిచటర్జీ, దిలీప్‌కుమార్, అహీన్‌చౌధురీ పాల్గొన్నారు.

కిశోర్ సాహూ "స్వతంత్రనిర్మాతలు" అనే విషయమై ప్రసంగించారు. చిత్రపరిశ్రమ అభివృద్ధికి స్వతంత్రనిర్మాతలు చేసిన సహాయం అమూల్యమైనదనీ, స్వతంత్ర నిర్మాతకు స్టూడియో ఉండరాదనీ ఆయన వాదించారు.


దీనిపై సమావేశంలో పెద్దచర్చ జరిగింది. బిమల్‌రాయ్, రాజ్‌కపూర్, అబ్బాస్, వాసన్ మున్నగువారు వాదంలో పాల్గొన్నారు. పరిశ్రమను కూలంకషంగా సంస్కరించవలసిన ఆవశ్యకతను, చిత్ర నిర్మాణవ్యాపార పద్ధతులను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకతను వారు ఉద్ఘాటించారు.

రాష్ట్రపతివిందు

చలనచిత్రగోష్ఠికి హాజరైన ఫిల్ము ప్రతినిధులకు రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ విందుచేశారు. ప్రధాని నెహ్రూ, వి. కె. కృష్ణమీనన్ మున్నగు ప్రముఖులు విందుకు హాజరయ్యారు.

క్లేర్ బహుమతులు


ఫిల్మ్‌ఫేర్ వారి ప్రేక్షకుల పోలింగ్‌లో గెలిచిన ఫిలింవ్యక్తులకు ఈనెల 13వ తేదీన 'క్లేర్' బహుమతులు పంచిపెడతారు. బొంబాయి, బ్రాబర్న్ స్టేడియంలో ఆ సందర్భంలో జరిగేసభకు బొంబాయి ముఖ్యమంత్రి మురార్జీదేశాయి అధ్యక్షతవహిస్తారు.



ఆంధ్ర విశ్వవిద్యాలయం నాటకాల పోటీలో ఉత్తమనటుడుగా బహూకరింపబడిన ఎస్. ఆర్. ఆర్. & సి. వి. ఆర్. కాలేజీ విద్యార్థి శ్రీ సి. హెచ్. శ్రీరాములు.



సారథి చిత్రం "రోజులు మారాయి" లో జానకి, రమణారెడ్డి.



బాక్సాఫీస్ చిత్రం "మిలాప్"లో కె. ఎన్. సింగ్, గీతాబాలి.

★ అపస్వరాలు ★

(12 వ పేజీ తరువాయి)

వసంతం "యాంకే చిన్నప్పుడు [illegible]" అని పల[illegible]కించింది

[illegible] ఒక్క నిమిషం [illegible], "[illegible] కూడా, చెప్తాను" అంది.

వసంతం, "[illegible], [illegible] కష్టం [illegible] యింమరో[illegible] [illegible]?" అంటూ [illegible]

(బంగాళాదుంపల [illegible] కొంతతం తీసియిచ్చింది.

[illegible] "[illegible]" [illegible] పెట్టింది.

వసంతం, తల [illegible], [illegible], "[illegible] [illegible]?" అని అడిగింది

"[illegible] [illegible] యింది." అంది, [illegible] స్వరంలో [illegible].

వసంత, "[illegible], [illegible]?" అని అడిగింది

"[illegible] అందులో [illegible] యింది"

"[illegible] [illegible] పెట్టింది వసంతం [illegible] ఎరక్తగాని, కోపంగాని [illegible].

ఇంతలో [illegible] వసంతం. [illegible] తీసు[illegible] [illegible] పెట్టింది

[illegible] వసంతో [illegible] "[illegible]" అని [illegible] చింది

వసంతం, "[illegible] చిన్నప్పు[illegible], ఆ [illegible] అంది

ఆ సందర్భంలో తిలక్ మహల్యన్, హేమంత్ కుమార్ [illegible] పాడారు. నర్తకి [illegible] కథక్ నృత్యప్రదర్శనం, [illegible] కల్పించిన [illegible] ప్రదర్శనం కూడా జరిగాయి.

* * * *

[illegible] "[illegible]" [illegible] [illegible], నటీ [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] అశోక్ [illegible] [illegible] ★

జోగమ్మ, "ఆ యబ్బాయికేమీ? బంగారు నాయనైతేనూ! యిద్దరికీ ఈడూజోడు. యిద్దరూ చూసుకున్నారు కేత్రి... అమ్మాయినడుగు! ఇష్టమేనా అని" అంది, రత్తమ్మవంక చూస్తూ.

రత్తమ్మ సిగ్గుపడిపోయి, దొడ్లోకి పారిపోయింది.

వసంతం, మొగానికి పౌడర్ మెత్తుతూ, అద్దంలో చూస్తూ, "ఆ యబ్బాయి ఏమన్నాడూ? అడిగినా?" అంది.

"అడూ, ఇట్టనే నవ్వింది. యిద్దరికీ ఇష్టమేనే! రేపు శ్రావణమాసంలో మూర్తం చూసి, గుళ్ళో పెళ్ళిచేస్తే వొదలివాడ్ది" అంది జోగమ్మ.

"ఆ పనే చెయ్యాలె. దుర్గ గుళ్ళోనో, మంగళగిరి పానకాల రాయుడు గుళ్ళోనో, ముడెట్టేద్దాం" అంది వసంతం.

తలుపవతల గాజులు గలగల మన్నయ్. ఎండ, కిటికీలోనుంచి లోపలికి పాకుతోంది. వసంతం, నొసట ఎర్రని రక్తవర్ణపు తిలకం పెట్టింది.

జోగమ్మ, "నే వెల్తాన్తా. అల్లుళ్ళు, వారొస్తారు, ఏంది, అని అడిగితే ఏంచెప్పమన్నావు?" అని ప్రశ్నించింది.

"నీకు తెలవదా ఏంది? అల్లెద, సుంటూరుపెగర కారిటు పొంది. పిల్లబాబు పాలజేరం చేసింది. పిల్ల తల్లివగిర ఏ పాలో కాస్తాకూస్తా పెట్టుంపిడి. పెళ్ళంతే కైటకత్తే తదితే. పిల్లకి సిటీ వద్దు వాడూవొద్దు. పెళ్ళానికి పెళికంతిసింజి పోస్తేనాలు!" అంది వసంతం, లేస్తూ.

"సరే, నేను వెస్తాలే" అంటూ వెళ్ళిపోయింది.

ఏదో భారం దిగినట్టుగా శ్వాసపీల్చింది వసంతం.

(ఇంకా వుంది)




రాజ్ ఖోస్లా నిర్మించిన చిత్రం "మిలాప్"లో కొత్తనటి ఇందిరా.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madra



మీ ముఖమును మృదువుగ, మనోహరముగ, నవనవలాడేలా ఉంచుకొనుట ఎంతో సులభము!



మీ చర్మమునకు పాండ్స్ సౌందర్య రక్షణ యివ్వండి

ప్రసిద్ధిగాంచిన పాండ్స్ క్రీములు మీ చర్మమునకు అత్యుత్తమమైనవి. మీ పరిసర శీతోష్ణస్థితుల బాధలనుండి దానిని కాపాడును. ప్రపంచమంతటా సౌందర్యవతులవలె మీరూ ఈ క్రీముల సౌమ్యరక్షణతో మీ ముఖమును నవవికసిత పుష్పమువలె ఉంచుకొనగలరు.



హెచ్చుతగ్గుల శీతోష్ణస్థితి మీ ముఖ కాంతిని పాడుచేస్తే—పాండ్స్ కోల్డ్ క్రీమ్ మీకు అవసరము దానిలో నున్న విశేష నూనెలు చర్మమునకు ఉపశమనము నిచ్చి తేజస్సుమైన ఎండ, వడగాడ్పులతో అది వాడిపోకుండా కాపాడును



మీ చర్మము సహజముగ జిడ్డుగా యుంటే లేక వేడి తెమ్మగల గాలిలో జిడ్డుగా అవుతూ ఉంటే—పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడండి ఎంతో తేలికగా మరియు మంచువలెనున్న ఈ క్రీమ్ రోమరంధ్రాలను అద్దిన బిగటను. నిర్జీవమైన రక్త కణములను అద్దము తీసి. మీ ముఖమునకు సౌమ్య రక్షణ నిచ్చును.

ప్రపంచములో సౌందర్యరాణులు వాడే క్రీములు

పాండ్స్ క్రీములను ప్రతిదినము తప్పక వాడి మీ చర్మములో వ్యత్యాసము చూడండి — కొన్ని రోజులలో మీ ముఖము ఎంతో నిర్మలముగ, మృదువుగ ఉండుట మీరు

పాండ్స్

కోల్డ్ క్రీమ్

వ్యానిషింగ్ క్రీమ్

